# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 346, | పేజీలు -12 | సోమవారం - 20 - అక్టోబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్న తెలంగాణ జాగృతి 25 నుంచి కవిత 'జాగృతి జనం బాట'..

- శ్రీవారి ఆశీస్సుల కోసం తిరుమలకు
- నాలుగు నెలల పాటు కొనసాగనున్న కార్యక్రమం

## బీహార్ ఓటమిని ప్రధాని మోదీ ముందే అంగీకరించారు..

పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

బీహార్ ఎన్నికల్లో మహాగట్బంధన్‌దే విజయం

నితీశ్ కుమార్ పాలన అన్ని రంగాల్లో విఫలం

నిరుద్యోగంతో యువత వలసబాట పట్టారు



హైదరాబాద్: బీహార్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలతో కూడిన 'మహాగట్బంధన్' కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ బీహార్ ఎన్నికల పరిశీలకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మిగతా..2లో

# ఆ కుట్రలను తిప్పి కొట్టాలి

## భారత రాష్ట్రసమితి ఓటమికి ధరణి చట్టమే కారణం: సీఎం రేవంత్

- ★ మూడు తరాలుగా గాంధీ కుటుంబం దేశం కోసం పనిచేస్తోంది
- ★ దేశ సమగ్రతను కాపాడేందుకు ఆనాడు రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారు
- ★ దేశంలో గాంధీ అనే పదం భారతదేశానికి పర్యాయ పదం



హైదరాబాద్: మూడు తరాలుగా గాంధీ కుటుంబం దేశం కోసం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయన చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశ సమగ్రతను కాపాడేందుకు ఆనాడు రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తిని కొనసాగించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. మన దేశంలో అన్ని మతాల సహజీవనం స్ఫూర్తినిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబం కూడా దేశానికి అదే విధంగా స్ఫూర్తినిచ్చిందని చెప్పారు. చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభ నిర్వహించారు. రాజీవ్ చిత్రపటం వద్ద సీఎం, మంత్రులు నివాళు లర్పించారు. "గత 35 ఏళ్లుగా రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర జరుగుతోంది. గాంధీ.. దేశానికి పర్యాయపదం. తమపై పోరాడిన మహాత్మాగాంధీని బ్రిటిషర్లు ఏమీ చేయలేకపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది నెలల్లోనే మతతత్వవాదులు ఆయన్ను పొట్టనపెట్టుకున్నారు. గాంధీని హత్య చేసిన వారు బ్రిటీషనర్ల కంటే ప్రమాదకరమైన వ్యక్తులు. దేశ సమగ్రత, సమైక్యత కాపాడటానికి ఇందిరాగాంధీ ప్రాణాలు కోల్పోయారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే కులగణన చేసి, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని సీఎం అన్నారు. ఎమ్మెల్యేల అర్హత వయస్సు 21 ఏళ్లకు కుదించాలని, ఇందుకోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామన్నారు. రాజీవ్ గాంధీ సద్భావన అవార్డును సల్మాన్ ఖుర్షీద్‌కు అందించిన నిర్వాహకులను మిగతా..2లో

# జగన్ కోడికత్తి డ్రామాలో ప్రైవేటు ఆసుపత్రిలోనే వైద్యం

## వైకాపా దుష్ప్రచారాల్ని తిప్పికొట్టాల్సింది నాయకులే

త్వరలో పార్టీకి జిల్లా అధ్యక్షుల్ని ప్రకటిస్తాం

పేదలకు కార్పొరేట్ వైద్యం వద్దా?

కుయుక్తులతో అడ్డుకుంటున్న వైకాపా



అమరావతి: "గతంలో వైకాపా అధినేత జగన్ 'కోడికత్తి' డ్రామా ఆడి హైదరాబాద్ వెళ్లి అక్కడ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. తన తల్లిని వైద్యం కోసం కర్నూలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించిన వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి.. అక్కడే దాక్కుని సీబీఐ అరెస్టు నుంచి తప్పించుకున్నారు. వైకాపా వాళ్లు ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకుంటారు. పేదలకు మాత్రం వద్దా?" అని సీఎం చంద్రబాబు నిలదీశారు. పీపీపీ విధానంలో ప్రభుత్వ వైద్యకళాశాలల్ని పూర్తిచేయడం ద్వారా పేదలకు మేలు జరుగుతుందని.. ఏటా అదనంగా 110 సీట్లు పేద విద్యార్థులకు దక్కుతాయని వివరించారు. దీన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, బ్యాక్ ఆఫీస్ ప్రతినిధులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. సుమారు గంటపాటు ఈ సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత విషయాలు, వైకాపా విషప్రచారాల్ని తిప్పికొట్టాల్సిన తీరు తదితర అంశాల గురించి వారితో మాట్లాడారు. "త్వరలో తెదేపా జిల్లా అధ్యక్షుల్ని ప్రకటిస్తాం. ఈ ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటును వేగవంతం చేయండి. మిగతా..2లో

# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

### బంగాళాఖాతంలో అల్పపీడనం..

- ఆగ్నేయ బంగాళాఖాతంలో బలపడుతున్న ఉపరితల ఆవర్తనం
- మంగళవారానికి అల్పపీడనంగా మారే అవకాశం
- 22 నుంచి ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారుల హెచ్చరిక
- తెలంగాణలోనూ పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వానలు

హైదరాబాద్ సహా అనేక జిల్లాలకు వర్ష సూచన



హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో మరోసారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉన్న ఈ ఆవర్తనం మిగతా..2లో



## 'నయా నరకాసురుల'ను ప్రజలు ఓడించారు

- తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు... వారితో మాత్రం జాగ్రత్త!
- ఓటమి అక్కసుతో కొందరు ప్రజల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేస్తున్నారని ఆరోపణ

# అన్ని థాంక్స్ బాస్ కే చెందుతాయమ్మా!

## ఆస్ట్రేలియా పర్యటనలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్

- ఏపీకి పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం
- సిడ్నీలో ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓ ఫోరం డైరెక్టర్‌తో భేటీ
- ఆంధ్రప్రదేశ్‌తో వాణిజ్య సంబంధాల బలోపేతంపై చర్చ
- ఈ వారంలోనే సీఈఓలతో రౌండ్ టేబుల్ సమావేశానికి సన్నాహాలు
- సిడ్నీలో టీడీపీ ఎన్నారైలతోనూ సమావేశమైన లోకేశ్






అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారు. సిడ్నీ నగరంలో అడుగుపెట్టిన వెంటనే ఆయన తన అధికారిక కార్యక్రమాలలో నిమగ్నమయ్యారు. పర్యటనలో భాగంగా తొలిరోజే కీలక సమావేశంలో పాల్గొన్నారు. ఆస్ట్రేలియా గడ్డపై అడుగుపెట్టగానే ఆయనకు ఓ ఊహించని అభినందన ఎదురైంది. ప్రవాసాంధ్రులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఓ చిన్నారి, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి కృతజ్ఞతలు తెలిపింది. మిగతా..2లో

## పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం

దోహా చర్చలు సఫలం.. పాక్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కాల్పుల విరమణ

ఖతార్ మధ్యవర్తిత్వంతో దోహాలో ఫలించిన ఇరు దేశాల చర్చలు



వారం రోజులుగా సరిహద్దుల్లో కొనసాగిన తీవ్ర ఘర్షణలకు ఫుల్ స్టాప్




## తెలంగాణ ఆర్టీఏ చెక్‌పోస్టులపై ఏసీబీ మెరుపు దాడులు..

- పండుగ టైంలో భారీగా పట్టుబడ్డ అక్రమ నగదు!
- దీపావళి పండుగ రద్దీని ఆసరాగా చేసుకుని అక్రమ వసూళ్ల ఆరోపణలు
- సంగారెడ్డి, కొత్తగూడెం, కామారెడ్డి సహా పలు జిల్లాల్లో ఏకకాలంలో సోదాలు
- బోరాజ్ చెక్‌పోస్టులో రూ. 1,26,000 అక్రమ నగదు స్వాధీనం
- వివిధ ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తుల నుంచి కూడా భారీగా నగదు

## మావోయిస్టులకు మద్దతిస్తారా?..

బండి సంజయ్ సంచలన ట్వీట్

దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు

సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోండి లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతుంది

ఎంత పెద్ద వారైనా సరే అంతర్గత భద్రత విషయంలో రాజీ లేదు



హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలను హెచ్చరించారు. దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు.. అంతర్గత భద్రత విషయంలో రాజీ లేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ట్విట్టర్ వేదికగా..'రాజకీయ రంగ స్థలంలో ప్రజాస్వామ్యం గురించి వల్లె వేస్తూ.. మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలారా.. మిగతా..2లో

## ఏపీలో పెట్టుబడులే లక్ష్యం!... ఆస్ట్రేలియా కంపెనీలకు లోకేశ్ ఆహ్వానం..

సిడ్నీలో ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్‌తో మంత్రి లోకేశ్ భేటీ



### ఏపీని తమ స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో చేర్చాలని ఫోరమ్‌కు విజ్ఞప్తి

రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని ఆస్ట్రేలియా కంపెనీలకు పిలుపు

కృష్ణపట్నం, విశాఖ, అనంతపురం క్లస్టర్లలో పెట్టుబడులకు ఆహ్వానం

నవంబర్‌లో జరిగే విశాఖ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని విజ్ఞప్తి

ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తున్నామని తెలిపిన ఫోరం డైరెక్టర్

## యుద్ధం ఆపేయాలంటే పుతిన్ డిమాండ్ ఇదే..!

- డొనెట్స్క్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగించాలన్న పుతిన్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో శాంతి చర్చల్లో వెల్లడి



- జపొరిజియా, ఖేర్సన్ ప్రాంతాలను తిరిగిచ్చేస్తామన్న రష్యా అధ్యక్షుడు

## కొత్త కార్యక్రమానికి శ్రీకారం
# చుట్టనున్న తెలంగాణ జాగృతి
## 25 నుంచి కవిత 'జాగృతి జనం బాట'..

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత త్వరలో ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. 'జాగృతి జనం బాట' పేరుతో చేపట్టనున్న ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆమె తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు కవిత వెల్లడించారు. ఈ కార్యక్రమం సుమారు నాలుగు నెలల పాటు కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలోనే, కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి కావాలని శ్రీవారిని ప్రార్థించినట్లు ఆమె పేర్కొన్నారు. ఆదివారం ఉదయం తన భర్త అనిల్‌తో కలిసి తిరుమల చేరుకున్న కవిత, వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయం వద్దకు చేరుకున్న కవిత దంపతులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## 'నయా నరకాసురుల'ను ప్రజలు ఓడించారు

అమరావతి: దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పరోక్షంగా రాజకీయ ప్రత్యర్థులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నయా నరకాసురులను' ప్రజలు ప్రజాస్వామ్య యుద్ధంలో ఓడించారని, అయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగు ప్రజలందరికీ దీపావళి శు భాకాంక్షలు! దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండుగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ వస్తారు. తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య
# తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం

పాక్-ఆఫ్ఘనిస్థాన్: సరిహద్దుల్లో వారం రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలు ఎట్టకేలకు శాంతి బాట పట్టాయి. ఇరు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు ఖతార్ విదేశాంగ శాఖ ఈ తెల్లవారుజామున ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా డజన్ల కొద్దీ మరణాలకు, వందలాది మంది గాయపడటానికి కారణమైన సరిహద్దు ఘర్షణలకు తాత్కాలికంగా తెరపడినట్లయింది. ఖతార్ రాజధాని దోహాలో టర్కీ సహకారంతో జరిగిన ఈ చర్చల్లో ఇరు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ముల్లా మహమ్మద్ యాఖూబ్, పాకిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ ఈ చర్చలకు నాయకత్వం వహించారు. ఈ ఒప్పందం సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహించనున్నట్లు ఖతార్ తెలిపింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత ఇరు దేశాల మధ్య ఇంతటి తీవ్రస్థాయిలో ఘర్షణలు జరగడం ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచి తమ దేశంపై ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని, వాటిని తక్షణమే అరికట్టాలని పాకిస్థాన్ డిమాండ్ చేయడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయితే, ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. పాకిస్థానే తమ దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఐఎస్ సంబంధిత గ్రూపులకు మద్దతిస్తోందని ఎదురుదాడి చేసింది. సుమారు 2,600 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు దోహాలో కుదిరిన ఈ ఒప్పందం కీలకమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

## తెలంగాణ ఆర్టీఏ చెక్‌పోస్టులపై
# ఏసీబీ మెరుపు దాడులు..

హైదరాబాద్: దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని ఆర్టీఏ చెక్‌పోస్టుల వద్ద అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రంగంలోకి దిగారు. తెలంగాణ వ్యాప్తంగా పలు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులపై శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో పలుచోట్ల లెక్కల్లో చూపని భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లాలోని మద్గి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులతో పాటు ఆదిలాబాద్, కామారెడ్డి, కొమరం భీం జిల్లాల్లోని పలు ఆర్టీఏ చెక్‌పోస్టుల వద్ద ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో భాగంగా కొమరం భీం జిల్లాలోని బోరాజ్ చెక్‌పోస్టులో రూ. 1,26,000, వాంకిడి చెక్‌పోస్టులో రూ. 5,100 అక్రమ నగదును అధికారులు గుర్తించి సీజ్ చేశారు. ఇదే తరహాలో కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సాలబత్‌పూర్ ఆర్టీవో చెక్‌పోస్టులోనూ సోదాలు జరిగాయి. బిక్కనూరు మండలం పొందుర్తి ఆర్టీఏ చెక్‌పాయింట్ వద్ద ప్రైవేట్ వ్యక్తుల నుంచి రూ. 51,300 స్వాధీనం చేసుకున్నారు. ఇతర ప్రాంతాల్లోనూ మరో రూ. 3,000 పట్టుబడింది. దీపావళి పండుగకు తెలంగాణ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లే వాహనదారుల నుంచి కొందరు సిబ్బంది అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులతో ఏసీబీ ఈ చర్యలు చేపట్టినట్టు తెలుస్తోంది. సరిహద్దు జిల్లాల్లోని చెక్‌పోస్టులపై నిఘాను మరింత కట్టుదిట్టం చేసినట్లు అధికారులు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

మొదటి పేజి తరువాయి

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉన్న ఈ ఆవర్తనం మంగళవారం నాటికి అల్పపీడనంగా మారనుందని తెలిపింది. రాబోయే 48 గంటల్లో ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడి వాయుగుండంగా మారవచ్చని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో 22వ తేదీ నుంచి పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్. మహేశ్ కుమార్ మత్స్యకారులకు కీలక సూచనలు జారీ చేశారు. 21వ తేదీ మధ్యాహ్నం నుంచి వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారనున్నాయని, అందువల్ల ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. ఇప్పటికే సముద్రంలో ఉన్న జాలర్లు వెంటనే తీరానికి తిరిగి రావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మత్స్యశాఖ లేదా స్థానిక రెవెన్యూ అధికారులను సంప్రదించాలని తెలిపారు. నేడు శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. నేడు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడొచ్చని తెలిపింది. రేపు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగుతో పాటు రాజధాని హైదరాబాద్ సహా రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో వర్షాలు కురిసే సూచనలున్నాయి. ఈ రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన ఉరుములతో వర్షాలు పడతాయని అధికారులు హెచ్చరించారు.

# జగన్ కోడికత్తి డ్రామాలో ప్రైవేటు ఆసుపత్రిలోనే వైద్యం

మొదటి పేజి తరువాయి



జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటును వేగవంతం చేయండి. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకొని నామినేటెడ్ పోస్టుల భర్తీకి పేర్లు ఇవ్వండి" అని చంద్రబాబు తెలిపారు. 'కల్తీ మద్యం తయారీ కేసులో వైకాపా నేత జోగి రమేశ్ అడ్డంగా దొరికి కూడా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నకిలీ మద్యం సరఫరా చేస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేయాలని చూస్తున్నారు. జోగి రమేశ్‌పై చర్యలు తీసుకోవాలి" అని పలువురు పార్టీ నేతలు చంద్రబాబును కోరారు. కల్తీ మద్యం కేసును సిట్ విచారిస్తోందని, నిందితులపై కఠిన చర్యలుంటాయని, అప్పటివరకూ ఓపిక పట్టాలని సూచించారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడంపై ఒకరిద్దరు మంత్రులు సరిగా స్పందించలేదని.. అందులో ఉత్తరాంధ్రకు చెందిన ఓ మంత్రి ఉన్నారని పార్టీవర్గాలు సీఎం దృష్టికి తెచ్చాయి. పార్టీ సభ్యత్వం తీసుకొని మరణించిన కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమాతో పాటు, అధినేత సంతకంతో కూడిన సంతాప సందేశాన్ని బాధిత కుటుంబసభ్యులకు అందించడంలో స్థానిక నేతలు జాప్యం చేయడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 278 మందికి పైగా లేఖలు అందించకుండా జాప్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా ఈ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. ఇటీవల వర్షాలకు కొన్ని రహదారులు దెబ్బతిన్న విషయాన్ని ప్రస్తావించగా.. వెంటనే మరమ్మతులు చేసేలా అధికారుల్ని ఆదేశిస్తానని చెప్పారు. వైకాపా విషప్రచారాన్ని ప్రభుత్వంతో సమాంతరంగా పార్టీ నేతలూ తిప్పికొట్టాలని సూచించారు.

# ఆ కుట్రలను తిప్పి కొట్టాలి

మొదటి పేజి తరువాయి

సల్మాన్ ఖుర్షీద్‌కు అందించిన నిర్వాహకులను అభినందిస్తున్నా. దేశంలో గాంధీ అనే పదం భారతదేశానికి పర్యాయ పదం. గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చింది. దేశ సమగ్రతను కాపాడేందుకు ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పించారు. ఇందిర వారసత్వాన్ని కొనసాగిస్తూ రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారు. దేశం కోసం మూడు తరాలు ప్రాణాలర్పించిన చరిత్ర గాంధీ కుటుంబానిది" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. "గాంధీ కుటుంబంతో సల్మాన్ ఖుర్షీద్ అనుబంధం ఈనాటిది కాదు. మూడు తరాలుగా వారి కుటుంబం గాంధీ కుటుంబంతో కలిసి పనిచేస్తోంది. సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ సద్భావన అవార్డ్ అందించడం మనందరికీ గర్వకారణం. 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ. 21 ఏళ్లకే శాసనసభ్యుడిగా పోటీ చేసే అవకాశం కల్పిస్తూ రాజ్యాంగ సవరణ తీసుకు రావాల్సిన అవసరం ఉంది. రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీ దేశ సమగ్రత కోసం భారత్ జోడో యాత్ర చేశారు. ..రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ టీమ్‌గా మారింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో రహస్య ఒప్పందంతో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో 21 శాతం బీఆర్ఎస్ ఓట్లు ఎవరికి చేరాయి?. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ అదే చేయాలని కుట్రలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఓట్లు చీల్చాలని కుట్ర చేస్తున్నారు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలి" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

భారత రాష్ట్రసమితి ఓటమికి ధరణి చట్టమే కారణం: సీఎం రేవంత్

భూమి మీద ఆధిపత్యం కోసం గతంలో యుద్ధాలు జరిగాయని, సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు తిరగబడే అవకాశం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం.. కొంతమంది దొరలకు చుట్టంగా మారిందన్నారు. ఆ చట్టాన్ని అడ్డుపెట్టుకొని భూమి మీద అధిపత్యం చెలాయించాలని చూశారన్నారు. "మా గెలుపునకు అనేక కారణాలు ఉండొచ్చు. కానీ, భారత రాష్ట్ర సమితి ఓటమికి ధరణి చట్టమే కారణం. అధికారంలోకి వస్తే ధరణి నుంచి విముక్తి కలిగిస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం మా ప్రభుత్వం రాగానే ఆ చట్టాన్ని తొలగించి భూ భారతి తీసుకొచ్చాం. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఇచ్చినా పరీక్షలు పెట్టలేదు. ఒకవేళ పరీక్షలు పెట్టినా ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవి. గత ప్రభుత్వ హయాంలో టీజీపీఎస్సీ పునరావస కేంద్రంగా ఉండేది. మా ప్రభుత్వం రాగానే ప్రక్షాళన చేశాం. ఏడాదిలోనే 60వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మేం ఉద్యోగాలు ఇస్తుంటే.. కోర్టులో కేసులు వేసి అపాలని చూస్తున్నారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్నాం. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తాం. లైసెన్స్ పొందిన సర్వేయర్లంతా బాధ్యతా యుతంగా వ్యవహరించి, రైతులకు సాయం చేయాలి" అని రేవంత్ అన్నారు.

# అన్ని థాంక్స్ బాస్ కే చెందుతాయమ్మా!

మొదటి పేజి తరువాయి

గూగుల్ ను ఏపీకి తీసుకువచ్చినందుకు థాంక్యూ లోకేశ్ అన్నా అంటూ ఆ చిన్నారి ఓ ప్లకార్డును కూడా ప్రదర్శించింది. ఆ పసిమొగ్గ ప్రశంసకు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఈ ప్రశంసలన్నీ నావి కాదమ్మా.. రాత్రింబవళ్లు ప్రజల కోసం కష్టపడే మన బాస్, ముఖ్యమంత్రి చంద్రబాబు గారికే చెందాలి" అంటూ వినమ్రంగా బదులిచ్చారు. ఒకవైపు ప్రవాసాంధ్రుల ఆత్మీయ పలకరింపులు, మరోవైపు రాష్ట్ర భవిష్యత్తు కోసం కీలక సమావేశాలు.. ఇలా ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల వరద పారించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన క్షణం తీరిక లేకుండా సాగుతోంది. విమానం దిగిన వెంటనే ఆయన తన అధికారిక కార్యక్రమాలలో నిమగ్నమయ్యారు.

పెట్టుబడులే లక్ష్యంగా కీలక భేటీ

పర్యటనలో భాగంగా, లోకేశ్ తొలిరోజే సిడ్నీ హార్బర్ వద్ద ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓ ఫోరం డైరెక్టర్ జోడీ మెక్కేతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆస్ట్రేలియా కంపెనీలకు కీలక పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడమే ధ్యేయంగా ఈ చర్చలు జరిగాయి. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం, ప్రభుత్వ పాలసీలను లోకేశ్ ఆమెకు వివరించారు. ఈ భేటీ ఫలవంతంగా ముగిసిందని, త్వరలోనే జోడీ మెక్కే ఆధ్వర్యంలో ఆస్ట్రేలియాలోని ప్రముఖ కంపెనీల సీఈఓలతో ఒక రౌండ్ టేబుల్ సమావేశం జరగనుందని ఆయన తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపై ఇరువురూ ప్రధానంగా చర్చించారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి గణనీయమైన పెట్టుబడులు, సాంకేతిక అవకాశాలు లభిస్తాయని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## యుద్ధం ఆపేయాలంటే పుతిన్ డిమాండ్ ఇదే..!

ఢిల్లీ: ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపేయాలంటే డొనెట్స్క్ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వివరించినట్లు తెలుస్తోంది. రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి నెలకొల్పేందుకు ట్రంప్ మధ్యవర్తిత్వం చేస్తున్న విషయం తెలిసిందే. శాంతి చర్చల్లో భాగంగా ఇరు దేశాధినేతలతో ట్రంప్ పలుమార్లు భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ కు ట్రంప్ ఇటీవల ఫోన్ చేయగా.. డొనెట్స్క్ తమకు అప్పగించాలని పుతిన్ డిమాండ్ చేశారని సమాచారం. ఉక్రెయిన్ కు చెందిన జపరోజియా, ఖేర్సన్ ప్రాంతాలను రష్యా బలగాలు ఇప్పటికే ఆక్రమించుకున్నాయి. ఈ భూభాగాలను తిరిగిచ్చేస్తామని పుతిన్ ఆఫర్ చేసినట్లు వైట్ హౌస్ వర్గాలను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ ఓ కథనం ప్రచురించింది. అయితే, ఈ కథనంపై ఇంతవరకు అటు క్రెమ్లిన్ కానీ ఇటు వైట్‌హౌస్ కానీ స్పందించలేదు.

# మావోయిస్టులకు మద్దతిస్తారా?..

మొదటి పేజి తరువాయి

ఇదే మా హెచ్చరిక. సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోండి. లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతుంది. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో, అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్టు నిర్మూలనకే పరిమితం కావడం లేదు. అవినీతి, మాఫియా, ఉగ్రవాద సంబంధాల నెట్‌వర్క్‌ను సైతం వెలికి తీస్తున్నాయి. దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు. కరుణ లేకుండా కఠిన చర్యలు తీసుకోబోతున్నాయి. ఎంత పెద్ద వారైనా సరే అంతర్గత భద్రత విషయంలో రాజీ లేదు. మావోయిస్టుల వైపు నిలబడే వారెవరైనా సరే పడిపోక తప్పదు అంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదే సమయంలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా కర్రెగుట్టల నుంచి తెలంగాణ వైపు వెళ్లినట్లు ఆయన అనుచరుడు పోలీసులకు తెలిపినట్లు వచ్చిన వార్త కథనాన్ని కూడా ఇవాళ బండి సంజయ్ పోస్టు చేయడం సంచలనంగా మారింది. ఇదిలా ఉండగా.. మావోయిస్టులతో తెలంగాణ ప్రాంతానికి చెందిన పలువురు రాజకీయ నాయకులకు సంబంధాలు ఉన్నాయని ఇటీవల సరెండర్ అయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల తెలిపిన విషయం ఇపుడు సంచలనంగా మారింది. అసలు మావోయిస్టులతో సంబంధాలున్న నాయకులు ఎవరా? అని చర్చ మొదలైంది. ఒకవేళ ఈ పేర్లు బహిర్గతమైతే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయం ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. ఇటీవల లొంగిపోయిన మావోయిస్ట్ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి, మావోయిస్ట్ పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయని వెల్లడించారు. మావోయిస్టు గెరిల్లాలు ,కొంతమంది తెలంగాణ రాజకీయ నాయకుల మధ్య రహస్య కుమ్మక్కు జరిగిందని ఆయన వివరించినట్లు జాతీయ మీడియా తన కథనంలో పేర్కొంది. అలాగే హిడ్మా తెలంగాణ వైపు వచ్చారని ఆయన సన్నిహితులు పోలీసులకు వెల్లడించినట్లు మరో కథనం పేర్కొంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో దుమారం లేపుతున్నాయి.

## ఏపీలో పెట్టుబడులే లక్ష్యం!...
## ఆస్ట్రేలియా కంపెనీలకు లోకేశ్ ఆహ్వానం..

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద ఎత్తున ఆస్ట్రేలియా పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సిడ్నీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కేతో కీలక సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆస్ట్రేలియా పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించారు. ఈ భేటీలో కీలక పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతున్న ఆంధ్రప్రదేశ్‌ను తమ స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో చేర్చాలని లోకేశ్ ఫోరమ్‌ను కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా కలిసి నిర్వహించనున్న 'ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్' సమావేశానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఇంధనం, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ వంటి కీలక రంగాల్లో ఉన్న అవకాశాలను ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ సీఈవోలకు వివరించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని కోరారు. ఇదే క్రమంలో నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్ - 2025కు ఫోరం నాయకత్వ బృందంతో సహా హాజరు కావాల్సిందిగా మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్‌లో ఏపీకి భాగస్వామ్యం కల్పించాలని, ఆ సమావేశంలో రాష్ట్రంలోని ప్రాధాన్యత రంగాలను ప్రదర్శిస్తామని ఆయన తెలిపారు. లోకేశ్ విజ్ఞప్తిపై స్పందించిన మెక్ కే ఫోరం కార్యకలాపాలను వివరించారు. ఇరు దేశాల ప్రధానుల చొరవతో 2012లో ఈ ఫోరం ప్రారంభమైందని, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడమే దీని లక్ష్యమని ఆమె తెలిపారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. సుమారు 48.4 బిలియన్ డాలర్ల వాణిజ్య భాగస్వామ్యానికి తమ ఫోరం మద్దతు ఇస్తోందని, విధానపరమైన సహకారం కోసం సీఐఐతో కలిసి పనిచేస్తున్నామని ఆమె వివరించారు.

## బీహార్ ఓటమిని ప్రధాని మోదీ ముందే అంగీకరించారు..

అన్ని రంగాల్లో విఫలమైందని, ఈసారి ప్రజలు ఆ కూటమిని తిరస్కరించడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆయన పశ్చిమ చంపారన్ జిల్లాలోని నూతన్ అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యటించారు. అక్కడ మహాకూటమి తరఫున పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అమిత్ గిరి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, నితీశ్-బీజేపీ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, వారిది అసమర్థ పాలన అని విమర్శించారు. రాష్ట్రంలో పెరిగిపోయిన నిరుద్యోగం వల్ల యువత తీవ్ర నిరాశలో ఉందని, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. "దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా బీహార్ యువకులే కనిపించడానికి ఇదే కారణం. ఇది వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే" అని అన్నారు. ఇటీవల ప్రధాని మోదీ మహిళలకు తాయిలాలు ప్రకటించడం చూస్తే, వారు తమ ఓటమిని ముందే అంగీకరించినట్లు స్పష్టమవుతోందని పొంగులేటి ఎద్దేవా చేశారు. బీజేపీ-జేడీయూ పొత్తు కేవలం అధికారం పంచుకోవడం కోసమే తప్ప, ప్రజల సంక్షేమం కోసం కాదని ఆరోపించారు. సీఎం నితీశ్‌కుమార్ నీతిబాహ్య రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికే బీహార్ ప్రజలను చైతన్యపరిచారని, రాష్ట్రంలో జరిగిన ఓట్ల కుంభకోణాన్ని ప్రజల ముందు ఉంచి మహాగట్బంధన్ విజయానికి బాటలు వేశారని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి ముందు ఆయన పట్నాలోని కాంగ్రెస్ వార్ రూంలో స్థానిక నేతలతో సమావేశమై ఎన్నికల వ్యూహంపై చర్చించారు.

## సోమాజిగూడలో ఫార్వర్డ్ క్యాస్ట్
# ఈబిసి హక్కుల కోసం



-రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఎకనామికల్లి బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఈబిసిఏ డబ్ల్యూఏ ఫార్వర్డ్ క్యాస్ట్ ఈబిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఫార్వర్డ్ కమ్యూనిటీల హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం అంశాలపై కీలక రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఈబిసి సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక సమానత్వం, భవిష్యత్తులో అనుసరించాల్సిన కార్యాచరణ అంశాలపై చర్చ జరగనుంది. ఫార్వర్డ్ కులాలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ద్వేషపూరిత ప్రసంగాలపై చట్టపరమైన చర్యల అవసరం. ఫార్వర్డ్ కులాలు రిజర్వేషన్లకు వ్యతిరేకం అనే అసత్య ప్రచారానికి ఖండన. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై వస్తున్న విమర్శలకు ప్రతిస్పందన, స్పష్టత. ఈబిసి సంక్షేమం కోసం ప్రత్యేక సంస్థల స్థాపన-ఈబిసి కమిషన్, కార్పొరేషన్, డిపార్ట్మెంట్, మినిస్ట్రీ, స్టడీ సర్కిల్స్, హాస్టల్స్ ఏర్పాటు అవసరం. గవర్నర్, ముఖ్యమంత్రి, డిజీపీ, ఇతర ఉన్నతాధికారు లకు ప్రతినిధి బృందం ద్వారా రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈడబ్ల్యూఎస్ ప్రజల హక్కులు, ఫార్వర్డ్ కమ్యూనిటీల ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ప్రత్యేక రాజకీయ పార్టీ అవసరంపై చర్చ జరిగింది. ఈ సమావేశానికి ప్రముఖ సామాజిక నేతలు, న్యాయవాదులు, పౌరసమాజ ప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, తదితరులు హాజరవు తున్నారు. ఈబిసి డబ్ల్యూఏ నేషనల్ ప్రెసిడెంట్ వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..ఫార్వర్డ్ కమ్యూనిటీల ఆత్మగౌరవం, హక్కులను కాపాడుకోవడం సమాజ సమగ్రతకు అవసరం. ఎవరినీ దూషించకుండా, సమానత్వం, న్యాయం కోసం మేము శాంతియుతంగా పోరాడతాం అని తెలిపారు. సమాజంలో సమాన హక్కుల సాధన కోసం జరగబోయే ఈ చర్చకు మీడియా మిత్రులు, సామాజిక సంస్థలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.






# అన్ని రాజకీయ పార్టీల నాయకులది రిజర్వేషన్లపై కొంగ జపం దొంగ నాటకం

## .ఈ బి సి జేపీసీ చైర్మన్
## . వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 19: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నలుగురు మంత్రులు మరియు 43 మంది ఎమ్మెల్యేలను తీవ్రంగా విమర్శించారు. వీరికి నిజాయితీ, ధైర్యం లేకుండా స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నారని, , అగ్రవర్ణ పేదలను బలి పశువులుగా వాడుకుంటున్నారని పేర్కొన్నారు.




కుల ఆధారిత రాజకీయాలపై విమర్శ

జాతికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే లేదా సీఎం అయ్యారని గర్వపడే ధోరణి మానుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి గర్వం అజ్ఞానమని పేర్కొంటూ, సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఐక్యత అవసరమని అన్నారు.

ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లకు డిమాండ్

రిజర్వేషన్లు కేవలం ఆర్థికంగా వెనుకబడిన వారికి మాత్రమే ఇవ్వాలని, అది ఏ వర్గానికి చెందిన వారైనా సరే (ఎస్టీ,ఎస్సీ.బిసి లేదా అగ్రవర్ణ పేదలు అయినా) అందరికీ సమానంగా ఇవ్వాలని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ఆర్థికంగా బలహీనులకు 50% రిజర్వేషన్ ఇవ్వాలనే కొత్త విధానాన్ని ప్రతిపాదించారు. ప్రస్తుత వ్యవస్థలో ఎమ్మెల్యే సీట్లు కోట్లు (రూ.50-100 కోట్లు) పెట్టి కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడిందని, ఈ కారణంగా పేదలకు మరియు మేధావులకు అవకాశాలు లభించడం లేదని ఆయన విమర్శించారు.

రాజకీయ పార్టీలకు హెచ్చరిక

బిసిల ఆందోళనలకు మద్దతు ఇస్తున్నట్టు నటిస్తూ, అగ్రవర్ణ పేదల సమస్యలపై మాత్రం మౌనం వహించడం (దొంగ నాటకం) అని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ఈ ద్వంద్వ ధోరణిని ప్రజలు గుర్తించాలన్నారు. అగ్రవర్ణ పేదలు ఇకపై ప్రస్తుత పార్టీలపై ఆధారపడకుండా తమ హక్కుల కోసం కొత్త దిశలో ఆలోచించాలని సూచించారు.

కొత్త రాజకీయ దిశ, సంస్థల డిమాండ్

అగ్రవర్ణ పేదలు తమ స్వంత పార్టీని ఏర్పరచుకుని, తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం కింది సంస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు:

EBC (Economically Backward Class) కార్పొరేషన్

EBC కమిషన్

EBC సంక్షేమ శాఖ

EBC స్టడీ సర్కిల్

EBC హాస్టల్స్

'ధర్మయుద్ధం' హెచ్చరిక

ప్రసంగం ముగింపులో, ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించకపోతే, వారు "ధర్మయుద్ధం" ప్రారంభిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రవిశంకర్, సుబ్బారావు, కోటేశ్వర శర్మ, లక్ష్మణాచార్యులు, వెంకట్ రెడ్డి, రాజేందర్ సింగ్, పద్మావతి, శ్వేత, వెంకటేశ్వరరావు, దివాకర్ రావు, సుఖారాంచౌదరి చిలకమర్రి రాంరెడ్డి ఈ విధంగా 18 కులాల సంఘాల నాయకులు ఈ కార్యక్రమాల్లో భావాలను పంచుకున్నారు



## కీ. శే. మెట్టు కాడి మణెమ్మ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



జడ్చర్ల అక్టోబర్ 19 (లోకల్ గైడ్):మహబూబ్నగర్ జిల్లా ముదిరాజ్ సభ అధ్యక్షులు. మరియు ప్రముఖ జర్నలిస్ట్ మెట్టుకాడి ప్రభాకర్ మాతృమూర్తి మెట్టుకాడి మణెమ్మ అనారోగ్యంతో ఆదివారం పరమపదించారు. స్థానిక నాయకుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ప్రభాకర్ నివాసానికి వెళ్లి మణెమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి. రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్. మహబూ బ్నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గూండా మనోహర్. నాయకులు కిషన్ నాయక్. అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.



జడ్చర్ల అక్టోబర్ 19 (లోకల్ గైడ్): మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మర్లు లో నివాసం ఉంటున్న ప్రముఖ జర్నలిస్ట్ మెట్టుకాడి ప్రభాకర్ మాతృమూర్తి కీ. శే. మెట్టు కాడి మణెమ్మ అకాల మరణంతో వారి పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు గుండె నిబ్బరం చేసే మనోధైర్యాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేసిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు. మెట్టు కాడి ప్రభాకర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.

**జడ్చర్ల రంగనాయకుల గుట్టలో మిషన్ భగీరథ పైప్లైన్ సమస్య పరిష్కారానికి తక్షణ చర్య. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ఎమ్మెల్యే. ఆదివారం సాయంత్రానికి భగీరథ పైప్ లైన్ సమస్య పరిష్కారం. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి.**




జడ్చర్ల అక్టోబర్ 19( లోకల్ గైడ్):జడ్చర్ల మున్సిపాలిటీ లోని పాత బజార్ రంగనాయకుల గుట్ట వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ 900 జీరో వేలాసిటీ గ్యాస్ కేట్లు. స్ట్రింగ్స్ మరమ్మతుల సమస్య తలెత్తి గత రెండు రోజులుగా మిషన్ భగీరథ నేటి సరఫరా



నిలిచిపోయిన నేపథ్యంలో. జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి వెంటనే మిషన్ భగీరథ అధికారులను సంప్రదించారు. ప్రజలకు. ముఖ్యంగా పండగ సమయంలో తాగునీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సమస్య తక్షణమే పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులతో సమన్వయం జరిపారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులు స్పందించి. ఆదివారం సాయంత్రానికి సమస్యను పరిష్కరించి. నేటి సరఫరా పునః ప్రారంభం చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. జడ్చర్ల ప్రజలకు నిరంతర త్రాగునీటి సరఫరా అందేలా పర్యవేక్షిస్తున్నారని. ఆదివారం సాయంత్రానికి నేటి సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు తెలిపారు.

## సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన భవనం ప్రారంభం.



జడ్చర్ల అక్టోబర్ 19 (లోకల్ గైడ్): మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యాలయం సమాజానికి అనుభవం ఎంతో అవసరమని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ ను ఉద్దేశించి అన్నారు. 10 లక్షల రూపాయల జనరల్ ఫండ్ ఉపయోగించి



నగరంలోని ఇండస్ట్రియల్ ఏరియాలోని సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన సీనియర్ సిటిజన్స్ ఫారం నూతన భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కోసం తాను పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరంలో పదివేల మంది మెంబర్షిప్లను టార్గెట్గా చేసుకొని పూర్తిచేస్తే కోటి రూపాయలు ఫండ్ ఫోరంకు అందజేస్తానని హామీ ఇచ్చారు. మీ చికిత్స కోసం ఆస్పత్రులకు వెళితే 20 నుండి 25 శాతం రాయితీ ఇచ్చే విధంగా ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలతో మాట్లాడి ఇప్పిస్తానని ఆయన చెప్పారు.సీనియర్ సిటిజన్స్ కోసం ఒక అధునాతన గ్రంథాలయాన్ని త్వరలో ఏర్పాటు చేస్తానని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సమాజానికి ఉపయోగపడే వారిని నీతిమంతులని ఈ ఫోరంలో సభ్యులుగా చేసుకోవాలని ఆయన సూచించారు. మహబూబ్ నగర్ అభివృద్ధికి. మహబూబ్ నగర్ ను మొదటి స్థానంలో నిలిపేందుకు మీ అందరి తోడ్పాటు ఎల్లప్పుడూ అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్. మార్కెట్ కమిటీ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బేకరీ అనిత మధుసూదన్ రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్. వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి. సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు జగపతిరావు. ఉపాధ్యక్షులు రాజు సింహుడు. కార్యదర్శి ఎన్ నాగభూషణం. సభ్యులు బాలయ్య. బాలకృష్ణ. రాములు. సరోజనమ్మ. కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల వెంకటేష్. గంజి వెంకట్ రాములు. ప్రశాంత్. వర్ణ రవి ఏఈ రాఘవ వినతి వర్క్ ఇన్స్పెక్టర్ నరహరి తదితరులు పాల్గొన్నారు

## నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న అభిమన్యు రెడ్డి



జడ్చర్ల అక్టోబర్ 19( లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని చొక్కంపేట్ గ్రామానికి చెందిన. కుమ్మరి లోకేష్ కూతురు నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని. చిన్నారిని ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి. ఈ కార్యక్రమంలో కుత్నేపల్లి మాజీ సర్పంచ్ సేవియా నాయక్. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. యువసేన సభ్యులు. చొక్కంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో భోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- వర్ధన్నపేట విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్



వరంగల్ (లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వర్ధన్నపేట విద్యాశాఖ అధికారి మామూనూర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ఆదేశాల మేరకు వర్ధన్నపేట కేజీబీవీ పాఠశాలలో కుక్కు కం హెల్పర్ -03(మహిళలు) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత 7 వ తరగతి చదివి ఉండాలని, 18 నుంచి 45 వయస్సు కలవారై ఉండాలన్నారు . అక్టోబర్ 22వ తేది వరకు దరఖాస్తులను వర్ధన్నపేట కేజీబీవీ పాఠశాలలో ( ఇల్లంద ) స్పెషల్ ఆఫీసర్ కరుణశ్రీ కి అందించాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9618513384 సంప్రదించాలని తెలిపారు.

## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు కానిస్టేబుల్ నుంచి డిప్యూటీ ఎంఆర్ వోగా తోకల శైలు కిరణ్



సిరిసిల్ల : లోకల్ గైడ్ :కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ తోకల శైలుకిరణ్ తాజాగా విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో సత్తా చాటారు. ప్రిపరేషన్ సమయంలోనే ఆమె తండ్రి మరణించినా తన పట్టుదలతో చదువును కొనసాగించి లక్ష్యం సాధించారు. శనివారం హైదరాబాద్ లో శిల్పకళా వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె నియామక పత్రం అందుకున్నారు. అనంతరం ఆమెకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో నియామకం పొందారు. కష్ట సమయంలో ధైర్యాన్ని కోల్పోకుండా పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ఆమె నిరూపించారు. భవిష్యత్తులో భర్త తోకల బాలరాజు సహకారంతో ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై వీకెండ్

-స్పెషల్ డ్రైవ్ 480 మంది పట్టుబడ్డ నిందితులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): వారాంతంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై డ్రైవ్లో మొత్తం 480 మంది నిందితులు పట్టుబడ్డారు.వాహనాలవారీగా కేసుల వివరాలు ఇలా ఉన్నాయి. రెండు చక్రాల వాహనాలు 371, మూడు చక్రాల వాహనాలు19, నాలుగు చక్రాల వాహనాలు 85, భారీ వాహనాలు 05. రక్తంలో మద్యం శాతం (బిఏసి) ప్రకారం కేసులు, 35 ఎంజీ నుండి 200 ఎంజీ వరకు 423 మంది. 201ఎంజీ నుండి 300 ఎంజీ వరకు 38 మంది. 301ఎంజీ నుండి 550 ఎంజీ వరకు 19 మంది. అన్ని నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదం జరిగి ఎవరో మరణిస్తే, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 105 కింద మర్డర్ కింద రానీ ఉద్దేశపూర్వక హత్య కేసు నమోదు చేస్తారు. ఈ నేరానికి గరిష్ఠంగా పది ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది.



గత వారం అక్టోబర్ 13 నుండి 18 వరకు ఇచ్చి తీర్పులు, మొత్తం 372 డ్రంక్ డ్రైవింగ్ కేసులు కోర్టులో విచారణ పూర్తయ్యాయి. వాటిలో 357 మందికి జరిమానా,15 మందికి జైలు శిక్ష విధించ బడింది. జైలు శిక్ష వ్యవధి ఒక రోజు ఒక వ్యక్తికి, రెండు రోజులు12 వ్యక్తులకు, మూడు రోజులు ఇద్దరి వ్యక్తులకు, అదనంగా 20 మందికి సామాజిక సేవా శిక్ష విధించారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనం నడప వద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మూసాపేట్లో దీపావళి వేడుకలలో భాగంగా మహిళలకు

-స్వీట్స్, దీపాలు పంపిణీ..బండి రమేష్



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మూసాపేట్ డివిజన్లోని గాంధీ బొమ్మ వద్ద దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీపేట్ చిన్నారావు ఆధ్వర్యంలో మహిళా సోదరి మనులకు స్వీట్స్, దీపాంతలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమాజం కోసం చిన్నారావు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమైనవి, పేద ప్రజల సంక్షేమం కోసం స్వచ్ఛందంగా పనిచేయడం నిజమైన సేవా స్ఫూర్తికి నిదర్శనం, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడడం ప్రతి నాయకుడి, కార్యకర్తల బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, తూము రజినీకాంత్, సప్పిడి భాస్కర్, ఎండీ చున్ను పాషా, తూము కొండల్, తూము సంతోష్, జోజమ్మ, పాషా, తదితరులు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి విరాళం -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో పెద్దమ్మతల్లి నూతన దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి 1 లక్ష ఒక వేయి 116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామాలలో దేవాలయాలు ఆధ్యాత్మిక తకు ప్రతీకలు. దేవాలయ అభివృద్ధి అంటే గ్రామ అభివృద్ధికే పునాది. ప్రతి గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు ఏర్పడితే ప్రజలలో ఐకమత్యం, సానుకూల దృక్పథం పెరుగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ చారి, విశాల్ గౌడ్, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పద్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య, యాదగిరి, కాంతారావు, గోపాల్, ఆంజనేయులు, యాదిరెడ్డి, మహేష్ సాయి గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని మినీ ఇండియా లా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ పరిధిలోని పాటి గ్రామంలో జరిగిన ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. దీపావళి సందర్భంగా నిర్వహించే చట్ పూజ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఉత్తర భారతీయులు తెలంగాణ వాసులేనని, వారిని కుటుంబసభ్యుల్లా చూసుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికుల సమస్యలు వచ్చినప్పుడు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అతి త్వరలో ఉత్తర భారతీయుల కోసం ఫంక్షన్ హాల్, సూర్యదేవాలయం నిర్మాణం ప్రారంభిస్తామని జిఎంఆర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

**కస్తూరిబా బాలికల పాఠశాలలో 1 కోటి 50 లక్షల సొంత నిధులతో నిర్మించిన నూతన తరగతి గదులు, ప్రారంభించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి , మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .**

**కోలాటాలతో నృత్యాలతో ఘన స్వాగతం పలికిన కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినులు, సిబ్బంది .**

**గుమ్మడికాయ కొట్టి తరగతి గదులను ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు..**

**విద్యార్థినులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో పాటు కలిసి సహపంక్తి భోజనం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు .**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మునుగోడు ప్రజలందరిదీ అని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ గోపాల్ రెడ్డి అన్నారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరి కూడా మండల కేంద్రంలో కస్తూరి బాలికల పాఠశాలలో ఒక కోటి 50 లక్షల సొంత నిధులతో నిర్మించిన మెరుగైన మౌలిక సదుపాయాలను 9 నూతన తరగతి గదులు 36 బాత్రూంలో రెండు ఎకరాల ప్లేగ్రౌండ్ మొదలగునవి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య వైద్యం విషయంలోనే కాదు ఏ




సమస్య ఉన్నా కూడా పరిష్కరించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సిద్ధంగా ఉంది అన్నారు.మర్రిగూడ కస్తూరిబా పాఠశాల ఒక్కటే కాదు మనుగోడు నియోజకవర్గం లో ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తాం అన్నారు. ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు బాగా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు పేరు తెస్తూ ఈ ప్రాంతానికి కూడా పేరు తీసుకురావాలి అని కోరారు.విద్యార్థులను ప్రోతించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుంది అన్నారు.రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో తండ్రులు కోల్పోయిన ఎంతో మంది పిల్లలకు పోస్ట్ ఆఫీస్ లో లక్ష రూపాయల డిపాజిట్ చేస్తూ సహాయం చేశారు అన్నారు.కొందరు నన్ను ఎంపీగా పోటీ చేయమని అన్నారు.. సేవ చేయాలంటే పదవులు అవసరం లేదు మంచి మనసుంటే చాలుఅన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూకస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదివే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 18 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి అన్నారు. ఈ పాఠశాలకు వచ్చినప్పుడు విద్యార్థులు వాళ్ళ బాధలు చెబితే నాకు భాధేసింది అన్నారు.ఆరోజే అనుకున్న ఏదో ఒక చోట ప్రారంభించాలని అన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పదివేల మందికి పరీక్షలు నిర్వహించి 1500 మందికి ఆపరేషన్లు చేయించాం అన్నారు.మునుగోడు ప్రజల తరఫున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆడపిల్లలంటే మహాలక్ష్మి లు ఆన్నారు.త్యాగానికి మారుపేరు మహిళలు అన్నారు.ఈ ప్రపంచంలో తల్లి ప్రేమను మించింది లేదు అన్నారు. ఇప్పటి విద్యార్థులే రేపటి మన భవిష్యత్తు, వీరికి ఎంత చేసిన తక్కువే అన్నారు. చదువుతోపాటు మానసిక దృఢత్వం, శారీరక వ్యాయామం చాలా ముఖ్యం అన్నారు.చదువు విషయంలో పిల్లలపై ఎక్కువగా ఒత్తిడి తీసుకురాకూడదు ఆన్నారు.చదువుతోపాటు క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన ను పెంపొందించాల్సిన బాధ్యత టీచర్లతో పాటు పాటు తల్లిదండ్రులకు కూడా ఉంటుంది అన్నారు. మద్యం, డ్రగ్స్ తో యూత్ పెడదోవ పడుతున్నారుఆన్నారు. అందుకే ఒకవైపు టీచర్లు మరోవైపు పేరెంట్స్ పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి అన్నారు.పిల్లల్ని తల్లిదండ్రులు అనుక్షణం పరిశీలిస్తూ ఉండాలి అన్నారు. ప్రతి విద్యార్థి పై టీచర్లకు సునిషిత పరిశీలన ఉండాలి అన్నారు.ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిగతా పాఠశాలలో కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాంఅన్నారు.అన్ని రంగాలలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరం కష్టపడదాంఅన్నారు.ఇక్కడున్న మహాలక్ష్మి లందరికీ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి అన్నారు. కస్తూరిబా బాలిక పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా అన్నారు.14 మంది సిబ్బందికి చాలా తక్కువ వేతనాలు వస్తున్నాయని నా దృష్టికి తీసుకువచ్చారు అన్నారు.ప్రభుత్వంతో మాట్లాడి వాళ్ళ వేతనాల పెంపు కోసం కృషి చేస్తాను అన్నారు.ప్రభుత్వం వాళ్ల వేతనాలు పెంచే వరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రతినెల వాళ్ళ అకౌంట్లోకి 5000 రూపాయల చొప్పున 14 మందికి 70 వేల రూపాయలు ఇస్తానుఅన్నారు.

# విద్యపై రాజీ లేదు.. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

### అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య

### బోనకల్ మండలం లక్ష్మీపురంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలించిన డిప్యూటీ సీఎం



ఖమ్మం : లోకల్ గైడ్:విద్య విషయంలో ఎటువంటి రాజీ లేదని, అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఆదివారం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో డిప్యూటీ సీఎం చర్చించారు. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని తెలిపారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని డిప్యూటీ సీఎం పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని అన్నారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, మిషన్ భగీరథ ఎస్ఇ శేఖర్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయచందర్, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి, ఎంపిడివో రమాదేవి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేట వాసి అత్యవసర వైద్య చికిత్సకు ఎంపీ రఘురాం రెడ్డి సిఫారసుతో రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు



ఖమ్మం: లోకల్ గైడ్: హైదరాబాద్: ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటకు చెందిన మేడికొండ బాలస్వామి కుమారుడు ఫ్రాన్సిస్ అత్యవసర వైద్య చికిత్స కోసం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) నుంచి చెక్కు మంజూరైంది. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడుతూ.. ఇటీవల ఎంపీ రఘురాం రెడ్డి ని కలిసి బాధిత కుటుంబ సభ్యులు విన్నవించగా వెంటనే ఎంపీ రఘురాం రెడ్డి స్పందించి.. హైదరాబాద్ లోని నిమ్స్ లో అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2.50 లక్షలు మంజూరు చేయించి.. బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో చెక్ అందజేశారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముత్తంగి ఓఆర్ఆర్ వద్ద గంజాయి రవాణా, ఒకరు అరెస్ట్




పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ముత్తంగి గ్రామ శివారులోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ వద్ద గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి మధ్యాహ్నం 3 గంటల సమయంలో ముత్తంగి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ వద్ద మాటువేసి, ఆటో నంబర్ ఏపీ 39 యుఏ1046 ను ఆపి తనిఖీ చేశారు.డ్రైవర్గా ఉన్న వ్యక్తి తన పేరు నిశాద్ వీరేంద్ర కుమార్ (37 సంవత్సరాలు), నివాసం పాలగడ్డ గ్రామం, వై.రామవరం మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ అని తెలిపాడు. విచారణలో అతను ఒడిశాకు చెందిన ఘను అనే వ్యక్తి నుండి ఎండు గంజాయి తీసుకుని తన గ్రామానికి తరలిస్తుండ గా పట్టుబడ్డాడు. రవాణా చేసినందుకు 50 వేలు పారితోషికం ఇస్తానని ఘను చెప్పడంతో అధిక డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ పని చేశానని అంగీకరించాడు.పోలీసులు అతని వద్ద నుంచి 26.4 కిలోల ఎండు గంజాయి, రవాణాకు ఉపయోగించిన ఆటో, అలాగే రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్హెచ్ఓ కేసు నమోదు చేసి, విచారణ అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

# గల్లీలో కాదు ఢిల్లీలో పోరాటం చేయాల్సిన అవసరం ఉంది బీసీల హక్కుల కోసం ఢిల్లీలోనే బీసీల గళం వినిపించాలి.

**బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి.బీసీల రిజర్వేషన్లపై కేంద్రం మౌనం ఎందుకు?.ఆకాష్ నాయక్ ప్రశ్నమాటల కాదు...గానీ చర్యలతో నిరూపించండి**

**బిజెపి నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ వెల్లడి**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ అంటే ఉద్యమాల పోరాటాల గడ్డ అని, నిరూపించాల్సిన సమయం వచ్చిందని ఆకాష్ నాయక్ అన్నారు. ఆనాడు స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో తమ పదవులకు రాజీనామా చేసి తెలంగాణ ఆత్మగౌరవం కోసం నిలబడి తమ చిత్తశుద్ధి నిరూపించుకున్నారు. అలాగే బిజెపి ఎంపీలు బీసీ రిజర్వేషన్ల చట్టసభల్లో అమలయ్యే విధంగా తెలంగాణ బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు బలంగా తమ వాదనలో వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు తగిన రిజర్వేషన్లు దక్కాలంటే కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నప్పటికీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కేంద్రాన్ని ఒత్తిడి చేయడంలో వారంతా విఫలమయ్యారని విమర్శించారు.ఆకాష్ నాయక్ మాట్లాడుతూ ...బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, బిజెపి ఎంపీలు, మంత్రులు వెంటనే రాజీనామా చేసి తమ నిబద్ధతను నిరూపించుకోవాలి. కేవలం నాటకాలతో, మాటలతో ప్రజలను మోసం చేయడం ఆపాలి. ఈ దేశ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. నిజంగా బీసీలకు న్యాయం చేయాలనుకుంటే, కేంద్రంలో ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదని? అని ప్రశ్నించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కేవలం రాష్ట్ర స్థాయిలో కాకుండా ఢిల్లీ జంతర్ మంతర్లో నిరసనలు చేపట్టి, బీసీల హక్కుల కోసం గళమెత్తాలని ఆయన సూచించారు. "గల్లీల్లో కాదు, ఢిల్లీలోనే" బీసీల హక్కుల కోసం గళం వినిపించాల్సిన సమయం వచ్చిందని గుర్తు చేశారు.ప్రతిపక్ష పార్టీలు కూడా బీసీల పట్ల కపట ప్రేమను మానుకుని, నిజమైన ప్రేమను ఆచరణలో చూపిస్తూ బలమైన పోరాటానికి రంగంలోకి దిగాలని ఆకాష్ నాయక్ పిలుపునిచ్చారు.

# ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు.




లోకల్ గైడ్ (కేసముద్రం మున్సిపాలిటీ) రాజకీయ,ఆర్థిక, సామాజిక రంగాలలో రాణించాలి -రాష్ట్ర వార్షికోత్సవ సభలో గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు మాట్లాడుతూ:కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలోని ప్రముఖ కవులు, రచయితలు, కళాకారులు 50 మంది పాల్గొని కళాకారులు పాల్గొని కల్లుగీత వృత్తి లో పడుతున్న ఇబ్బందులు,తాటి ఈత చెట్ల ఔన్నత్యాన్ని తెలియజేస్తూ పాటలు, కవితలు వినిపించారు. మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు అనేక మార్పులు జరుగుతున్నాయని కల్లుగీత వృత్తిలో కూడా ఆధునీకరణ తీసుకురావాలని అందుకు ప్రభుత్వాలు పూనుకోవాలన్నారు. రాష్ట్రంలో కోటి తాటి ఈత చెట్ల సంపద ఉన్నదని ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ప్రకృతి పానీయం కల్లు, నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదని, తాటి ఈత చెట్ల ద్వారా అనేక ఉత్పత్తులు తయారు చేయవచ్చని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు అనేక హక్కులు సంఘం ద్వారా సాధించుకున్నామన్నారు. సొసైటీలు, గీచే వానికే చెట్టు పథకం, పెన్షన్, ఎక్స్గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, నీరా కేఫ్, ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టు లాంటి కొన్ని సమస్యలు సాధించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ఎంతో గొప్పదని అన్నారు. కల్లుగీత కార్మికుల కష్టాలను పరిష్కార మార్గాలను పాటలు, కవిత్వం, రచనల ద్వారా సమాజానికి తెలియజేయాలని కళాకారులకు విజ్ఞప్తి చేశారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ గారికి, వృత్తిలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం మరియు పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం అందిస్తున్న %ఖూచీూ% సంస్థకు అభినందనలు తెలియజేసి వారి ప్రతినిధి నాతి గణేష్ గౌడ్ గారిని ప్రముఖ పాటల రచయిత సింగర్ మానుకోట ప్రసాద్ గౌడ్ గారి ని గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ ఐలి వెంకన్న గౌడ్, ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్,వివిధ కుల సంఘాల రాష్ట్ర నాయకులు, %ఖ+ఖూ% రాష్ట్ర కమిటీ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకై ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి.

### ఆర్యవైశ్య నాయకుడు తాటిపల్లి రవీందర్ గుప్తా

### ఈడబ్ల్యూఎస్ పై దుష్ప్రచారాన్ని ఆపాలని కోరారు....రవీందర్ గుప్తా



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):దేశవ్యాప్తంగా ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న రాజ్యాంగ బద్ధమైన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయంగా జరుగుతున్న కుట్రను సాగనివ్వబోమని ఓసి జేఏసీ జిల్లా స్థాయి సదస్సులో తాటిపల్లి రవీందర్ అన్నారు.ఓసి జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో అగ్రకుల పేదల ఉమ్మడి జిల్లా స్థాయి సదస్సు ఆదివారం బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్లో అధ్యక్షులు నడిపెల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ స్థల దాత,



ఆలయ ధర్మకర్త, తాటిపల్లి రవీందర్ గుప్త మాట్లాడుతూ,రెడ్డి, వెలమ, బ్రాహ్మణ, వైశ్య, మార్వాడి, కమ్మ కులాల ప్రజలతో సుమారు 500 మంది సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు,ప్రధానంగా ఈరోజు జరుగుతున్న రాజకీయ పరిణామాలు ఉద్యోగ, వైద్యం రంగాలలో అగ్రవర్ణాలకు . గుర్తించబడేటువంటి ఆరు కులాల విద్యార్థులందరికీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని,వారి జనాభా 20% మించింది కనుక 20% రిజర్వేషన్లు ఆయా జాతులకు రిజర్వేషన్ కేటాయించాలని, తాము ఎవరికి వ్యతిరేకం కాదని, ఎవరికి అనుకూలం కూడా కాదు. మేము ఎంతో మాకు అంత రిజర్వేషన్ కల్పించాలని మాకు ఉన్న డిమాండ్స్ నెరవేర్చుకోవడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సింగిరికొండ మాధవ శంకర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓసీలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలనీ, అగ్రవర్ణ పేద విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ కోటాను సరిగా అమలు చేయకపోతే ఉద్యమం చేస్తామని అన్నారు.అగ్రవర్ణ పేద విద్యార్థులకు విద్యా, ఉద్యోగ, వైద్య రంగాలలో 20% రిజర్వేషన్లు పెంచాలన్నారు. మేమెంతో మాకంతా నినాదంతో డిసెంబర్లో నిర్వహించబోయే సదస్సుకు ఆర్యవైశ్య కులస్తులను చైతన్య పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి వెంకటేశ్వరరావు, గోపు జయపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, సమ్మిరెడ్డి, లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండా ప్రభాకర్ గుప్త, అరవింద్ బాబు, ఓమా ముక్తేశ్వర్ గుప్త, వంగపల్లి అంజయ్య గుప్తా, పూర్ణ సంతోష్ గుప్త, చిట్టిమల్ల శ్రీనివాస్ గుప్త, రాజన్న గుప్త, బజ్జూరి శ్రావణ్, తోట బాల భాస్కర్ గుప్త, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, డిటి రెడ్డి, ప్రకాష్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, చల్ల రాజిరెడ్డి, పోలాడి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు




భద్రాచలం : లోకల్ గైడ్ : భద్రాచలం అశోక్ నగర్ కొత్త కాలనీలి ఏర్పాటు చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, వికాసా తరంగిణి భద్రాచలం శాఖ సంయుక్త నిర్వహణలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించాలనే ఉద్దేశంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ కమల రాజశేఖర్ ని, డాక్టర్ శ్రీకాంతిని అభినందించారు. అనంతరం కాలనీ వాసులు ఈ యొక్క మెగా వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, లైన్స్ క్లబ్ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి దశదినకర్మ కార్యక్రమం

### ఎర్రోళ్ల విజ్జయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి హరీష్ రావు ఉమ్మడి పాలమూరు

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య గారు ఇటీవల మృతిచెందిన కారణంగా వారి నివాసమైన చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై విజ్జయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మరియు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ కు వారి తండ్రి గారి అకాల మరణం పట్ల సంతాపం తెలియజేసి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ యువనాయకులు దినేష్ సాగర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### షాద్ నగర్ పట్టణంలో పలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )స్వయం ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు అన్నారు. షాద్ నగర్ పట్టణం జడ్చర్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన న్యూ ఫుట్ వేర్ మరియు టీ పార్క్ ప్రారంభించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలని, వ్యాపారంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాంరెడ్డి, ఈశ్వర్ రాజు, నాయకులు జూపల్లి శంకర్, పిల్లి శేఖర్, సుధీర్, రవీందర్ నాయక్, భువనేశ్వర్ రెడ్డి, గుండు అశోక్, వెంకటేష్ గుప్తా, శీలం శ్రీకాంత్, సంజు నాయక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టుచీర శుభకార్యానికి హాజరైన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి.



జడ్చర్ల అక్టోబర్ 19( లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గం బాలనగర్ మండల పరిధిలోని చిన్న రేవల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ గౌడ్ కూతుర్ల పట్టుచీర ( సారి ఫంక్షన్) శుభకార్యానికి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి. బిసి ఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. వారితో పాటు బాలానగర్ మండల. మరియు రాజాపూర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు. పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటేలో సత్తా చాటిన బుడోఖాన్ కరాటే విద్యార్థులు

### గెలుపొందిన విద్యార్థులను అభినందించిన బుడోఖాన్ కరాటే డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని జడ్చర్ల పట్టణంలోని చంద్ర గార్డెన్ లో జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 లో రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణానికి చెందిన యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. వివిధ కేటగిరిలో పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు యాదవ బుడోఖాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ అన్నారు. శాన్వి, అభిషిత్ కుమిటీ లో బంగారు పతకం సాధించగా, హర్షవర్ధన్ కటాస్ విభాగంలో బంగారు పతకం సాధించారు. కళ్యాణ్, రిత్విక రెడ్డి వెండి పథకాలు సాధించగా, సాయి నిహాల్ కాంస్య పథకాలు సాధించారు. దీంతో విద్యార్థుల యొక్క విజయాలను చూసి వారి తల్లిదండ్రులు మరియు కరాటే మాస్టర్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# టీ పార్క్ మరియు న్యూ ఫుట్వేర్ ప్రారంభోత్సవం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్) షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన టీ పార్క్ మరియు న్యూఫుట్ వేర్ షాప్ ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా టీపార్క్ సింగారం ప్రశాంత్ మరియు న్యూ ఫుట్ వెయిర్ షాప్ మొయినుద్దీన్ లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారంలో రాణించి ఆర్థికంగాఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్లు ఈశ్వర్ రాజు,బీ ఎస్ సుధీర్ మరియు నాయకులు దినేష్ సాగర్, పోలే రాజు,సాయి ప్రసాద్ రెడ్డి,కాట సుధీర్,అరుణ్,మల్లేష్, సుమన్,సాయి,మధు, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం పునుకొల్లు నీరజ



ఖమ్మం: లోకల్ గైడ్ :ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు ఖమ్మం నగరం 30,34,35 డివిజన్ లలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ జరిగింది. పంపింగ్ వెల్ రోడ్డు అభినవ స్కూల్ దగ్గర నుండి ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. మేయర్ నీరజ ఇంటింటికి వెళ్లి ఇళ్లపట్టాలను పంపిణీ చేశారు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచన మేరకు ఇందిరమ్మ పట్టాల పంపిణీ జరిగింది. ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించి సొంతింటి కలను నెరవేర్చాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్,, ఓబిసి సేల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కన్నన్ ప్రసన్న కృష్ణ, మాజీ వార్డ్ కౌన్సిలర్ బెడదాం సత్యనారాయణ, బొమ్మ ఉదయ్, ఆరేపల్లి శివ వాసంశెట్టి భరత్, చట్టు మంగా, బొమ్మగాని సైదులు, విజయ్, బాలిని శ్రీనివాస్, వెన్ను పండు, 36 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడెపు నాగరాజు చలపతిరావు, దానాల వెంకటరమణ, పత్తికొండ శీను, యేసుబోయిన శ్రీశైలం కళింగ భద్రయ్య, %ాఖ% హుస్సేన్,,రఘు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాలకు మేలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు

**బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేద్దాం**

**రహమత్ నగర్ డివిజన్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ విస్తృత ప్రచారం**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఈరోజు రహమత్ నగర్ డివిజన్లోని సెయింట్ పీటర్స్ చర్చ్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునిత గోపీనాథ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ రవీందర్ రావు తో కలిసి పాల్గొన్న షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ... అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని, గడిచిన 22 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం చిన్నాభిన్నం అయ్యిందని అన్నారు. సబ్బండ వర్గాలకు మెయిల్ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ని గుర్తు చేశారు. ఈ ఉప ఎన్నికల్లో కారు గుర్తు మీద ఓటు వేసి మాగంటి సునీత ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్




శంషాబాద్, అక్టోబర్ 19: ( లోకల్ గైడ్)బీ శంషాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ లోకి మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చంద్ర శేఖర్ చేరారు. తమ అనుచరులతో పాటు కలిసి కేటీఆర్ , మాజీ మంత్రి సబితా రెడ్డి, యువ నాయకుడు కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన మాజీ ఎంపీపీ ఎల్లయ్య ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు తది తరులు చేరారు.

## తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి -రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం శిల్పకళా వేదికలో లైసెన్స్ సర్వేయర్ లుగా శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్ లు అందజశారు.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ తెలంగాణలో ప్రతీ పోరాటం భూమి చుట్టూనే జరిగిందని, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం నాడు సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని తెలిపారు. భూమిని కన్న తల్లిలా మనమంతా భావిస్తామని, భూ యజమానుల హక్కులను కాపాడి, భూ సరిహద్దులను నిర్ణయించే బాధ్యత మీపై పెట్టబోతున్నామన్నారు.మీరు తప్పు చేస్తే మీకే కాదు.. ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుందని, అందుకే ప్రతీ ఒక్కరు బాధ్యతగా పని చేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో తెచ్చిన ధరణి చట్టం కొద్ది మంది దొరలకే చుట్టంగా మారిందని,ధరణి భూతాన్ని పెంచి పోషించి భూమిపై ఆధిపత్యాన్ని చెలాయించాలనుకున్న దొరలకు గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక ధరణి దరిద్రాన్ని వదిలిస్తామని ఆనాడు మేం మాట ఇచ్చాం ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ధరణి భూతం నుంచి విముక్తి కల్పించామన్నారు.పదేళ్లుగా ఉద్యోగ నియామకాలపై గత పాలకులు నిర్లక్ష్యం వహించారని, ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టి నిరుద్యోగుల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని అన్నారు.2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే మా లక్ష్యం, ఆ దిశగా ముందుకెళ్లేందుకు మీ సహకారం ఉండాలి అని తెలిపారు. రైతే దేశానికి వెన్నెముక, అలాంటి రైతుకు అండగా ఉండండి,తెలంగాణ అభివృద్ధిలో మీరు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.మంత్రి



పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శిక్షణ పొందిన 3456 మంది సర్వేయర్లకు నేడు లైసెన్స్ అందించడం జరుగుతుందని, మీ యొక్క విధులు ఎలాంటి అవకతవకలు జరగకుండా, చిత్త శుద్ధితో పని చేయాలని, ప్రజాపాలన లో మీరంతా మంచిగా పని చేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పరిశ్రమల సంస్థల ఛైర్మన్ నిర్మల దేవి, శాసన సభ్యులు అరికెపూడి గాంధీ, మందులు సామెల్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వేదాంతపురం నాసిరకం ఇంటి నిర్మాణంపై చోటా లీడర్ల అత్యుత్సాహం! నాణ్యతా లోపాలను కప్పిపుచ్చే ప్రయత్నం!



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : వేదాంతపురం గ్రామంలో ఇందిరమ్మ గృహాలను నాసిరకంగా నిర్మిస్తూ లబ్ధిదారుల్ని కాంట్రాక్టర్లు దోపిడీ చేస్తున్నారని వార్తలు మీడియాలో వచ్చేసరికి జీర్ణించుకోలేని కొందరు చోటా లీడర్లు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అక్కడ ఏమీ జరగలేదు అన్నట్లు జరిగిన అన్యాయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని పలువురు వాపోతున్నారు. కొందరు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సైతం ఆ చోటా లీడర్లు చేసే జిమ్మిక్కులకు తానా అంటే తందానా అనే విధంగా ప్రవర్తించడం గమనార్హం. దాది కాంతమ్మ ఇందిరమ్మ గృహం నిర్మాణం విషయంలో ఆమె అందుబాటులో లేని సమయంలో తాపీ మేస్త్రీలు వచ్చి ఇసుక ఎక్కువ సిమెంట్ తక్కువతో గోడను నిర్మించడం వలన అభ్యంతరం వ్యక్తం చేసిందని, నాసిరకంగా నిర్మించిన గోడను తొలగించి మరల గోడను నిర్మించాలని కోరుతున్నప్పటికీ, పట్టించుకోని ఆ చోటా లీడర్లు విషయం మీడియాలో వచ్చేసరికి, ఉరుకులు పరుగులు పెట్టడం, అన్ని ఇందిరమ్మ గృహాలు బాగానే ఉన్నాయంటూ తప్పును కప్పిపుచ్చే ప్రయత్నమే కాకుండా, ఇంటి యజమానురాలుదే తప్పు అన్నట్లుగా ప్రచారం చేయడం, సదరు మహిళపై కొన్ని వాట్సాప్ గ్రూపులో చెడుగా ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నా ఇంటి నిర్మాణం నాసిరకంగా జరుగుతుంది నాకు అన్యాయం జరుగుతుందని మహిళ ఆవేదన వ్యక్తం చేస్తుంటే న్యాయం చేయాల్సిన ఆ చోటా లీడర్లు ఆ మహిళ పైనే ఆరోపణలు చేయటం సమంజసమేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మీడియాలో కథనాలు వచ్చిన తర్వాత హుటాహుటిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇంటి నిర్మాణం చేస్తున్న మేస్త్రి, గ్రామ కార్యదర్శి సదరు మహిళ ఇంటి వద్దకు వెళ్లి నాసిరకంగా నిర్మించిన గోడను తొలగించి మరల నిర్మాణం చేస్తామని, అందుకు నాలుగు వేలు అదనంగా ఖర్చు వస్తుందని, మేస్త్రి ఇంటి యజమానురాలు చెరిసగం బరించాలని చెప్పగా, ఇంటి యజమానురాలు నాకు అన్యాయం జరిగింది కావున నేను వెయ్యి రూపాయలు మాత్రం అదనంగా ఇస్తానని చెప్పడంతో మేస్త్రి ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరూ అంగీకరించి ఇకనుండి జరిగే ఇంటి నిర్మాణం నాణ్యత లోపించకుండా నిర్మిస్తామని ఇంటి యజమానురాలుతో అంగీకారానికి వచ్చారు. ఇదంతా మీడియా కథనాల వల్లనే జరిగింది. కథ అంతా సద్దుమణిగింది అనుకున్న సమయంలో గ్రామానికి చెందిన కొందరు చోటా లీడర్లు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వాట్సాప్ గ్రూపులో హల్చల్ చేయడం, ఇంటి యజమానురాలు గోడలు నీటితో క్యూరింగ్ చేయకపోవడం వల్లనే సమస్య వచ్చిందని ప్రచారం చేస్తూ తమ పబ్బం గడుపుకోవడం సమంజసం కాదని పలువురు వాపోతున్నారు. సమస్యకు పరిష్కారం చూపాల్సిన లీడర్లే ఆ దిశగా కాకుండా సమస్యను మరింత జటిలం చేయాలని చూడడం ఆ చోటా లీడర్లకు సబబు కాదని హితవు పలుకుతున్నారు. ఇకనైనా అధికారులు పర్యవేక్షిస్తూ నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కల్లుగీత కార్మిక సంఘం కేజీ కేఎస్ 68వ వార్షికోత్సవ సభను బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గౌడ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగ సదానందం గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని సౌహార్ద సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గౌడ కల్లుగీత కార్మికుల పోరాటాలు ఉద్యమాలతో ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చి అనేక జీవోలు సాధించు కున్నాం కానీ ఇప్పుడున్న ప్రభుత్వాలు ఉద్యమాలు చేసిన సమస్యలను పట్టించుకోవడం లేదు అందువలన గౌడులు గీతా కార్మికుల అంతా చైతన్యవంతులై మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ వార్షికోత్సవంలో బిసి పొలిటికల్ ఫ్రెండ్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర చైర్మన్ ఆయిలి వెంకన్న గౌడ్ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ అంబాల నారాయణ గౌడ్ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ తదితర నాయకులు పాల్గొని తమ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం కేజీ కేఎస్ నాయకులు వంగ సదానందం గౌడ్ తో పాటుగా హాజరైన అతిరథ మహా రథులకు మెమొంటోలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## అపార్ట్మెంట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా రెంటాల కేశవ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ నక్కలగుట్ట వినాయక నగర్లో హనుమకొండ జిల్లా అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు కేశవరెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు రెంటాల కేశవ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ. 2025 - 27 రెండు సంవత్సరాల గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.హనుమకొండలో ఉన్న అపార్ట్మెంట్స్ వాసుల సమస్యల గురించి కార్యవర్గ సభ్యులతో చర్చించి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైనహనుమకొండ జిల్లా అపార్ట్మెంట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, కోశాధికారిగా రాజ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జయ కుమార్, ఉపాధ్యక్షులుగా కృపాకర్ రావు,జాయింట్ సెక్రటరీగా నరేందర్ రెడ్డి,మహిళా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా అంజలీ దేవీ, మిగతా కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

## మొదటి ఓసిటి స్టంట్ మిషన్ ఆవిష్కరణ ఏకశిల హాస్పిటల్ మేనేజ్మెంట్ హాస్పిటల్ యండి డాక్టర్ జి. రమేష్.



హన్మకొండ, లోకల్ గ్కెడ్, అక్టోబర్ 19:హన్మకొండ ఏకశిల హాస్పిటల్ లో మొట్టమొదటి సారిగా ఓసిటి (సంట్స్ వేసే) మెషిన్ ను హాస్పిటల్ యండి డాక్టర్ జి. రమేష్, చైర్మెన్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ కరుణాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రముఖ కార్డియాలజిస్టులు మాట్లాడుతూ ఆప్టికల్ కొహరెన్స్ టోమోగ్రఫీ(ఓసిటి) మెషిన్ ద్వారా గుండెకు ఎంజియోగ్రామ్ చేసే సమయంలోనే మూసుకు పోయిన అతి క్లిష్టమైన రక్త నాళాల సైజ్ ని, వేయాల్సిన స్టంట్ సైజుని నిర్దిష్టంగా పరిగణించి కార్టియాలజిస్ట్స్ అతి సులభంగా స్టంట్ వేసేందుకు ఉపయోగ పడుతుంది. గతంలో స్టంట్ సైజు నిర్దిష్టంగా తెలియక పోవడం వల్ల 10-15% స్టంట్స్ మూసుకు పోయే ప్రమాదం ఉండేదని, ఈ ఓసిటి మిషన్ రక్తనాళాల్లోకి ప్రత్యక్షంగా చూసుకుంటూ నిర్దిష్టమైన కొలతలతో కూడిన స్టంట్ ని సరైన / నిర్దిష్టమైన ప్రదేశంలో అమర్చవచ్చని తెలిపారు. పాత పద్దతిలో స్టంట్ వేయడం వల్ల వచ్చే నష్టాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్షియాలజిస్ట్ లు అనిల్ బన్న, రామకృష్ణారెడ్డి, మధు, వెంకన్న, భగీరథ, మల్లికార్జున్, అనిల్ రెడ్డి, మాధవి, లావణ్య, జనరల్ మేనేజర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



అశ్వారావుపేట లోకల్ గైడ్ : మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అశ్వారావుపేట లో విస్తృతంగా పర్యటించారు. అగ్రికల్చర్ కాలేజ్ ప్రొఫెసర్ ఐవీఎస్ రెడ్డి అమ్మ వైద్యం చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ములకలపల్లి మాజీ జడ్పిటిసి సున్నం నాగమణి కుటుంబాన్ని సందర్శించారు. టీవీ9 రిపోర్టర్ రవి కిరణ్ తండ్రి రిటైర్డ్ టీచర్ లాజర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఇటీవలే హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన అశ్వారావుపేటకి చెందిన రిపోర్టర్ కేశబోయిన విరంజనీయలు - రమాదేవి దంపతుల కుమార్తె భవ్య శ్రీలక్ష్మి ని అభినందించి శాలువాతో సత్కరించారు. జాతీయ స్థాయి పోటీలలో కూడా ప్రథమ స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అల్లాడి పెద్ద నారాయణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. పెరాయిగూడెంకు చెందిన కలపాల బాబురావు, కలపాల భద్రం లను వైద్యం చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించారు. రిటైర్డ్ ఏఎస్ఐ నార్లపాటి జగ్గారావు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వగ్గెల పూజ, మాజీ వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర, మందపాటి రాజ మోహన్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, జుజ్జూరపు శ్రీరామ్ మూర్తి, గొడవర్తి వెంకటేశ్వరరావు, బజారయ్య, చిన్నబ్బాయి, తాళం సూరి, నక్క రంబాబు, గోవిందు, బుజ్జి బాబు, మోటూరి మోహన్, సోమాని రమేష్, ధర్మ, సత్యనారాయణ, శ్రీను, చరణ్, అమీర్ తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ డెలివరీలను వేగవంతం చేయాలి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా:శుక్రవారం ధన్నారంలోని శ్రీ వెంకటరమణ రైస్ మిల్లును సందర్శించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రబీ 2024-25 కి సంబంధించిన సిఎంఆర్ డెలివరీల విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా డెలివరీల ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లు యజమానికి సూచించారు జిల్లా అదనపు కలెక్టర్ తో పాటు పౌరసరఫరాల జిల్లా అధికారి మోహన్ కృష్ణ పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఆనందాన్ని, ఐశ్వర్యాన్ని, ఆరోగ్యాన్ని ఆహ్వానించే దీపావళి పండుగ నాడు లక్ష్మీదేవి మీ ఇంటిల్లిపాదినీ సకల శుభాలతో అనుగ్రహించాలని కోరుకుంటున్నానని ఎంపీ పేర్కొన్నారు. బాణా సంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు.

## ఆశపడి మోసపోయాం - గోసపడుతున్నాం, అండగా నిలవండి.

ఈ నెల 24 న నిరుద్యోగ బాకీ కార్డ్ ఆవిష్కరణ కు ముఖ్య అతిథిగా రావాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నేతల ఆహ్వానం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):యూత్ డిక్లరేషన్ల పేరిట అనేక హామీలిచ్చి మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం పై కన్నెర్ర చేస్తున్న నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీ హామీలను మరోసారి గుర్తుచేయడానికి, ప్రభుత్వ మెడలు వంచడానికి తలపెట్టిన కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. టీ. రామారావు హాజరవ్వాలని హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కలిసి ఆహ్వానించడం జరిగింది అన్నారు.తాము ఏ రకమైన పోరాటం చేసిన అధికార పార్టీ అది ప్రతిపక్షాల కుట్రగా అభివర్ణిస్తుంది తప్ప తమ గోడు పట్టించుకోవడం లేదు అని తెలిపారు.ముఖ్యమంత్రి మంత్రులు వేలం పాట పాడినట్టు, 40 వేలు, 60, లక్ష ఉద్యోగాలు ఇచ్చామని బహిరంగ సభలో పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు.ఎన్నికల సమయంలో నోటికొచ్చిన హామీలిచ్చి వాళ్ళు గెలిచే వరకు వాడుకొని, ఊర్లలో అవ్వా తాతల కాళ్ళు పట్టించి తీర గెలిచాక ఇప్పుడు ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని ఆవేదన వ్యాప్తం చేశారు.కాబట్టి, ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు తన పోరాటానికి అండగా నిలవడానికి తెలంగాణ నిరుద్యోగ జేఏసీ అధ్వర్యంలో ఈ నెల 24 న, ఉదయం 10 గంటలకు జల విహార్, నెక్లెస్ రోడ్, ట్యాంక్ బండ్, హైదరాబాద్. తలపెట్టిన కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తో కలిసి ఆహ్వానించడం జరిగింది అన్నారు.ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బాధ్యతతో తెలంగాణ లో జరిగే ప్రతీ ప్రజా ఉద్యమానికి అండగా ఉంటామని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదాక రాజకీయంగా వెంబడిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.కాంగ్రెస్ హటావో నిరుద్యోగి బచావోకాంగ్రెస్ హటావో తెలంగాణ బచావో అనే నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు.

## వసతి గృహంలో ఇక మూడో కన్ను
## 32 సి సి కెమెరాల ఏర్పాటుకు చర్యలు.
## విద్యార్థులు చదువుల పైనే దృష్టి పెట్టేలా కమిటీ ద్రుష్టి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఖైరతాబాద్ :పెరిక విద్యార్థి వసతి గృహం - ఖైరతాబాద్ లో 32 సి సి కెమెరాల ఏర్పాటుకు వసతి గృహ కమిటీ చర్యలు ప్రారంభించింది.గతంలో వసతి గృహ రూమ్ లతో పాటు, పైన టెర్రస్ పై మద్యపానం, ధూమపానం చేస్తుండడం, గోడలపై పాన్ మరకలు, అర్ధరాత్రి గోడలు దూకి వసతి గృహంలోకి రావడం, పోవడం, రూమ్ లలో వంటలు చేయడం లాంటి హాస్టల్ నియమనిబంధనలకు విరుద్ధంగా కొంతమంది విద్యార్థులు చేస్తుండడం ధర్మకర్తలకు తెలిసిన విషయం. వసతి గృహ సెల్లార్లో కూడా ఇతరులు తమ వాహనాలను పార్కింగ్కు వాడుతుండడంతో వసతి గృహ పార్కింగ్కు తరచుగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.వీటన్నింటినీ అరికట్టడానికి, విద్యార్థులను కేవలం చదువుల పైన దృష్టి పెట్టేలా చేయడం కోసం వసతి గృహ అధ్యక్షులు డాక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అచ్చా రఘు కుమార్, ఆర్థిక కార్యదర్శి బాల్దూరి రవికుమార్, కార్యనిర్వాక కార్యదర్శి అంకతి విజయ్ కుమార్, కలిసి వసతి గృహంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని నిర్ణయించి సీసీ కెమెరాలు ఏర్పాటుచేసేలా చర్యలు ప్రారంభించారని తెలిపారు.వసతి గృహ సెల్లార్ నుండి, పైన టెర్రస్ వరకు ఎక్కడ ఎక్కడ సీసీ కెమెరాలు అవసరమో టెక్నీషియన్ తో కలిసి కమిటీ సభ్యులు పర్యవేక్షించారు, 32 సీసీ కెమెరాలు అవసరమని నిర్ధారించి అవసరమైన మెటీరియల్ను కమిటీ హెూల్సేల్ మార్కెట్ నుండి కొని తెచ్చే విధంగా టెక్నీషియన్ వాటిని బిగించే విధంగా ఒప్పందం చేసుకున్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో వసతి గృహంలో గతంలో నియమ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన కార్యకలాపాలు ఆగిపోవుతాయని విద్యార్థులు చదువుల పైన దృష్టి పెడతారని, పార్కింగ్ ఇబ్బందులు ఉండవని కమిటీ సభ్యులు ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ముఖ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటా
## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ హామీ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ పట్టణంలోని పటేల్ రోడ్ మసీదు ఆవరణలో సయ్యద్ అసద్ ముక్తార్ అలీ ఆధ్వర్యంలో వాలీబాల్ ఆర్చివ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని, రెండు జట్ల మధ్య జరిగిన పోటీని మొదటి బంతి విసరడం ద్వారా ప్రారంభించారు.ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, క్రీడలు వ్యక్తిలో సృజనాత్మకత, క్రమశిక్షణ, సమయపాలనను పెంపొందిస్తాయని, గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవిత పాఠాలు నేర్చుకోవచ్చని తెలిపారు. క్రీడారంగ అభివృద్ధికి 2.7 కోట్ల రూపాయలతో స్టేడియం నిర్మాణం చేపడతామని, ప్రస్తుత వాలీబాల్ టోర్నమెంటుకు 5-6 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని



హామీ ఇచ్చారు. క్రీడా మైదానాల అభివృద్ధి, గ్రామస్థాయి పోటీల నిర్వహణతో పాటు, క్రీడలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అన్ని విధాలా సహకరిస్తామని పేర్కొన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం, ఐక్యతకు బాటలు వేస్తాయని, రేపటి దేశ భవిష్యత్తు క్రీడల్లో రాణించే యువత చేతుల్లో ఉందని అన్నారు.మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా మాట్లాడుతూ, క్రీడారంగానికి ఇలాంటి ప్రోత్సాహం అందించడం శుభసూచకమని, యువత రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటాలని కోరారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సమాజం కలిసి క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాలీబాల్ కిట్లు, నెట్‌లు, క్రీడా సామగ్రిని జట్లకు అందజేశారు. పోటీల అనంతరం విజేతలకు ట్రోఫీని అందజేసి అభినందించారు.సయ్యద్ అసద్ ముక్తార్ అలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం, అబ్దుల్ కలీం, సంజీవ్ రెడ్డి, కృష్ణ వంటి స్థానిక పెద్దలు, యువ క్రీడాకారులైన సయ్యద్ వాసిఫ్ అలీ, సయ్యద్ వుజేఫా, మహ్మద్ ఉస్మాన్, సయ్యద్ సద్దాం, ఎండి నజీర్, ఇస్మాయిల్, వర్షిత్ రెడ్డి, వడగంటి విజయ్, శరత్ రాథోడ్, ఏతేశ్యాం, శ్రయంత్, శ్రీశైలం యాదవ్, అర్బజ్, ఫర్హాన్, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, ఖాబిర్, షేక్ ఫయాజ్, బస్వాం, అప్పి, ముబారక్ ఖాన్,మాధవల్, మహేష్, శేఖర్ అప్ప, లక్ష్మణ్, అప్పి, అశోక్, జయ్ ప్రకాష్, అసద్ బాయ్, ముబారక్, దిలీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో డ్వాక్రా మహిళలకు
## శుభవార్త.. అస్సలు మిస్ చేసుకోవద్దు!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం తనవంతుగా కృషి చేస్తూనే ఉంది. ముఖ్యంగా మహిళా సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతున్న ఏపీ సర్కార్ తాజాగా మహిళలకు మరో శుభవార్త చెప్పింది.మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, భద్రత కోసం మాత్రమే కాకుండా ఆరోగ్యం కోసం కూడా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది.ఏపీ ప్రభుత్వం మహిళల కోసం కొత్త కార్యక్రమంఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా డ్వాక్రా గ్రూపులలో ఉన్న పొదుపుసంఘాల మహిళలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించడానికి ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. అక్టోబర్ 28వ తేదీ నుంచి నవంబర్ 19వ తేదీ వరకు సఖి సురక్ష హెల్త్ కేర్ స్క్రీనింగ్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ముఖ్య పట్టణాలలో పొదుపు మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం కూటమిప్రభుత్వం చేపట్టిన చర్యలలో భాగంగా ఈ హెల్త్ కేర్ స్క్రీనింగ్ చేస్తోంది.ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడానికి రెడీ అయిన ఏపీ సర్కార్ఇందులో భాగంగా 35 సంవత్సరాలు పైబడిన పట్టణ ప్రాంత పొదుపు మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం స్వస్త్ నారి సశక్త్ అభియాన్ పరివార్ కార్యక్రమం ద్వారా మహిళలకు హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించింది. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం సైతం మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడానికి రెడీ అయింది.పట్టణ ప్రాంతాలలో డ్వాక్రా మహిళలకు పరీక్షలురాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పట్టణ ప్రాంతాలలో మహిళలకు అనారోగ్య సమస్యలు అధికంగా ఉన్నట్టు తేలింది. ముఖ్యంగా పట్టణాల్లో నివసించే మహిళలు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు గుర్తించిన ప్రభుత్వం వారికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది .ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ముఖ్యంగా పరీక్షలు చెయ్యాలని నిర్ణయం తీసుకుంది.పరీక్షలు చేసి ఉచిత చికిత్స మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్, రక్తహీనత, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్, మానసిక సమస్యలు, పోషకాహార లోపంతో పాటు 16 రకాల పరీక్షలు నిర్వహించాలని, వ్యాధులను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. కొన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమం కింద మహిళా సంఘాల కుటుంబాల్లోని నిరుద్యోగ యువతకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళాలు కూడా నిర్వహించనున్నారు. మొత్తంగా సఖి సురక్ష హెల్త్ కేర్ స్క్రీనింగ్ ద్వారా మహిళల ఆరోగ్యం పైన తమ నిబద్ధతను చూపే ప్రయత్నం చేస్తోంది ఏపీ సర్కార్.

# రోజా క్రియేషన్స్ సమర్పిస్తున్న కాకతీయ నంది పురస్కారం
# శివభక్తి పరవశమూర్తి బ్రహ్మశ్రీ గంగు ఉపేంద్ర శర్మ




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):భక్తిశ్రద్ధాపూర్వక వందనములతోజనగామ జిల్లా స్టేషన్‌ఘన్పూర్ మండలం కృష్ణాజీ గూడెం గ్రామంలో,ఆదర్శ దంపతులు మహాలక్ష్మి మార్కండేయ శర్మగార్ల, పుణ్య ఫలంగా ఆగస్టు 16, 1964న జన్మించిన ఈ మహనీయుడు,ఏకైక సంతానుడిగానే కాదు ఒక భక్తి వృక్షం వలె విరజిల్లిన ఆత్మమూర్తి.వేదజ్ఞానం వంశపారంపర్యంగా ప్రవహించి,కుమారుడు మణికంఠ అవధాని ఆ ఆధ్యాత్మిక పునాది కొనసాగిస్తుండగా,తనయలు సాంప్రదాయ సుగంధాన్ని పరిరక్షిస్తూ జీవిస్తున్న వంశదీపాలు.వేయి స్తంభాల ఆలయంలో 1983నుంచి అర్చకునిగా,తరువాత ఉప ప్రధాన అర్చకుడిగా ఆపై ప్రధాన అర్చకుడిగా,భక్తి, నిష్ఠ, శ్రద్ధల సారాన్ని సమాజంలో పరిమళింపజేస్తూదైవ సేవనే మానవ సేవగా, మానవసేవనే మాధవసేవగా ఆచరించిన ఆదర్శ భక్తపరుడు.ప్రజాకవి కాళోజీ నారాయణ ఆశీస్సులతో,అర్చక ప్రముఖుల సారథ్యంలో,ప్రార్థసారథి స్వామి, నాగిల్లరామకృష్ణయ్య, నాగవరం బిక్షపతి,తో కలసి1979 తెలంగాణ అర్చక సమాఖ్య”లో కీలక బాధ్యతలు స్వీకరించిఅర్చకుల ఐక్యతా దీపాన్ని వెలిగించిన నాయకమూర్తి.ధూపదీప నైవేద్యముల సమాఖ్య లో పనిచేస్తున్న బిసి వర్గాలకు చెందిన అర్చకులను ప్రోత్సహిస్తూన నాయకునిగా బ్రాహ్మణ సేవాసమితి ప్రధాన సారథిగా,అనేక సంస్థల ద్వారా సన్మానింపబడిన ఈయన,నృత్య



కళాకారుల సాంస్కృతిక కాంతులను ఆలయ గర్భగృహానికే ఆహ్వానించి వారి కళలను ప్రోత్సహించి ఆధ్యాత్మిక కళా వెలుగులను పంచిన కళా శిల్పి.శివ రుద్రయ్య భక్తి ఇతని శిరోధార్యం.వేయి స్తంభాల గుడిలోని శివమూర్తి అతని ఆత్మమూర్తి.భక్తిలో విగ్రహరహితమైన ఆత్మనిష్ఠ,శివతత్వంలో నిత్యనివాసి, శాంతి సమానతలలో విశ్వాసి.అర్చకుల బాగోగులు, ప్రజలలో సమాజ సమానతలు”ఇవి ఇతని జీవిత సూత్రాలు.భక్తిని ప్రాణంగా, కర్తవ్యాన్ని ధర్మంగా,సేవను సమాజ శ్రేయస్సుగా చూపిన మహాత్ముడు.నిస్వార్థ సేవా నిరతితో,తన సంఘాన్ని మాత్రమే కాక సమాజాన్నే పావన పరిచిన అర్చక ధర్మశేఖరుడు,భక్తిప్రవాహ సారథి,సంస్కార వృక్షమూర్తి ఇతనే గంగు ఉపేంద్ర శర్మ.ఆయన పూజా ప్రావీణ్యం, భక్తి పారవశ్యం,శాంతి సమానతల పట్ల ఆయన తపన అన్నీ కలిపి ఒక యుగభక్తుని ప్రతిబింబం.31 ఏళ్ల సాంస్కృతిక వారసత్వముతో విలసిల్లుతున్నరోజా క్రియేషన్స్ వీరికి “కాకతీయ నంది పురస్కారం” అందజేయడంఒక ఆధ్యాత్మిక గౌరవ క్షణం,భక్తి, సంస్కృతి, సమాజ సేవల త్రివేణి సంగమానికి సాక్షిగా ఈ ఆనందం పంచుకుంటోంది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు మహేష్ బాబు, ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు, గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి గడ్డం వెంకన్న, పుల్లూరు మధు, తిరునగరి నరేందర్, పోలీస్ కళాజాత చేవెళ్ల రామారావు, ఆలేటి శ్యామ్, తయ్యాల శ్రీధరాచార్యులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.శివానంద భక్తిరసమయుడైన ఈ మహనీయునికి మనసారా నమస్కారములు తెలిపారు.

## దీపావళి వేళ తీవ్ర విషాదం..
## ఇంట్లో బాణాసంచా పేలి నలుగురు మృతి



పండుగపూట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో బాణాసంచా పేలి నలుగురు మృతిచెందారు. ఈ ఘటన తమిళనాడులోని చెన్నై నగరం సమీపంలోని పట్టాభిరామ్ ప్రాంతంలో సంభవించింది.దీపావళి పండుగ నేపథ్యంలో ఇంట్లో బాణాసంచా కొని నిల్వ పెట్టారు. ఆదివారం మధ్యాహ్నం అనూహ్యంగా మంటలు చెలరేగి క్రాకర్స్‌కు అంటుకున్నాయి. ఈ క్రమంలో ఒక్కొక్కటిగా అన్నీ పేలాయి. ఈ పేలుడు ధాటికి ఇళ్లు మొత్తం నేలమట్టం అయింది.ఇంట్లో ఉన్న నలుగురూ మృతిచెందారు. స్థానికులు అందరూ భయంతో పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఫైరింజన్లతో వచ్చి మంటలను అదుపుచేసే ప్రయత్నం చేస్తున్నారు. పేలుడుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ట్రంప్ చెప్పిన ఒకే ఒక్క విషయం. వేగంగా పడిపోతున్న
## బంగారం ధర. వెంటనే అప్రమత్తం అవ్వండి!



అమెరికన్ డాలర్ బలపడటం మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై ప్రకటించిన అధిక సుంకాలు ఎక్కువ కాలం కొనసాగవు అనే అభిప్రాయాల కారణంగా, బంగారం ధర 4,300 అనే గరిష్ట స్థాయి నుండి పడిపోయింది.రాబోయే కొద్ది రోజులు బంగారం ధర ఇలాగే తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఫాక్స్ బిజినెస్ తో మాట్లాడిన ట్రంప్, “మేము చైనాపై సుంకాలు విధించాము. కానీ ఇది ఎక్కువ కాలం కొనసాగదు. త్వరలోనే ఆ సుంకాలను తొలగించాల్సి ఉంటుంది. అదే ఇక్కడి పరిస్థితి. ఇప్పుడు ఈ సుంకాన్ని విధించాల్సిన పరిస్థితి ఉంది. దాని కోసం నేను ఒత్తిడికి గురయ్యాను. పరిస్థితి త్వరలోనే మారుతుంది” అని ట్రంప్ తెలిపారు. చైనాతో రాజీ పడే విధంగా ట్రంప్ మాట్లాడటం వల్ల బంగారం ధర పడిపోయే పరిస్థితి ఏర్పడింది.ఆయన ప్రకటన కారణంగా ఒక ఔన్స్ స్పాట్ గోల్డ్ ధర 2.2% తగ్గి 4,228.89 వద్ద ఉంది. అంతకుముందు, ఇది %వి%4,378.69 అనే కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. గురువారం నాడు మాత్రమే బంగారం 4,300 మార్కును దాటింది. ఈ వారం 5.2% లాభంతో ముగిసే అవకాశం ఉంది.స్పాట్ సిల్వర్ ధర 4.1% తగ్గి ఔన్స్ 51.99 వద్ద ఉంది. ఇది %వి%54.47 అనే రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. బంగారం కదలికలను అనుసరించి, ఈ వారం 7.4% లాభాన్ని నమోదు చేసే అవకాశం ఉంది. డిసెంబర్ నెల అమెరికన్ గోల్డ్ ఫ్యూచర్స్ (%ఖూ +శీశ్రీంఫీట్బతీవం%) కాంట్రాక్టులు 1.5% తగ్గి %వి%4,239.30 వద్ద ఉన్నాయి.బంగారం ధర తగ్గుతుందివాణిజ్య యుద్ధం కారణంగా ప్రస్తుతం బంగారం అధిక అమ్మకాల స్థితిలో ఉన్నందున, స్వల్పకాలంలో 5-6% దిద్దుబాటు చూడవచ్చు. అంటే, రాబోయే కొద్ది నెలల్లో ఊహించని విధంగా ధరలు తగ్గుతాయి. ఆ తర్వాత 2026 సంవత్సరంలో %వి%4,200 కంటే ఎక్కువ కొత్త గరిష్ట స్థాయిని చేరుకోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఈ సంవత్సరం మాత్రమే దాదాపు 40% లాభపడిన బంగారం, 2024లో 27% పెరిగింది. మంగళవారం రోజున ఒక ఔన్స్ బంగారం 3,680 వద్ద ట్రేడ్ అయింది. అంతకుముందు రోజు ట్రేడింగ్‌లో ఇది %వి%3,689.27 అనే కొత్త గరిష్ట స్థాయిని తాకింది.అమెరికన్ వడ్డీ రేట్ల తగ్గింపు బలమైన పెట్టుబడి డిమాండ్ మరియు భౌగోళిక రాజకీయ నష్టాల (కారణంగా 2026 లో కూడా బంగారం యొక్క పెరుగుదల కొనసాగుతుందని చాలా మంది పరిశ్రమ నిపుణులు ఆశిస్తున్నారు. కానీ ఈ పెరుగుదలకు ముందు తప్పకుండా ధరల్లో దిద్దుబాటు ఉంటుందని నిపుణులు ఆశిస్తున్నారు. ఈ సంవత్సరం చివరి నాటికి ధర సుమారు %వి%3,800 ని చేరుకుంటుందని అంచనా.“ఈ ధరల పెరుగుదల తర్వాత మనం ఒక సాధ్యమయ్యే దిద్దుబాటును చూడవచ్చు. అంటే, ధర తగ్గుతుంది. అది కొంచెం పెద్ద తగ్గింపు కావచ్చు. అయితే, మార్కెట్‌లోకి ప్రవేశించడానికి వేచి ఉన్న పెట్టుబడిదారులకు ఇది ఒక అద్భుతమైన కొనుగోలు అవకాశంగా మారుతుంది. 2026లో బంగారం 4,000 కంటే పైకి ఎగబాకవచ్చు” అని న్యూమన్ తెలిపారు.ఆ సమయంలో మీరు బంగారం కొనుగోలు చేయడం మంచి అవకాశం. అప్పుడు బంగారం కొంటే అది వచ్చే ఏడాది గొప్ప ప్రయోజనాలను (%దీవఅవటఠం%) ఇస్తుంది.

## ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఆందోళనకర స్థాయిలో



దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ పెరుగుతోంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ నివేదిక ప్రకారం, ఆదివారం నాటికి ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఆందోళనకర స్థాయికి చేరుకుంది.ఉదయం నుంచి గాలి నాణ్యత క్రమంగా దిగజారుతూ ఉండగా, సాయంత్రం 4 గంటలకు 296, సాయంత్రం 7 గంటలకు 302గా నమోదైంది. అధికారులు ఇది ‘తీవ్రమైన’ స్థాయికి చేరిందని, పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం -2 కింద అత్యవసర కాలుష్య నియంత్రణ చర్యలను అమలు చేసింది. ఈ చర్యలు ఢిల్లీతో పాటు మొత్తం నేషనల్ క్యాపిటల్ రీజియన్ ప్రాంతాలకు వర్తిస్తాయి.-2: చంద్రయాన్-2 మరో చారిత్రాత్మక ఆవిష్కరణ-2 కింద అమల్లోకి వచ్చిన ఆంక్షలు-2 దశలో కాలుష్యాన్ని తగ్గించేందుకు పలు కీలక ఆంక్షలు అమలు అవుతున్నాయి. ప్రధానంగా బొగ్గు, వంటచెరుకు, డీజిల్ జనరేటర్ల వాడకాన్ని పరిమితం చేశారు. గాలిలో దుమ్ము తక్కువగా ఉండేలా రాజధానిలోని ప్రధాన రోడ్లపై ప్రతిరోజూ నీరు చల్లడం, ఊడ్చడం జరుగుతుంది. అలాగే నిర్మాణ పనులపై తాత్కాలిక నిషేధం, పరిశ్రమలపై తనిఖీలు, ప్రజా రవాణాలో వాహనాల వాడకం పెంపు వంటి చర్యలు చేపడుతున్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ట్రాఫిక్ నియంత్రణను కూడా కట్టుదిట్టం చేశారు. అధికారులు ప్రజలను కూడా సహకరించమని, వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.దీపావళి తర్వాత మరింత ప్రమాద సూచనలు: నిపుణుల అంచనా ప్రకారం, దీపావళి తర్వాత ఢిల్లీలో గాలి నాణ్యత మరింతగా దిగజారే అవకాశం ఉంది. పటాకులు కాల్చడం వల్ల 10 కణాలు గాలిలో పెరిగి ఆరోగ్యానికి ప్రమాదం కలిగించే స్థాయికి చేరతాయని చెబుతున్నారు. అందుకే ప్రభుత్వం ప్రజలను గ్రీన్ క్రాకర్స్ మాత్రమే ఉపయోగించమని విజ్ఞప్తి చేస్తోంది. ఆరోగ్య నిపుణులు వృద్ధులు, పిల్లలు, శ్వాసకోశ సమస్యలున్నవారు బయటకు తక్కువగా వెళ్లాలని సూచిస్తున్నారు. గాలి నాణ్యత మెరుగుపడే వరకు మాస్కులు ధరించడం, గృహ వాతావరణం శుభ్రంగా ఉంచడం అవసరమని హెచ్చరిస్తున్నారు.

## సంచలనంగా లక్ష్మీనాయుడు హత్య..
## బాధిత కుటుంబానికి మంత్రుల పరామర్శ !



ఏపీలోని నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామంలో చోటుచేసుకున్న తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది.ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం స్పందించారు. సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే ఆదేశాల మేరకు హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ నారాయణ, కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అన్ని విధాలా న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు హామీ ఇచ్చారు. అలానే లక్ష్మీనాయుడు భార్యతో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారని హెూం మంత్రి తెలిపారు.

### హెూం మంత్రి అనిత వ్యాఖ్యలు..

అనిత మాట్లాడుతూ.. ఇది కేవలం వ్యక్తిగత ద్వేషంతో, ఆర్థిక లావాదేవీ వివాదంతో జరిగిన దారుణ హత్య అని తెలిపారు. లక్ష్మీనాయుడు భార్యను కూడా నిందితుడు వేధించినట్టు గతంలో కేసులు నమోదు అయ్యాయన్నారు. ఇలాంటి క్రూరమైన నేరాలకు పాల్పడిన వారు సమాజంలో తిరిగే హక్కు ఉండదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు స్పెషల్ కోర్టు ఏర్పాటు చేసి ఈ కేసును వేగవంతంగా పరిష్కరించి, నిందితుడికి కఠిన శిక్ష విధించేలా చర్యలు చేపడతామని వెల్లడించారు. లక్ష్మీనాయుడు హత్యని రాజకీయాలు, కులాలకు ఆపాదించొద్దని.. వీలైతే వారి కుటుంబానికి సాయం చెయ్యండని అన్నారు.

### అసలు ఏం జరిగిందంటే..

అక్టోబర్ 2న రాళ్లపాడుకి చెందిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు, తన సోదరులు పవన్, భార్గవ్‌లతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తున్నా. ఆ సమయంలోనే అదే గ్రామానికి చెందిన హరిశ్చంద్రప్రసాద్ తన కారుతో ఉద్దేశపూర్వకంగా వారిని ఢీకొట్టాడని ఆరోపిస్తున్నారు. ఈ ప్రమాదంలో లక్ష్మీనాయుడు అక్కడికక్కడే మృతి చెందగా.. అతని సోదరులు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుడు హరిశ్చంద్రప్రసాద్‌తో పాటు అతని తండ్రిని కూడా అరెస్ట్ చేశారు. ప్రాథమిక విచారణలో ఈ హత్య చిన్న ఆర్థిక లావాదేవీ వివాదం కారణంగా జరిగినట్లు తేలింది.ఈ ఘటన నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్తత నెలకొనడంతో, పోలీసులు ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలను పోలీసులు ప్రశాంతంగా ఉండాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనకు రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి రామానాయుడు వైసీపీని తీవ్రంగా విమర్శించారు. వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యకు కులాలకు సంబంధం ఏమిటి? అని ప్రశ్నించారు. ఇది వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com

సోమవారం -20- అక్టోబర్,- 2025

## దళితులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తున్నాం : కె.వి.పి.ఎస్.నాయకులు



గూడూరు):తిరుపతి జిల్లా, గూడూరు.. దళితులపై జరుగుతున్న దాడులను వ్యతి రేకిస్తూ కుల వివక్ష పోరాట సం ఘం జిల్లా కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా గూడూరు సి. పి.ఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం కె.వి.పి.ఎస్ గూ డూరు మండల మొదటి మ హాసభ ఏంబేటి చంద్రయ్య అ ధ్యక్షతన జరిగింది. అనంతరం తిరుపతి జిల్లా కుల వివక్ష పో రాట సంఘం జిల్లా కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య మాట్లా డుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా ఇ ప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల లో అంటరానితనం, కుల వ్యవ క్ష ఇప్పటికే కొనసాగుతూవుంద ని, ప్రభుత్వాలు ఎన్ని మారినా దళితుల సంక్షేమ పథకాలు నీ రుకా రుస్తున్నారని, ఎస్సీ.ఎస్టీ సబ్ ప్లాన్ విధులను పక్కదోవ పట్టిస్తున్నారని,ప్రభుత్వఒ మం జూరు చేస్తున్న వృద్ధాప్య పెన్ష న్లలలో ఎక్కువ మంది ఎస్సీ. ఎస్టీలు ఉన్నారని ఏదో ఒక వం క పెట్టి పెన్షన్లు రద్దు చేస్తున్నార ని, అందరికీ వర్తించే విధంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిం ది. అధ్యక్షులు అడపాల ప్రసా ద్, ఉపాధ్యక్షులు బి.నారాయ ణ, కార్యదర్శి ఏంబేటి చంద్ర య్య, సహాయ కార్యదర్శి రాగి పాటి నారాయణ, ట్రెజరర్ ఏకు ల వెంకటరమణయ్య, మహాస భలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉయ్యాల నరసింహు లు, గోను.మదన్, దాసరి ప్రసా ద్ మునగపాటి వెంకటరత్న మ్మ, ఎం.స్రవంతి, ఏ. సుధాక ర్,వి.వీరరాఘయ్య, జి. వెంకటే శ్వర్లు,గంటా.వెంకటేశ్వర్లు దా రా. కోటేశ్వరరావు,నల్లిపాక వెంకటరమణయ్యలు కమిటీ సభ్యులుగా కొనసాగునున్నా రు. ఈ కార్యక్రమంలో తిరుప తి జిల్లా సి.ఐ.టి.యు ఉపాధ్య క్షులు జి. బాలసుబ్రమణ్యం, మున్సిపల్ సంఘం జిల్లా కార్య దర్శి వి.చెంగయ్య,గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్, సి.ఐ.టి.యు గూడూ రు పట్టణప్రధాన కార్యదర్శి బి. వి.రమణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నా యకులు పుట్టా శంకరయ్య, గండికోట మధు, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆ కాలనీ వాసులు చీకట్లో కాపురాలు చేస్తున్నారు



గూడూరు,తిరుపతి జిల్లా, గూ డూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూ రు గ్రామంలో స మస్యలకు తొలి అ డుగు శెట్టి బీట్ మా కాలనీలో 150 పైగా కుటుంబాలు జీవనం సాగిస్తు న్నాం గత 18 సంవత్సరాల నుంచి ఇక్కడ జీవనం సాగిస్తున్నాము మా కు వీధి దీపాలు, రోడ్లు, కాలువలు లేనందున చాలా ఇబ్బంది కరంగా మారు తుంది. చీకటైతే చాలు విష పాములు, విష తేళ్లు తిరుగుతుం టాయి రోడ్ లో నడవాలన్నా గుండె లు గుప్పెట్లో పెట్టుకుని తిరగాల్సిందే. కాలనీలో జీవనం సాగిస్తున్న పిల్లలు సా యంత్రం అయిందంటే వీధి. లో తిరగాలన్న బిక్కుబిక్కు మనాల్సిందే ఇంకా ఎన్నాళ్ళు ఈ కష్టాలు మాకు అంటూ వాపోతున్నారు కాలనీవాసు లు ఎన్నిసార్లు అధికారులు చుట్టూ తిరిగిన ఫలితం లేదు ఇకనైనా మా కాలనీ వైపు కన్నెత్తి చూడమని కాల నీ వాసులు కోరుతున్నారు.

## మున్సిపల్ కార్మికులకు 12వ పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలి

### సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు జీ.బాల సుబ్రహ్మణ్యం డిమాండ్



గూడూరు,):తిరుపతి జి ల్లా, గూడూరు.. రాష్ట్రవ్యాప్తం గా మున్సిపల్ కార్మికులకు 12 వ పి.ఆర్.సి ని వెంటనే అమ లు చేయాలని, తిరుపతి జిల్లా సి.ఐ.టి.యు ఉపాధ్యక్షులు జి. బాల సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.తిరుపతి జిల్లా గూడూ రు లోని సి.ఐ.టి.యు కార్యాల యంలో ఆదివారం



ఏ.పీ.ము న్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు అనుబంధం ఆధ్వర్యంలో గూ డూరు పట్టణ కమిటీ మున్సిప ల్ కార్మికుల జనరల్ బాడీ స మావేశం జిల్లా అధ్యక్షులు ధా రా కోటేశ్వర అధ్యక్షతన జరి గింది. ఈ సమావేశంలో ము ఖ్య అతిథులుగా సి.ఐ.టి. యు జిల్లా ఉపాధ్యక్షులు మున్సిపల్ యూనియన్ గౌ. రవాధ్యక్షులు బాల సుబ్రమ ణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భుత్వం 12వ పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించి మున్సిప. ల్ కార్మికులకు వేతనాలు పెం చాలని డిమాండ్ చేశారు.ము న్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల్ని, ఇంజనీరింగ్ కార్మికుల్ని, ఉద్యో గులని అందర్నీ పర్మినెంట్ చే యాలని ఆయన డిమాండ్ చే శారు. ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు నేను మారిన చంద్రబా బుని నాకు ఓట్లు వేసి గెలిపిం చండి. వేతనాలు పెంచుతాము పర్మినెంట్ చేస్తామని హామీ ఇ చ్చారని అన్నారు.. అన్ని రం గాల కార్మికులు పర్మినెంట్ చే స్తారని గంపడాశతో చంద్రబా బును గెలిపించారని, అధికా రంలోకి వచ్చి 16 నెలలు పూ ర్తవుతున్నా మున్సిపల్ కార్మి కులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని పర్మినెం. ట్ ఊసే లేదని అన్నారు. పర్మి నెంట్ చేయకపోగా ప్రైవేటీకర ణ విధానాల్ని తీసుకొస్తున్నార ని, మున్సిపాలిటీలో ప్రైవేట్ ఏ జెన్సీలు తీసుకురావడం ఆపా లని అన్నారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిని విరమించుకోవాలని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భవిష్యత్తులో ఉద్యమించాల్సి న అవసరం ఉందన్నారు. ము న్సిపల్ యూనియన్ రాష్ట్ర మ హాసభలు ఒంగోలులో నవంబ ర్ 15,16 తేదీల్లో జరుగుతు న్నాయని, మున్సిపల్ పారిశు ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు ఈ మహాసభల్లో పా ల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.పీ మున్సిప ల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు తిరు పతి జిల్లా అధ్యక్షులు ధారా.కో టేశ్వరరావు, జిల్లా ప్రధాన కా ర్యదర్శి వడ్డీపల్లి చెంగయ్య, మున్సిపల్ యూనియన్ గూ డూరు పట్టణ గౌరవాధ్యక్షులు జోగి శివకుమార్, సి.ఐ.టి.యు గూడూరు పట్టణ ప్రధాన కార్య దర్శి బి.వి. రమణయ్య తదిత రులు పాల్గొనడం జరిగింది.

## దాడులు చేయించడం వైసిపి నైజం. అభివృద్ధి బాటలు వేయడం తెదేపా నైజం..




తుగ్గలి దాడులు చేయించడం వైసిపి కి వెన్నతో పెట్టిన విద్యని, అభివృద్ధి బాటలు వేయడం తెదేపా లక్ష్మని, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తెనవెంకటరాముడు, ట్రైబల్ అడ్వైజర్ వెంకటపతి, మార్కెట్ యాడ్ డైరెక్టర్ మా భాష, టిడిపి యువ నాయకులు కోటేష్ గౌడ్, అక్బర్ బాషా,పేర్కొన్నారు.మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒకవైపు అభివృద్ధి పరుగులు పెడుతుంటే వైసీపీ నాయకులు చూసి ఓర్వలేక కేఈ కుటుంబం పై ఆ బాండాలు మోపడం సరికాదన్నారు, పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టే కార్యక్రమం కోటి సంతకాల సేకరణ అని వారు విమర్శించారు. కేఈ కుటుంబం పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తుంటే, వారిపై అబద్ధాల విమర్శలు చేయడం దాడులు చేయించారనడం పత్తికొండ నియోజకవర్గం ప్రజలు ఎవరు నమ్మరని, వారు తెలిపారు. ఇప్పటికైనా కేఈ కుటుంబ పై విమర్శలు చేయడం, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవికి తగదని , కర్నూలు జిల్లాలో మచ్చలేని మహానాయకుడు కేఈ కృష్ణమూర్తి కుమారుడుఎమ్మెల్యే కే శ్యామ్ కుమార్, అలాంటి కేఈ కుటుంబం పై అసత్య ఆరోపణలు మానుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తెన దేవేంద్ర, పి రంగమ్మ సర్పంచ్, ఉప సర్పంచ్ హసేన్, రామయ్య తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## : గోవిందరాజు చెరువు పొలాలకు నీరు విడుదల చేసిన నీటిసంఘం అధ్యక్షులు పాయం వెంకటసాయి



పోలవరం మండలం వింజరం గోవిందరాజు చెరువు నుంచి ఆయకట్టు పొలాలకు గోవిందరాజు చెరువు నీటిసంఘం అధ్యక్షులు పాయం వెంకటసాయి ఆదివారం నీరు ను విడుదల చేశారు. గోవిందరాజు చెరువు ఆయకట్టులో 600 ఎకరాలకు మొదటి తూము నుండి పంట పొలాలకుసాగునీరు విడుదల చేసినట్లు నీటిసంఘం అధ్యక్షులు పాయం వెంకటసాయి తెలిపారు.గోవిందరాజు చెరువు అభివృద్ధి కి ఆయకట్టు పొలాలకు అవసరమైన సాగునీరు అందించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని పాయం వెంకటసాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షులుతో పాటుఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## గూడూరు లో పోలీస్ వైఖరని నిరసిస్తూ కదం తొక్కిన జర్నలిస్ట్ లు

### జర్నలిస్ట్ పై దాడి చేసిన ఆకతాయిల పై నామ మాత్రపు కేసుతో రోడ్డెక్కి రాస్తారోకో

గూడూరు,తిరుపతి జి ల్లా గూడూరులో పోలీసుల ని ర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జర్నలి స్ట్ లు కదం



తొక్కారు.జర్నలిస్ట్ పై దాడి చేసిన ఆకతాయిల పై గూడూరు ఒకటవ పట్టణ పోలీ సులు నామమాత్రపు కేసు న మోదు చేయడం తో జర్నలిస్ట్ లు రోడ్డెక్కారు. ఓ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మద్యం మత్తు లో రాత్రి వేళల్లో విచ్చల విడిగా తిరుగుతూ ప్రజలు భ యాందోళనలు చెందేలా త్రిబు ల్ రైడింగ్ తో అక్టోబర్ 15 వ తే దీ రాత్రి సాదు పేట సెంటర్ లో హల్ చల్ చేశారు. ఫుల్లు గా మద్యం సేవించిన త్రాగుబోతు విద్యార్థులు అక్కడ ద్విచక్ర వా హనం పై నుంచి అదుపుతప్పి పడడం తో ఓ విలేఖరి, స్థానికు లు క్రిందపడిన వారిని లేపారు. లేపిన వారిని దుర్భాషలాడు తూ ఆకాతాయిలు వీరంగం సృష్టించి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన పోలీసులు దృష్టికి వెళ్ళినా చర్యలు చేపట్టడం లో జాప్యం చేశారు.ఇదే విషయమై పట్టణ సీఐ శేఖర్ బాబును కలి సిన జర్నలిస్ట్ ప్రతినిధులతో ని ర్లక్ష్యంగా మాట్లాడడం,వ్యంగ్యం గా వ్యవహరించడం, ఆకాతా యిలపై నామ మాత్రపు సెక్షన్ లతో కేసు నమోదు చేయించ డం పట్ల జర్నలిస్ట్ లు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం ఉద యం గూడూరులోని టవర్ క్లా క్ సెంటర్ వద్ద భైఠాయించి రా స్తా రోకో చేపట్టారు.ముందుగా మహనీయుడు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అ ర్పించారు."రాజ్యాంగాన్ని పరి రక్షించండి. మీడియా స్వేచ్ఛను రక్షించండి," " గూడూరు లో జ ర్నలిజం ను కాపాడండి ", "జ ర్నలిస్ట్ ల పట్ల పోలీసుల నిర్ల క్ష్య వైఖరి నశించాలి", ఆకాతా యిల పై కఠిన చర్యలు తీసుకో వాలి" అంటూ నినాదాలు చేప ట్టారు.ఈ సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘాల నాయకులు జీ. బా బు మోహన్ దాస్,ఉడతా శర త్ యాదవ్,కలగుంట సుబ్ర హ్మణ్యం, ఉసురుపాటి రఘు తదితరులు మాట్లాడుతూ



గూడూరు జర్నలిస్ట్ పట్ల పోలీ సుల తీరు,నిర్లక్ష్య ధోరణి విచా రకరమన్నారు.సాక్షాత్తు జర్నలి స్ట్ లే గూడూరు లో న్యాయం కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి దు రదృష్టకరం అన్నారు. సంఘట న పై పునర్విచారణ జరిపి మ ద్యం మత్తు లో జర్నలిస్ట్ పై దా డి చేసిన ఆకాతాయిలపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చే సి కఠినంగా శిక్ష పడేలా చేయా లని డిమాండ్ చేశారు.ఈ కా ర్యక్రమంలో గూడూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు చిరువెళ్ల సునీల్ కుమార్,ఇసకపల్లి శివ కుమా ర్ ,శివ కుమార్,ప్రభుదాస్, నా నీ,సతీష్,స్వామి దాసు, రసూ ల్, శ్రీను,సుభాన్,సలీం,ఖాదర్, వినయ్,అనీల్ శశి,ఆత్మకూరు సురేష్, నాగరాజు,కిషోర్, మం గళపూరు శ్రీనివాసులు, నిరంజ న్,జనార్దన్, ఆశిం, సిరాజ్, కృ ప, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భగవాన్ ధన్వంతరి జయంతి వేడుకలు.




పోలవరం ఏలూరు జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం, ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భగవాన్ ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు




శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ , గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ , రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు శ్రీశైలం దేవస్థానం డైరెక్టర్ ఉప్పుటూరి బాల గురుస్వామి , ఏలూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు రెడ్డి అప్పలనాయుడు , తెలంగాణ రిటైర్డ్ డిజిపి పూర్ణచంద్రరావు , దెందులూరు నియోజవర్గం వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి , కాళహస్తి దేవస్థానం డైరెక్టర్ కొప్పర్లనాగరాజు ,ఏలూరుజిల్లాసాధికారసమితి సోషల్ మీడియాకన్వీనర్ మరియు పోలవరం మండలం తెలుగుయువ అధ్యక్షులు పెద్దేహపు వీరవెంకట సత్యనారాయణ పాల్గొన్నారు. భగవాన్ ధన్వంతరి జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కూచిపూడి సాంస్కృతిక కార్యక్రమాలు పలువురు ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలోనాయి బ్రాహ్మణ సోదరి సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## మాజీ ఎమ్మెల్యే పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ




పత్తికొండ నియోజకవర్గం ఇప్పుడిప్పుడే అంధకారం నుండి వెలుగు చూస్తుంది. బోయ క్రాంతి నాయుడు పేర్కొన్నారు. ఇక్కడ అభివృద్ధి లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. పోయిన ప్రభుత్వంలో దాడులు, దౌర్జన్యాలు మా పైన జరిగాయి ఇప్పుడు అదే విధంగా ఉంది. ఎవరిపైనా జరిగినా మనం అందరం వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉంది వారు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి వాటికి ఎక్కడా స్థానం లేదు. సంతకాల సేకరణ సమయంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పైన జరిగిన దాడిని పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్ లో ఇలాంటివి మరోసారి జరగకుండా చూడాల్సిన అవసరం ప్రభుత్వం, అధికారాలు పైన ఉంది. బోయ క్రాంతి నాయుడు అన్నారు.పత్తికొండ నియోజకవర్గం ఇప్పటికే అభివృద్ధికి ఏ వైపు నోచుకోక అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉంది. ఇక్కడ వలసలు, కరువు తో పాలకులు, ప్రభుత్వాలు మారినా ఒక్క శాతం కూడా అభివృద్ధి లేని శూన్య అభివృద్ధి మరియు సాధికారత కలిగిన నియోజకవర్గం అని ప్రజలు కూడా నాయకులు చెప్పుడు మాటలు వినకుండా ఆలోచించి వ్యవహరించాలి అని, కుటుంబం గురించి ఆలోచన చేయాలి అని కోరడం జరిగింది తెలిపారు. ఈ విషయం మీద జిలా ఎస్పీ, డీఐజీ, డీజీపీ, హెూమ్ మరియు ఇచార్జ్ మినిస్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్తాం అని తెలియజేశారు.

## గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం :

### రాష్ట్ర ప్రెసిడెంట్ బత్తుల అంకమ్మ రావ్, జిల్లా ప్రెసిడెంట్ యడమ పులిశేఖర్.



కర్నూల్ కర్నూలు జిల్లా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల సమావేశం పులి శేఖర్, పరమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బత్తుల అంకమ్మరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు వారు మాట్లాడుతూ మా ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చేలాగా మన అసోసియేషన్ తరపున గట్టిగా ప్రయత్నం చేయాలని కర్నూలు జిల్లా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ తరపున కోరడం జరిగింది తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రధాన సమస్యలు అయినటువంటి ప్రమోషన్ ఛానల్, సీనియారిటీ జాబితా మరియు ప్రమోషన్స్, జాబ్ చాట్ లేకపోవడం, స్కూల్స్ లో టిఎంఎఫ్ ఫొటోస్ తీయడం నుండి విముక్తి కల్పించడం, ఇన్చార్జి డ్యూటీ వేయడం లాంటి విషయాలని సర్వసభ్య సమావేశంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని వారు తెలిపారు . గత ఆరు సంవత్సరాల నుండి ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరియు ఇతర సేవలు అందించడంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ముందు ఉన్నప్పటికీ సర్వీస్ మేటర్ విషయంలో మరియు ప్రమోషన్ విషయంలో అందరికంటే వెనుకబడి ఉన్నారని కాబట్టి ఈ విషయం మీద పోరాడాలి అని కర్నూలు జిల్లా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ అధ్యక్షులు పులిశేఖర్ తెలిపారు. వీటన్నింటిమీద రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పై అధికారుల ద్వారా తీసుకుని వెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని అంకం రావు తెలపడం జరిగింది తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కు సంబంధించి ప్రమోషన్ విషయమే ఇతర డిపార్ట్మెంట్లతో కలిపి ప్రమోషన్స్ విషయమై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ని ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలో ప్రమోషన్ లేనటువంటి స్టాఫ్ కి ప్రమోషన్స్ కల్పించే విషయంలో కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పేరును వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ లేదా ఆఫీసర్ గా మార్చాలని ప్రభుత్వాన్ని కోరనున్నామని తెలిపారు. ఈ సందర్భ ఇన్చార్జి డ్యూటీ నుంచి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్వరలో ఈ విషయం మీద స్పష్టత వచ్చేలాగా కృషి చేయడం జరిగిందని ఈ విషయం మీద వెల్ఫేర్ అసిస్టెంట్స్ ఉన్నట్టువంటి ఇబ్బంది తొలగించుట కొరకు ఒక సర్కులర్ విడుదల చేయాలని అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. వారు కూడా స్పందించి కొన్ని జిల్లాల్లో సమస్యల్ని పరిష్కరించడం కూడా జరిగింది మరి కొన్ని జిల్లాల్లో పరిష్కరించడంలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలంలోనూ మండల కమిటీలు ఏర్పాటు చేసుకుని పటిష్టమైన జిల్లా యూనియన్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాష్ట్ర స్థాయిలను పటిష్టమైన రాష్ట్ర యూనియన్ ఏర్పాటు చేసుకుంటే మన సమస్యలు మనం పరిష్కరించుకోవటానికి సులభతరం అవుతుందని అంకం రావు తెలిపారు. రాష్ట్రంలో ఏ వెల్ఫేర్ అసిస్టెంట్ కు సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకుని వస్తే మేము అధికారుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ట్రాన్స్ఫర్స్ విషయంలో టీచర్స్ కి ఏ విధంగా అయితే ట్రాన్స్ఫర్ జరుగుతున్నాయో అదే పద్ధతిలో వెల్ఫేర్ అసిస్టెంట్లకు కూడా ట్రాన్స్ఫర్ జరిగే విధంగా త్వరలో ఆన్లైన్ మాడ్యూల్ తీసుకురావడం జరుగుతుందని దాని ద్వారా ట్రాన్స్పరెంట్ గా జరగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా నుండి వైయస్ రెడ్డి, బాపట్ల జిల్లా నుండి హరికృష్ణ, నంద్యాల జిల్లా నుండి గౌస్ భాష, మరియు కర్నూలు జిల్లా ట్రెజరర్ వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, గోపాల్, మరియు అన్ని మండలాల నుండి వచ్చినటువంటి వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ నంద్యాల జిల్లా నుండి వచ్చినటువంటి వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ సర్దార్ భాషకు సన్మానం చేసిన రామకుప్పం మెజార్టీ నాయకులు



కుప్పం,కుప్పం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత సర్దార్ భాషను షాదీఖానా చైర్మన్ గా ఎన్నుకోవడం పై ఆనందం వ్యక్తం చేస్తూ కుప్పం పట్టణంలోనీ టిడిపి కార్యాలయంలో రామకుప్పం ముస్లిం మైనార్టీ నాయకులు సనా ఉల్ల, అనిఫ్ లు సర్దార్ భాష ను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ముందుగా తనను నమ్మి పదవీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ ఎంపికకు సహకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నంకు, పిఎంకె ఉడా చైర్మన్ సురేష్ బాబుకు, కుప్పం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్ అహ్మద్ కు ధన్యవాదాలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ పంపిణీ




కుప్పం,/ లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ శాంతిపురం సర్వింగ్ హ్యాండ్ చే ఫారెస్ట్ అధికారులకు విత్తన బంతులు (సీడ్ బాల్స్) పంపిణీ .... లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 317ఇ తరపున పెర్మనెంట్ ప్రాజెక్ట్ పర్యావరణ పరిరక్షణ భాగంగా సీడ్ బాల్స్ లయన్స్ క్లబ్ ఆఫ్ సదుం వారు తయారుచేస్తారు . దీనిని డిస్ట్రిక్ట్ క్లబ్ అందరికీ పంపిణీ చేస్తారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ కుప్పం వారియర్స్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ శాంతిపురం సర్వింగ్ హ్యాండ్ కు 20,000 సీడ్ బాల్స్ పంపిణీచేయడం జరిగింది. సీడ్ బాల్స్ ను కుప్పం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జయశంకర్ మరియు అటవీ శాఖ అధికారులకు అందించడం జరిగింది. మంచి వర్షం పడుతుంది కావున సీడ్ బాల్స్ ను అటవీ ప్రాంతం లో వెదజలితే మరెన్నో వృక్షాలు పెరిగి పర్యావరణాన్ని కాపాడుతుంది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ జయశంకర్ , అటవీ శాఖ అధికారులు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ ఫర్ యూత్ స్పోర్ట్స్ మహేష్, సభ్యులు సెల్వం, ప్రసాద్, జయరామ్ నాయుడు, సతీష్, లయన్స్ క్లబ్ శాంతిపురం సభ్యులు బాబు, సుధాకర్ పాల్గొనారు.

## మందు గుండు సామాగ్రి విక్రయాలలో జాగ్రత్తలు పాటించండి. నిబంధనలకు అనుగుణంగా దుకాణాలు ఏర్పాటు చేసుకోండి.

### ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా.






- దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలో దీపావళి మందు గుండు సామాగ్రి విక్రయానికి సంబంధించి నాలుగు దుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా అన్నారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు, తహసిల్దార్ ఆనందరావు, వైద్యాధికారి డాక్టర్ రమేష్, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామారావు, ఎస్సై వెంకటేశ్వరరావు లతోపాటు దీపావళికి సంబంధించిన మందు గుండు సామగ్రి విక్రయించే వ్యాపారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందు గుండు సామగ్రి విక్రయాల సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని నిర్వాహకులకు ఆయన వివరించారు.

## దీపావళి పండుగ నేపథ్యంలో పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు.

### మీ కోసం కాల్ సెంటర్

### 1100 సేవలను వినియోగించుకోండి : జిల్లా కలెక్టర్



)ఈనెల 20వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ ఉండదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. అయితే మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజా.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి చూడలేకే. ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ మీద అబండాలు వేస్తున్నా వైసిపి నాయకులు...



)పత్తికొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షుడు కడవల సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ చిట్యాల గ్రామంలో గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ని అడ్డుకున్న దానిని రాజకీయ లబ్ధి కోసమా బడుగు బలహీన వర్గాల అండగా ఉండే కే.ఈ. కుటుంబం మీద ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు మీద అబండాలు వేయడం సరికాదని అలాగే బడుగు బలహీన వర్గాలకు చెందిన వాల్మీకుల కులస్తున్ని సొసైటీ చైర్మన్ గా చేస్తే చదువు రాని వాడివని కించపరుస్తూ వాల్మీకుల మనోభావాలను దెబ్బ తినే విధంగా మాట్లాడడం సబబు కాదని జరిగింది. మీ బావ ప్రదీప్ రెడ్డి కోయిలకొండ సొసైటీ చైర్మన్ చదువు రాదని చదవలేడని ఎగతాళి చేస్తున్నారు కదా మరి మా ఎమ్మెల్యే కే. ఈ.శ్యాం కుమార్ కి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఇద్దరిలో ఎవరు ఇంగ్లీష్ లో అనర్గళంగా చదవడం ,రాయడం ఎవ్వరు చేస్తారో చూద్దాం, శ్రీదేవి గారూ ఏ పోస్ట్ గ్రాడ్యుయేట్ అని ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు జగన్. మాట్లాడేటప్పుడు సంస్కారం ఉండాలి. నిన్న మీ బావ మాట్లాడిన విధానం చూస్తుంటే మీకు బడుగు బలహీనవర్గాల మీద వాల్మీకుల మీద ఎంత ప్రేమ ఉందో తెలుస్తోంది. మీలాగా మేము సొంత సామాజిక వర్గానికి ఒక్కటే అధికారాలు ఇవ్వలేదు. మా కే. ఈ. కుటుంబం ఎప్పుడూ బడుగు బలహీన వర్గాలకు అండదండలుగా ఉంది. ఎప్పటికీ ఉంటుంది. మీ కుటుంబం మీ మామ వాళ్ళ నాన్న నుంచి ఫ్యాక్షన్ కుటుంబం , ఒక్కరి మాటలు విని చంపే అంత అనాగరికత లో ప్రజలు లేరు , కురవ భీషన్న కుటుంబానికి మీ కుటుంబం చంపారు, వారి పిల్లలు మీ భర్తను చంపారు అని మొత్తం జిల్లాకే తెలుసు, సొసైటీ సీఈఓ కురవ సోమన్న ఏమయ్యాడు అని ఇంత వరకు ఆచూకీ కూడా తెలియదు ఇలా ఎంతోమంది కుటుంబాలను నాశనం చేసి పొట్టన పెట్టుకున్నారు వాళ్లలో ఎవరు మీ కుటుంబంపై పగ తీర్చుకుంటారు అంతేగాని, ఈ కుటుంబం చేసింది కె .ఈ.శ్యాం బాబు చేయించాడు అనే మాటలు మాట్లాడడం పద్ధతిగా మాట్లాడడం నేర్చుకోవాలి , నీ మరిది వెంకట్రాంరెడ్డి క్రిష్ణగిరి మండలానికి ఎంపిపి చేశారు అసలు ఆ మండలంలోని ఆయన నివాసం లేదు ఆయన ఇల్లు లేదు ఆయనకసలు ఓటు హక్కు లేకుండా ఉన్నవారిని రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను పాటించకుండా ఎంపీపీని చేశారు . ఆ ఎంపీపీ పదవి కోసం ఏ విధంగా అలజడి సృష్టించి గొడవలు చేసి బెదిరించి పోలీసు బలగాల మోహరింప చేసి చేశారు మొత్తం చిట్యాల గ్రామం అంతా చూసింది.ఇది మీకున్న విజ్ఞతి రాజకీయాలపై మీకున్న విజ్ఞానం. కర్నూలు జిల్లాలో బడుగు బలహీన వర్గాలలో రాజకీయ చైతన్యం రావడం రాజకీయ పదవులు అనుభవించుతున్నారు అంటే అది ఒక కే.ఈ కుటుంబం ద్వారానే జరిగిందని ఈ కర్నూలు జిల్లాకే తెలుసు. కోటి సంతకాలు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మీరు చేస్తున్న ఈ కార్యక్రమం ఇంతకుముందు కూడా కోటి సంతకాల కార్యక్రమాలు అనేక రాజకీయ పార్టీలు చేపట్టాయి ఈ కోటి సంతకాల సేకరణ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ల లోను మండల హెడ్ క్వార్టర్లలో జరుగుతుంది మీలాగా గ్రామాలలో గొడవలు తీసుకురావడానికి సాయంత్రం 6 గంటల పైన పోయి పచ్చ గున్న గ్రామాలలో గొడవలు రేపి ఏదో విధంగా రాజకీయ లబ్ధి చేసి అయ్యో ఆడవాళ్ళని చూడకుండా గొడవలు చేస్తున్నారు దిగుతున్నారు మాపైన దాడులకు దిగుతున్నారని ఒక సింపతిని క్రియేట్ చేసుకోవడానికి మీరు ఇలాంటి చీప్ ట్రిక్స్ కు పాల్పడడం సబబు కాదు శ్రీదేవి . మీరు పదే పదే కే.ఈ కుటుంబం పైన మా ఎమ్మెల్యే అయినటువంటి కే. ఈ.శ్యాంబాబు పైన అనవసరమైన ప్రేలాపనలు అనవసరమైన మాటలు మాట్లాడడం సబబు కాదని ఇలానే మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బత్తిన వెంకటరాముడు సాంబశివ రెడ్డి, తుగ్గలి నాగేంద్ర, ఆలమకొండ నబి, మనోహర్ చౌదరి,చందోలి తిరుపాల్, తిమ్మాయి చౌదరి, ఎర్రగుడి వెంకటస్వామి,చందోలి రంగప్ప ,వెంకటపతి, బత్తెన లోక్నాథ్,తిరుపాల్ నాయుడు, కొమ్మ వెంకటేష్, పర్ల శ్రీనివాస్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలో పట్టుబడ్డ 97 కేజీల గంజాయి. పోలీసులు అదుపులో ఏడుగురు ఇద్దరు పరారీలో.






- ఏజెన్సీలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని చింతపల్లి ఏ ఎస్పీ నవజ్యోతి మిశ్రా అన్నారు. ఈ మేరకు స్థానిక సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా చింతపల్లి మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని బెన్నవరం పంచాయతీ గొడ్డు గుర్రాల మెట్ట ప్రాంతంలో చింతపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినోద్ బాబు సూచనలతో అన్నవరం ఎస్. ఐ. వీరబాబు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారన్నారు.ఈ క్రమంలో ఇరువురు వ్యక్తులు ద్విచక్ర వాహనాల పై అటుగా ప్రయాణిస్తుండడం తో వారిని ఆపి, వారి పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. కొంతసేపటి తర్వాత ఎర్టిగా కారు, టాటా ఏస్ వ్యాన్ అటుగా వస్తుండడంతో వాహన తనిఖీ లలో భాగంగా వాహనాలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కారు, టాటా ఏస్ వ్యాన్ వాహనాలపై అనుమానం రావడం తో వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, టాటా ఏస్ వ్యాన్ వాహనం అడుగు భాగంలో గంజాయి ని ఉంచి, అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. సుమారు 97 కేజీల గంజాయి ఉన్న ట్లు గుర్తించామన్నారు. దీంతో అక్రమ రవాణా తో సంబంధం ఉన్న ఏ పి 31 టి ఎఫ్ 5783 నెంబర్ గల టాటా ఏసీ వ్యాన్ తో పాటు టి ఎస్ 16 ఈ టి 69 83 నెంబర్ గల ఎర్టిగా కారును స్వాధీనం చేసు కోవడం జరిగిందన్నారు. అదే క్రమంలో నాలుగు చక్రాలు వాహనాలకు ముందు ద్విచక్ర వాహనదారులు పైలెట్లుగా వ్యవ హరిస్తూ.ఆ ప్రాంతంలో పోలీసులు ఎవరైనా ఉన్నారా? లేదా,? అనే విషయాల పై రెక్కి నిర్వహించారన్నారు. దీంతో పట్టుబడిన వారి నుంచి పూర్తి వివరాలు సేకరించగా మన్య ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా గంజాయి తరలిస్తున్నారన్న విషయం వెలుగు చూసిందన్నారు. ఈ సందర్భంగా వాహనాలలో అక్రమంగా రవాణా చేస్తున్న 97 కిలోల గంజాయి తో పాటు రవాణా కు కారణమైన మూడు ద్విచక్ర వాహనాలు, రెండు నాలుగు చక్రాల వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. అదే విధంగా సంఘటనకు సంబంధించి లక్ష 7 వేల 9 వందల రూపాయల నగదు ను, 8 మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. స్వాధీనం చేసుకున్న సుమారు 97 కేజీల గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో సుమారు పది లక్షల రూపాయలు వరకూ ఉంటుందన్నారు.ఈ మేరకు అక్రమ రవాణాకు కారణమైన తొమ్మిది మందిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఇరువురు పరారీలో ఉన్నారని, వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టామని, వారిని కూడా త్వరలోనే అరెస్టు చేయడం జరుగు తుందన్నారు. ఇదిలా ఉండగా పట్టుబడిన వారిలో నలుగురు తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా ప్రాంతానికి చెందినవారు గా గుర్తించామన్నారు. ఇరువురు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వారు కాగా, మరో ఇరువురు చింతపల్లి మండలానికి చెందిన వారుగా గుర్తించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మన్యం ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించడంతో పాటు విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన చింతపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినోద్ బాబు, అన్నవరం ఎస్ ఐ వీరబాబు బృందాన్ని చింతపల్లి ఏ. ఎస్ పి. నవ జ్యోతి మిశ్రా అభినందించారు. ఈ కార్య క్రమంలో చింతపల్లి ఎస్ ఐ వి వెంకటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఈజెడ్ రైతుల చిరకాల వాంచ అయిన భూమికి భూమి రిజిస్ట్రేషన్లు జిఓ ఇప్పించిన పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ధన్యవాదాలు

### పాలాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపిన ఎస్ఈజెడ్ రైతులు



)పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం కోనపాపేట ఎస్ఈజెడ్ రైతుల చిరకాల వాంచ అయిన భూమికి భూమి రిజిస్ట్రేషన్లు జిఓ ఇప్పించిన పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు%ం%డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ కు ఎస్ఈజడ్ రైతులు సీనియర్ జనసేన నాయకులు మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపిన ఎస్ఈజెడ్ రైతులు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మరియు డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 900 ల ఎకరాలకు భూమికి భూ రిజిస్ట్రేషన్ కల్పించినందుకు ఇక్కడున్న రైతులు వారి ఆనందాన్ని వ్యక్తపరుస్తూ పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారని అలాగే వారికి మరికొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.అనంతరం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి నాయకుడిని మేము ఎన్నడూ చూడలేదని మా సమస్యలను పరిష్కరించిన పవన్ కళ్యాణ్ను ఎప్పుడు మా నియోజకవర్గం శాశ్వత ఎమ్మెల్యేగా నిలబెట్టుకుంటామని ఆయనకు కృతజ్ఞతలు చూపుకుంటామని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అనంతరం రైతులకు ఏర్పాటు చేసిన విందు భోజనం స్వీకరించి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈజెడ్ రైతులు,జనసేన నాయకులు,జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం ప్రతినిధి/)జిల్లా ప్రజలకు, జిల్లా పోలీసు సిబ్బందికి ఎస్పీ పి జగదీష్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడు పై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలతో కాల్చాలని... పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## మొన్న జరిగిన మోడీ సభకు 70% బోయ వాల్మీకిలే.... కానీ బోయ వాల్మీకి డబుల్ ఇంజన్ సర్కార్ మొండిచేయి



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ కేంద్రంలో బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ళ అంజి నాయుడు అధ్యక్షతన బివిఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ళ అంజి నాయుడు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రచారంలో ప్రస్తుత దేశ ప్రధాని నరేంద్ర మోడీ బోయ వాల్మీకిలను ఎస్టి చేస్తామని ఆరోజు అన్నారు 2014 ఎన్నికల్లో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు అయినా ఎలాంటి స్పందన లేదు ఆరోజు ఇప్పుడు దేశంలో రాష్ట్రంలో ఒకటే సర్కార్ కూటమి ప్రభుత్వం డబల్ ఇంజిన్ సర్కార్ మొన్న కర్నూలు జిల్లాలో జరిగినటువంటి దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ కార్యక్రమం నిర్వహించి ఆ సభకు దాదాపుగా 70% మంది బోయ వాల్మీకి వెళ్లారు బోయ వాల్మీకిల్ ఎస్టీ రిజర్వేషన్ వస్తుందని దేశ ప్రధాని నోట నుండి చెబుతారని కళ్ళు కాయలు కాచేదాక ఎదురు చూసాం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి చెప్పి బోయ వాల్మీకులు ఎన్నో దశాబ్దాల పోరాటానికి ఫలితం వస్తుంది అనుకున్నాం కానీ బోయ వాల్మీకుల్ని పూర్తిగా మోసం చేశారు అనిపిస్తుంది ఈ కూటమి ప్రభుత్వానికి చెబుతున్నా దేశంలో రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్గా దూసుకుపోతున్నారు బోయ వాల్మీకులను ఎస్టీలుగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి ఆ బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తీసుకోవాలి లేనిపక్షంలో బివిఎస్ ఆధ్వర్యంలో బోయ వాల్మీకులు అందర్నీ ఐక్యమత్యం చేసి గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాడుతాం మా ప్రాణాలైనా అర్పిస్తాం బోయ వాల్మీకిల్ని ఎస్టీ సాధించేంతవరకు పోరాడుతూనే ఉంటాం ఈ బోయ వాల్మీకి నాయకులు పాల్గొన్నారు

సంపాదకీయం

# ట్రంప్ అయోమయావస్థ!

## (విశ్లేషణ)

తన పదవీకాలం చివరి దశలో అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ తడబాటుకు లోనయి ఏదేదో మాట్లాడి దేశాన్ని ఇరకాటంలో పెట్టేవారు. అయినా తమ అధ్యక్ష అభ్యర్థిగా డెమాక్రటిక్ పార్టీ ఆయన్నే ఎంచుకోవటం, చివరికి ఆయన పోటీ నుంచి తప్పు కోవటం వంటి పరిణామాలు ఆ పార్టీ ఓటమికి గల పలు కారణాల్లో ఒకటనిఅంటారు. ప్రస్తుత అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధికారం దక్కి ఏడాది కాకుండానే ఆ కోవలో చేరిపోయారు. ఏం మాట్లాడుతున్నారో, ఎందుకు మాట్లాడుతున్నారో అవగాహన లేకుండా తనకు తోచినట్టు మాట్లాడుతున్నారు. రష్యా వద్ద ముడిచమురు కొను గోలు ఆపేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్టు ఆయన గురువారం ప్రకటించారు. దీన్ని నేరుగా ఖండించటానికి మన దేశం మొహమాట పడినట్టుంది. అందుకే ఆ వెంటనే మీడియా సమావేశంలో మాట్లాడిన మన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ట్రంప్ వ్యాఖ్యల్ని ఖండించకుండా అధినేతలిద్దరి మధ్యా ఫోన్ సంభాషణలు జరిగినట్టు సమాచారం లేదని తెలిపి ఊరుకున్నారు. ముడి చమురు విషయంలో మాత్రమే కాదు, వేరే అంశాల్లోనూ ట్రంప్ అయోమయంగా మాట్లాడారు. ఇరాన్, పాకిస్తాన్‌లు రెండూ ఘర్షణలకు దిగినప్పుడు 200 శాతం సుంకాలు విధిస్తానని ఇద్దరినీ హెచ్చరించానని,దాంతో వారు దారికొచ్చి తన ఆదేశాన్ని శిరసావహించారని ఆయన చెప్పుకున్నారు. ఆయన భారత్ బదులు ఇరాన్ అన్నారని అందరికీ అర్థమైంది. అలాంటి వారందరికీట్రంప్ ఇప్పటికే పలుమార్లు చేసిన ఈ మాదిరి ప్రకటనల్ని భారత్ ఖండించిందని కూడా తెలుసు. కానీ తెలియనిది లేదా మరిచిపోతున్నది ట్రంప్ మాత్రమే. అమలులో ఉన్న అంతర్జాతీయ నియమాల ప్రకారం ఒక దేశం నుంచి దిగుమతులు ఆపేయాలని, దానితో సంబంధ బాంధవ్యాలు నెరపరాదని ఆదేశించగల అధికారం భద్రతా మండలికి మాత్రమే ఉంటుంది. కానీ దురదృష్టమేమంటే కొన్ని దశాబ్దాలుగా అమెరికా ఆ అధికారాన్ని కబ్జా చేసి తాను గీసిన బరి దాటకూడదని దబాయిస్తోంది. రష్యా మన దేశానికి చిరకాల మిత్ర దేశం. సైనిక, వాణిజ్య, ఆర్థిక రంగాల్లో ఆ దేశంతో మన అనుబంధం దశాబ్దాల నాటిది. ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక ఆ దేశం నుంచి చమురు కొనుగోలు నిలిపేయాలంటూ బైడెన్ హయాం నుంచే అమెరికా ఒత్తిళ్లు తీసుకురావటం మొదలెట్టింది. తన ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు ఎంతో అవసరమైనఇంధన అవసరాలకు అనుగుణంగా మాత్రమే నిర్ణయం తీసుకుంటామని మన దేశం పలుమార్లు చెప్పింది. అందుకు ఆగ్రహించి గత ఆగస్టులో అప్పటికే విధించిన 25 శాతం సుంకాలకు తోడు ట్రంప్ మరో 25 అదనంగా వడ్డించారు. ఈ ఏడాది తొమ్మిది నెలల్లో మన దేశం రష్యా నుంచి సగటున రోజుకు 17 లక్షల బ్యారెళ్ల ముడి చమురు దిగుమతి చేసుకుంది. ఈ నెల మొదటినుంచి అది మరో లక్ష బ్యారెళ్ల మేర పెరిగింది. నిజానికి ఇందులో ప్రైవేటు సంస్థల వాటా అధికం. అమెరికా ఒత్తిళ్లను మన ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు మొన్న జనవరితో పోలిస్తే చమురు దిగుమతుల్ని తగ్గించాయి. జనవరిలో కోటి బ్యారెళ్లకు పైగా దిగుమతి చేసుకున్న ఆ సంస్థ గత నెల 46 లక్షల బ్యారెళ్లకు కుదించింది. పోనీ రష్యా బదులు వెనిజులా లేదా ఇరాన్ నుంచి అదనపు చమురు కొనుగోలుకు మన దేశం ప్రతిపాదించింది. కానీ దానికి సైతం జవాబు లేదు. కనీసం అమెరికాతో ఉన్న 4,270 కోట్ల డాలర్ల వాణిజ్య లోటు భర్తీ కోసం వంటగ్యాస్ దిగుమతికి ప్రతిపాదించింది. అందుకు కూడా సానుకూల స్పందన లేదు. ప్రస్తుతం అమెరికా నుంచి మన వార్షిక చమురు కొనుగోళ్ల విలువ 1,300 కోట్ల డాలర్లు. భారత్–అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు ప్రారంభం కావటానికి ముందు కొన్ని అంశాలను చక్కదిద్దాలని, ఆ దిశగా కృషి చేస్తున్నామని గత నెలలో విదేశాంగ మంత్రి జైశంకర్ చెప్పారు. కేంద్ర వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ప్రస్తుతం ఆ పని మీదే అమెరికాలో ఉన్నారు. ఆ విషయంలో ఒక అవగాహన ఏర్పడేందుకు అమెరికా తనవంతు ప్రయత్నించాల్సి ఉండగా ట్రంప్ తన అర్థరహిత ప్రకటనలతో సమస్యనుమరింత జటిలం చేస్తున్నారు. ఇది సరికాదు.

# ‘గాజాలో ఇంకా యుద్ధం ముగియలేదు’ : హమాస్‌కు నెతన్యాహు అల్టిమేటం!



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గాజాలో పరిస్థితులపై మరోసారి తీవ్ర హెచ్చరిక చేశారు. హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ఉన్నప్పటికీ.. ఆ సంస్థ పూర్తిగా ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోయే వరకు గాజాలో యుద్ధం ముగియదని ఆయన శనివారం(అక్టోబర్ 18) స్పష్టం చేశారు. ఈ ప్రకటన మధ్యప్రాచ్యంలో నెలకొన్న తాత్కాలిక శాంతిపై తీవ్ర అనుమానాలు రేకెత్తిస్తోంది.

బందీల మృతదేహాల అప్పగింత

ఇజ్రాయెల్ ప్రధాన నెతన్యాహు ప్రకటనకు కొద్ది సమయం ముందు హమాస్ కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా ఇద్దరు బందీల మృతదేహాల అవశేషాలను రెడ్ క్రాస్ బృందానికి అప్పగించింది. రెడ్ క్రాస్ అందుకున్న ఈ అవశేషాలను ఇజ్రాయెల్ సైన్యానికి అప్పగించింది. అవి గుర్తింపు ప్రక్రియ కోసం ఇజ్రాయెల్‌కు తరలించబడ్డాయి. అయితే ఈ బందీల మృతదేహాల సమస్య ఇంకా పరిష్కారం కాకపోవడమే కాల్పుల విరమణ ఒప్పందంలోని మొదటి దశను పూర్తి చేయడంలో ప్రధాన అడ్డంకిగా ఉంది.

యుద్ధం ముగింపుపై నెతన్యాహు షరతులు

కాల్పుల విరమణ ఒప్పందంలోని రెండో దశ అమలు కావాలంటే.. యుద్ధం పూర్తిగా ముగియాలని, దాని కోసం హమాస్ కింది రెండు డిమాండ్లను తప్పక నెరవేర్చాలని నెతన్యాహు డిమాండ్ చేశారు. హమాస్ తన మిలిటరీ శక్తిని పూర్తిగా వదులుకోవాలని.. హమాస్ గాజా స్ట్రిప్‌పై తన సైనిక నియంత్రణను తొలగించుకోవాలని నెతన్యాహు షరతులు విధించారు. ఈ డిమాండ్లను హమాస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రస్తుతం కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ, హమాస్ తిరిగి గాజాపై తమ పట్టును బిగించేందుకు ప్రయత్నాలు చేస్తోందని నివేదికలు తెలుపుతున్నాయి.

అమెరికా నుంచి హమాస్‌కు హెచ్చరిక

ఇదే సమయంలో అమెరికా విదేశాంగ శాఖ సైతం హమాస్‌కు సంబంధించి కీలక ప్రకటన చేసింది. గాజాలోని పౌరులపై హమాస్ దాడులు చేయడానికి ప్రణాళికలు వేస్తున్నట్లు తమకు నమ్మదగిన సమాచారం ఉందని అమెరికా వెల్లడించింది. ఒకవేళ హమాస్ ఈ దాడులను కొనసాగిస్తే, పౌరుల భద్రత, కాల్పుల విరమణ ఒప్పందం చెక్కుచెదరకుండా ఉండటానికి కఠిన చర్యలు తీసుకుంటామని అమెరికా హెచ్చరించింది.

శాంతి స్థాపనలో ట్రంప్ కీలకం:

ఇజ్రాయెల్, హమాస్ మధ్య అక్టోబర్ 8, 2025న కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక పాత్ర పోషించారు. ట్రంప్ తన రెండో పదవీకాలం జనవరి 2025లో ప్రారంభం కాకముందే ఆయన బృందం శాంతి చర్చలను ప్రారంభించింది. ట్రంప్ తరపు దూత స్టీవ్ విట్కాఫ్ మానవతా పరిస్థితులపై అంచనా కోసం గాజాను కూడా సందర్శించారు. ట్రంప్ ముఖ్యంగా 2025 సెప్టెంబర్‌లో ఇజ్రాయెల్ దాడుల తర్వాత, ఇజ్రాయెల్‌పై తెర వెనుక నుంచి ఒత్తిడి తెచ్చారు. చివరికి యుద్ధాన్ని ఆపడానికి ట్రంప్ ‘20-పాయింట్ల శాంతి ప్రణాళిక’ను రూపొందించారు. దీని ఆధారంగా ఇరుపక్షాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. అయితే,నెతన్యాహు తాజా ప్రకటన, నిపుణుల అంచనాల ప్రకారం, ఈ కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిస్థాయి శాంతి ఒప్పందం కాదు, ఇది ఎప్పుడైనా రద్దు కావచ్చనే ఆందోళన మధ్యప్రాచ్యంలో నెలకొంది.

# భారత్ కాదు, ఆ దేశమే గొప్ప: కోట్లలో సంపాదించినా జీరో ట్యాక్స్!



ప్రపంచంలోని చాలా ప్రభుత్వాలు తమ పౌరులకు ఆదాయపు పన్నులో రాయితీలు లేదా మినహాయింపులు ఇస్తుంటాయి. కానీ ఓ యూరోపియన్ దేశం ఏకంగా వ్యక్తిగత ఆదాయపు పన్నును రద్దు చేస్తూ చారిత్రక నిర్ణయం తీసుకుంది.ఆ దేశం మరేదో కాదండోయ్.. పోలాండ్. పోలాండ్ దేశం తన పౌరుల కోసం ఆదాయపు పన్నును రద్దు చేస్తూ చట్టం తీసుకురావడం ద్వారా ఆ దేశాధ్యక్షుడు తన ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చుకున్నారు. ఈ కొత్త చట్టం అమలుతో అక్కడి ప్రజల జేబుల్లో భారీగా డబ్బు మిగలనుంది.

### ఎన్నికల వాగ్దానం నెరవేర్చిన పోలాండ్ అధ్యక్షుడు

పోలాండ్ అధ్యక్షుడు కారోల్ నవ్రోకీ  ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ ఈ నూతన చట్టాన్ని ఆమోదించారు. ఈ సంస్కరణ ద్వారా కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనివ్వడం, వారి కొనుగోలు శక్తిని పెంచడం, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.

పోలాండ్‌లో జీరో పర్సనల్ ఇన్‌కమ్ ట్యాక్స్ :

%పోలాండ్‌లో ‘జీరో పర్సనల్ ఇన్కమ్ ట్యాక్స్’ విధానం కింద ఈ ఆదాయపు పన్ను రద్దు జరిగింది ఈ చట్టం ప్రకారం, కనీసం ఇద్దరు పిల్లలు ఉన్న కుటుంబాలకు వ్యక్తిగత ఆదాయంపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పిల్లల చట్టబద్ధమైన సంరక్షకులకు, పెంపుడు తల్లిదండ్రులకు కూడా వర్తిస్తుంది. గత ఆగస్టులో ప్రవేశపెట్టబడిన ఈ బిల్లు ప్రకారం, ఏడాదికి 140,000 జ్లోటీలు (సుమారు రూ. 33.82 లక్షలు) వరకు సంపాదించే కుటుంబాలు ఇకపై తమ ఆదాయంపై పన్ను చెల్లించనవసరం లేదు.

### ప్రజలకు కలిగే ఆర్థిక ప్రయోజనం

అధ్యక్ష కార్యాలయం అంచనా ప్రకారం, ఈ పన్ను మినహాయింపు ద్వారా సగటు పోలిష్ కుటుంబం నెలకు సుమారు 1000 జ్లోటీలు (దాదాపు రూ. 24 వేలు) ఆదా చేసుకోగలుగుతుంది. ఇది వారి జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచుతుంది. అయితే ఈ చట్టం పూర్తి ప్రయోజనం 2026 పన్ను రిటర్నులలో (2027లో ఫైల్ చేసేటప్పుడు) స్పష్టంగా కనిపిస్తుంది.

### ‘ట్యాక్స్ ఆర్మర్’ పథకంలో భాగం:

ఈ జీరో పర్సనల్ ఇన్కమ్ ట్యాక్స్ విధానం అనేది పోలాండ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘ట్యాక్స్ ఆర్మర్’ అనే పెద్ద ఆర్థిక సంస్కరణ పథకంలో ఒక భాగం. ఈ పథకంలోవ్యాట్ (%వాూ%) ను 23% నుంచి 22% కి తగ్గించడం, క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్‌ను రద్దు చేయడం, పెన్షన్ ఇండెక్సేషన్ కోసం ఒక కోటా విధానాన్ని ప్రవేశపెట్టడం వంటి ఇతర పన్ను సంస్కరణలు కూడా ఉన్నాయి.

### ఎన్నికల వాగ్దానం నెరవేర్పు

కుటుంబాలపై పన్ను భారాన్ని తగ్గించడం, ప్రజల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉండేలా చూడటం, ప్రజలను మరింత కష్టపడి పనిచేయడానికి ప్రోత్సహించడం, ఖర్చులను పెంచడం వంటి పెద్ద ప్రయత్నంలో భాగంగా ఈ పన్ను సంస్కరణ చేయబడింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా, అధ్యక్షుడు నవ్రోకీ జీరో పర్సనల్ ఇన్‌కమ్ ట్యాక్స్ (%ూు%) వాగ్దానం చేశారు. జూన్‌లో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత, ఆయన ఆగస్టు 8న ఈ బిల్లుపై సంతకం చేసి పోలాండ్ పార్లమెంట్‌కు పంపారు.

### లాభం ఎవరికి? నష్టం ఎవరికి?

పన్ను నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ కొత్త చట్టం ద్వారా ధనిక కుటుంబాలకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది. తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలు ఇప్పటికే తక్కువ పన్ను చెల్లిస్తున్నారు కాబట్టి, వారికి నామమాత్రపు ప్రయోజనం మాత్రమే ఉంటుంది. నెలకు 7000 జ్లోటీలు (రూ. 1.69 లక్షలు) సంపాదించే కుటుంబాలకు నెలకు సుమారు 395 జ్లోటీలు (రూ. 9541) ఉపశమనం లభిస్తుంది. అత్యధికంగా నెలకు 12,000 జ్లోటీలు (రూ. 2.90 లక్షలు) సంపాదించే కుటుంబాలు నెలకు 913 జ్లోటీలు (రూ. 22 వేలు) ఆదా చేసుకోగలుగుతారు. అత్యల్ప జాతీయ ఆదాయం ఉన్న కుటుంబాలకు, ఇప్పటికే పన్ను పరిమితి కంటే తక్కువ ఆదాయం ఉన్నవారికి పెద్దగా మార్పు కనిపించదు.

ప్రజల అభిప్రాయం

ఈ నిర్ణయంపై పోలాండ్ ప్రజల అభిప్రాయం అధికంగా సానుకూలంగా ఉంది. సెప్టెంబర్ 11న జరిగిన చర్చల్లో పాల్గొన్న వారిలో 76శాతం మంది ఈ కొత్త చట్టానికి మద్దతు తెలిపారు. కేవలం 16శాతం మంది మాత్రమే దీనిని వ్యతిరేకించారు.

# సహస్ర దీప కాంతుల మధ్య స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి





యాదాద్రి స్వర్ణ గిరి అక్టోబర్ 19 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# : జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి అక్టోబర్ 19( ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్)దీపావళి పండుగను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులందరితో కలిసి, జిల్లా ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, జీవితాల్లో సరికొత్త వెలుగులు చీకట్లు తొలగి, చిరు దివ్వెల వెలుగుల వలె అనునిత్యం సుఖ సంతోషాలు వెలసిల్లాలని వారు ఆకాంక్షించారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

# పంట పొలాల్లో నీటి నిల్వ వాటర్ లా

గింగ్ పై రైతులకు అవగాహన..



దేవరకద్ర,అక్టోబర్ 19 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్:పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థులు యాత్మతాపూర్ గ్రామంలో రైతులతో ఆదివారం సమావేశం నిర్వహించి, పంటల్లో నీటి నిల్వ (వాటర్‌లాగింగ్) పరిస్థితులు కలిగించే ప్రభావాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో రైతులు కూడా సక్రియంగా పాల్గొన్నారు. విద్యార్థులు రైతులకు నీటి నిల్వ వల్ల పంటల పెరుగుదల మరియు దిగుబడిపై వచ్చే ప్రతికూల ప్రభావాలను వివరించారు. ముఖ్యంగా కంది పంటలో వాడిపోవడం (విల్టింగ్) ఎక్కువగా జరిగే అవకాశం ఉందని తెలిపారు.ఈ పరిస్థితుల్లో పంటలను రక్షించడానికి 19-19-19 ఎరువు మరియు ట్రైకోడెర్మా వాడాలని సూచించారు. అలాగే రైతులు పొలాల్లో సరైన నీటి నిష్క్రమణ (డ్రైనేజ్) సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రోత్సహించారు.విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సంరక్షణ మరియు నీటి నిర్వహణపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం అవోపా

# ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక..

పేదింటి పెళ్లి కూతుర్లకు సాయం..



జిల్లాలోని ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని ఆవోప జిల్లా అధ్యక్షులు పాపి శెట్టి మురళీకృష్ణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి వసతి గృహంలో జిల్లా ఆవోపా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అవోపా ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో విద్యార్థులు చదువులో రాణించేందుకు తమ వంతు సాయం అందిస్తామన్నారు. ప్రత్యేక ఉద్యమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి సన్మాన కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో ఉత్తేజాన్ని నింపుతున్నట్లు పేర్కొన్నారు. పేదింటిలో ఉన్న పెళ్లి కూతుర్లకు వివాహ సమయంలో అవోపా ఆధ్వర్యంలో పుస్తె మెట్టెలు, ఇతర సాయం అందించేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదికను నిర్వహించి 108 జంటలను ఏకం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. వివాహ పరిచయ వేదికను డిసెంబర్ 28న జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి మండలంలో ఆవోపా నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అవోపా నిర్వహించే సేవా కార్యక్రమాలకు వెంకటరమణ జ్యువెలర్స్ అధినేత మిర్యాల వేణు , ప్రముఖ వ్యాపారవేత్త చేరుకుపల్లి రాజేశ్వర్, తదితరులు సాయం అందించేందుకు ముందుకు వస్తున్నట్లు సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవోపా మహిళ ఉపాధ్యక్షురాలు సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాధికారి నర్సింలు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా వెంకటేష్, కార్యదర్శి మిర్యాల వేణు, చక్రధర్ గుప్తా, మహబూబ్ నగర్ అవోపా పట్టణ అధ్యక్షులు రాఘవ, దేవరకద్ర అధ్యక్షులు ప్రొద్దుటూరు శ్రీనివాస్ లు, జడ్చర్ల అధ్యక్షులు మురళీకృష్ణ, సంఘం నాయకులు కల్వ కన్నయ్య శెట్టి, శ్రీధర్ శ్రీనివాసులు రవిశంకర్ చంద్రకాంత్ వెంకటేష్ లక్ష్మీనారాయణ శివకుమార్ జిహెచ్ఎం రామలింగం రవి ప్రకాష్ గుప్తా సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకు అండగా

# మజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

వైద్యం కోసం లక్షన్నర ఎల్ఓసి అందజేత



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ నివాసి అయిన మల్లుల చంద్ర శేఖర్కు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చంద్ర శేఖర్కు, మెరుగైన వైద్యం కోసం ఆర్థిక స్థోమత లేకపోవడంతో, ఆయన కుటుంబ సభ్యులు శ్రీశైలం గౌడ్‌ను వారి నివాసం వద్ద కలిసి పరిస్థితిని వివరించారు.వెంటనే స్పందించిన కూన శ్రీశైలం గౌడ్, చంద్ర శేఖర్ వైద్య చికిత్స నిమిత్తం అవసరమైన రూ. లక్షన్నర 1,50,000 రూపాయల విలువైన ఎల్ఓసి ను మంజూరు చేయించారు.అనంతరం లబ్ధిదారుడు చంద్ర శేఖర్, తక్షణమే సాయం అందించినందుకు ముఖ్యమంత్రికి, సంబంధిత మంత్రులకు, మరియు తమకు అండగా నిలిచిన కూన శ్రీశైలం గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, గుబ్బల రమణ, పాటిల్, సతీష్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు

## తుమ్మల చెన్నారావు

# కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల!



అశ్వరావుపేట రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుదమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో మంత్రి తుమ్మల సమీప బంధువు అయినా స్వర్గీయ తుమ్మల చెన్నారావు కుటుంబ సభ్యులను ఈరోజు ఉదయం పరామర్శించారు. చెన్నారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట దమ్మపేట సీనియర్ నాయకులు ఆలపాటి ప్రసాద్ , పైడి వెంకటేశ్వరరావు, అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్,కె.వి తోపాటు సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, విద్యాసంస్థల అధినేత చలసాని సాంబశివరావు, తదితరులు ఉన్నారు.

## దేవరకద్ర కు రైల్వే సబ్ వే మంజూరు..

# ఫలించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కృషి..



:దేవరకద్ర పట్టణంలో ఫ్లైఓవర్ నిర్మించడం వల్ల దేవరకద్ర పట్టణం రెండుగా చీలి, సామాన్య ప్రజలకు రాకపోకలతో పాటు వ్యాపారాలు కుంటుబడడం మరియు రైల్వే గేట్ ఉండడం వల్ల తరచుగా దేవరకద్ర పట్టణ మరియు మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, గెలిచిన వెంటనే సబ్వే నిర్మించాలంటూ దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అనేకసార్లు అధికారులను కలిసి విన్నవించారు, ఇటీవల దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తాజాగా మరోసారి ఈనెల 14 న రైల్వే డిప్యూటీ మేనేజర్ ని కలిసి సమస్య ను మరోసారి కూలంకషంగా వివరించడంతో, సానుకూలంగా స్పందించిన రైల్వే డిప్యూటీ మేనేజర్ రైల్వే సబ్ వే మంజూరు చేశామని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,కి ఫోన్ చేసి తెలియజేశారు.ఈ సందర్భంగా దేవరకద్ర పట్టణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ కి దేవరకద్ర పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలియజేసి, సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మి కాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సయ్యద్ ఫారక్ అలీ, అంజన్ కుమార్ రెడ్డి ఆది హనుమంత్ రెడ్డి, రాంపండు వేణుగోపాల్ రెడ్డి, నర్వ శ్రీనివాస్ రెడ్డి,

# కబ్జాకోరులను ప్రశ్నిస్తున్న సూరన్న పై కేసుల

భూ కబ్జాదారుల్లారా ఖాబర్డర్ నిజాలు బయటికి తీస్తే, ప్రశ్నిస్తే కేసులా

కబ్జాలు చేయలేదు అని నిరూపించె ధైర్యం ఉందా కబ్జాదారుల్లకు సవాల్ విసిరిన జర్నలిస్ట్ సూరన్న

దహెగాం మండలకేంద్రము లోని అంగడి బజారులోని అంబేద్కర్, శివాజీ మహారాజ్

విగ్రహాలావద్ద చర్చకు నేను సిద్ధము మీరు సిద్ధమా? అంటున్న సూరన్న

అమాయక రైతుల భూములు కబ్జాలుచేశారు అని నిరూపిస్తాను అంటున్నా సూరన్న



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానెపల్లి మండలంలోని మారుమూరు ప్రాంతంలో జన్మించిన గంగాపూర్ ప్రాంతంలో పుట్టిన సూరన్న మాట్లాడుతూ నెనూ డిగ్రీలు పీజీ లు, ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు వచ్చిన వదిలి పెట్టి సమాజం కోసం అహిర్నిశాలు ప్రజలకు సేవలు చేస్తున్నారు. కుటుంభ భారం మోస్తూ ఇద్దరు చిన్నపిల్లలు ఉన్న కూడా నిస్వార్థమైన ప్రజా సేవ చేస్తున్నారు. పోలిటిక్స్ పుస్తకాన్ని రచించి ప్రజలను చైతన్యము చేస్తూ, ఓటును ఎలా వినియోగించాలి అని, ఓటును అమ్ముకుంటే మోసపోయి గోసపాడుతమని, ప్రజలను ఉత్తెజా పరుస్తూ, ఎవరికీ అమ్ముడు పోకుండా రాజకీయ నాయకుల అవినీతిని, కబ్జా దారుల అవినీతినీ ప్రశ్నిస్తే వాస్తవవార్తలు, వెలికి తీస్తూ సామాన్య ప్రజలకు న్యాయం చేస్తున్నందున ఇది జిర్ణించూ కోలేని కబ్జా దారులు తప్పుడు, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు.నన్ను విచారకుండా నోటీసు జారీ చేయకుండా, కేసులు ఎట్లా కేసులు నమోదు చేస్తారని పోలీసులపై సూరన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పేదవాళ్లకు అందరికీ కూడా చట్టాలను రాసి ఉన్నారనీ వాస్తవాలను తెలుసుకొని ఏ అధికారులు అయినా కేసులను నమోదు చేయాలి. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎంతమంది జర్నలిస్టులు ప్రశ్నించే వాళ్లపై అక్రమ కేసులను నమోదు చేసి వాళ్ళ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తారు భారత రాజ్యాంగంలో ఉన్న చట్టాల మీద ఏ అధికారులకైన అవగాహన ఉన్నదా అని ప్రశ్నిస్తున్న సూరన్న సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ (4)(1)(బి) సెక్షన్ మీద పోలీసు అధికారులకు అవగాహన ఉన్నదా ప్రశ్నిస్తున్న సూరన్న పోరాటం ఇంకా ముందుకు సాగుతుంది జర్నలిజం, వెనుకకు తగ్గదు. మీ లాంటి మూరు?ల వాళ్లే పేదలు కష్టాలు అనుభవిస్తున్నారని ఏద్దెవా చేశారు. ఇకనైనా మారండి అని భూ కబ్జా దారులను హెచ్చరించారు.దహెగాంమండలంలో అంతుచిక్కని అవినీతి ఉందని, రైతులు ప్రశ్నిస్తే చంపుతా, నని, బెదిరిస్తున్నారని, అమాయకుల భూములుకబ్జా లు చేసిన కబ్జాదారులపై కలెక్టర్,చర్యలు తీసుకోవాలని క్షేత్ర స్థాయిలో వెళ్లి విచారణ జరిపాలని పేద అమాయకులైన రైతులకు న్యాయం చేయాలని వేడుకొంటున్నారు



## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక..

శనివారం సంగారెడ్డిలో జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో దేవరకద్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి జి. వికాస్ (9వ తరగతి) జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థికి, ప్రోత్సాహం అందించిన వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రధానాచార్యులు డి.శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జీవో కాపీలు దగ్ధం!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట పట్టణంలో ఏఐ కె ఎస్ తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొక్కిరపాటి పుల్లయ్య ఆధ్వర్యంలో ఆయిల్ పెడ్ సంస్థ జారీ చేసిన జీవో కాపీలను అన్నవరపు సత్యనారాయణ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ కేఎస్ తెలంగాణ





రాష్ట్ర కమిటీ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు సంఘం కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ పామాయిల్ పంటకు చెందిన ఆయిల్ ఫీడ్ సంస్థ రైతులను, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఎవరైనా పామాయిల్ ఫ్యాక్టరీ లోకి రావాలన్నా, పామాయిల్ నర్సరీలోకి వెళ్లాలన్నా పర్మిషన్ తీసుకోవాలి లేకపోతే రావడానికి వీలు లేదని ఒక అక్రమమైన జీవో ని ఆయిల్ పెడ్ సంస్థ విడుదల చేసింది. అట్టి జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని అందుకు నిరసనగా జీవో కాఫీలను దగ్ధం చేశారు. బ్రిటిష్ కాలం నాటి అక్రమమైన చట్టాలను తీసుకొచ్చి రైతులను, విలేకరులను, ఇతర వ్యక్తులను పామాయిల్ ఫ్యాక్టరీ లోకి గాని పామాయిల్ నర్సరీ లోకి గానీ రానివ్వని జీవో తీసుకురావడం చాలా దుర్మార్గమైనటువంటి చర్య అని కొక్కెరపాటి పుల్లయ్య విమర్శించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు సంఘం కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ జీవోలు విడుదల చేయడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బాధ్యత వహించాలని, జీవో ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పామాయిల్ ఫ్యాక్టరీలో జరిగే అవినీతి కుంభకోణాలు బయటకు వస్తాయనే భయం పట్టుకుంద ని, పామాయిల్ నర్సరీలో నకిలీ మొక్కలు పెంచి రైతులకు ఇచ్చి మోసగించి కుంభకోణం నిర్వహించారు. ఇటువంటి కుంభకోణాలు బయటకు వస్తాయనే అక్కసుతోనే ఆయిల్ పెడ్ సంస్థ, రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి ఇటువంటి జీవోలను విడుదల చేశారని వెంటనే ఈ జీవోలను ఉపసంహరించుకోవాలని అన్నారు. దమ్మపేట మండలంలో అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ, అశ్వరావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలు ఒక్కొక్క సంవత్సరానికి 80 వేల మెట్రిక్ టన్నులు క్రూడ్ పామ్ఆయిల్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ ప్రాంతంలో పామాయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పామాయిల్ రైతు సంఘం తరఫున రైతులు తరఫున పెద్ద ఉద్యమం చేస్తామని ఈ ప్రాంతంలో 80 శాతం పామాయిల్ పంట ఉత్పత్తి అవుతున్నది ఈ ప్రాంతంలోనేనని రిఫైనరీ ఫ్యాక్టరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, రావుల శోభనబాబు, కోలికిపోగు శ్రీనివాసరావు, ఏంట్రతి సత్యనారాయణ, మాణికుల పాపారావు, ఆబోతు చెన్నకేశవులు, మురహరి రఘు, దాట్ల అశోక్, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భవ్యశ్రీ లక్ష్మికి ఘన సత్కారం!

స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన డి.ఏ.వి స్కూల్ 9వ తరగతి విద్యార్థిని భవ్యశ్రీ లక్ష్మిని మాజీ ఎమ్మెల్యే



మెచ్చా నాగేశ్వరరావు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ,"భవ్యశ్రీ చిన్న వయసులోనే జాతీయ స్థాయికి చేరడం గర్వకారణం. ఆమె ప్రతిభ అశ్వారావుపేటకు ప్రత్యేక గౌరవం తీసుకువచ్చిందిఅని రానున్న నెలలో డిల్లీలో జరగబోయే జాతీయ చెస్ టోర్నమెంట్లో కూడా విజయాన్ని సాధించి మన అశ్వరావుపేట నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని మనసారా కోరుకుంటున్నాను. నా సపోర్టు ఎప్పుడూ భవ్యశ్రీకి ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.



## ఇందిరా మహిళా శక్తి క్రాకర్స్



## దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ!

అశ్వరావుపేట ఆర్సి :డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసినటువంటి రుణాలతో అశ్వారావుపేట మున్సిపాలిటీలోని స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి



చెందాలి అనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన దీపావళి క్రాకర్స్ షాప్ ను ఎమ్మెల్యే జారే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని ప్రభుత్వం నిర్దేశించినటువంటి రుణాలను సక్రమంగా వినియోగించుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మండల నాయకులు జూపల్లి ప్రమోద్, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రహదారులపై పంట ధాన్యం ఆరబెట్టకండి ప్రమాదాలు నివారించండి.

వీణవంక ఎస్ ఐ. ఆవుల తిరుపతి.





వీణవంక: :వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కొన్ని గ్రామాల్లో రైతులు తమ వరి పంటను రహదారులపై ఆరబెట్టడం గమనించబడింది. రైతుల కష్టాన్ని, వారి శ్రమను గౌరవిస్తూ ం "రైతు సోదరులు దేశానికి అన్నదాతలు". కానీ రహదారులపై ధాన్యాన్ని ఆర బెట్టడం వలన వాహనదారులు జారిపడడం, ప్రమాదాలు జరగడం వంటి ఘటనలు చోటుచేసు కుంటున్నాయి. ఈ ప్రమాదాల్లో బాధితులు కూడా మన రైతు కుటుంబాల సభ్యులే అవుతు న్నారు. రహదారులు ప్రజా వినియోగానికి చెందినవని, వాటిపై వస్తువులు లేదా పంట ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే, అది భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్-2023) సెక్షన్ 281, 285, 106(1),125(ఏ) ప్రకారం శిక్షార్హం. అందువల్ల ప్రజలందరూ, ముఖ్యంగా రైతు సోదరులు, తమ పంటలను రహదారులపై కాకుండా గ్రామాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలలో ఆర బెట్టాలని విజ్ఞప్తి. ప్రజల ప్రాణ భద్రత మన అందరి బాధ్యత, రహదారులను ప్రమాదరహితంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అందరూ సహకరించాలని కోరినారు.సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, వీణవంక పోలీస్ స్టేషన్

## ఐద్వా సత్తుపల్లి డివిజన్ మహాసభను జయప్రదం చేయండి..

ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి!



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ ఈనెల 27న సత్తుపల్లి పట్టణంలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రావి వీర వెంకయ్య భవనంలో మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల సమాన హక్కుల కోసం, విద్య, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధానికి ఐపిసి 498 ఎ సెక్షన్, కేంద్ర,రాష్ట్ర మహిళా కమిషన్లు, ద్రోహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల 50% రిజర్వేషన్లు తదితరాల కోసం మహిళా సంఘం ఆధ్వర్యంలో మహత్తరమైన పోరాటాలు చేసి హక్కులు సాధించుకుందన్నారు చీప్ లిక్కర్ ప్రవేశపెట్టడానికి వ్యతిరేకిస్తూ పోరాడి, దానిని నిలువరించడంతోపాటు, లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పని వారిని సంఘటితపరిచి స్నేహ ఇంటి పని వాళ్ళ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి, కనీస వేతన చట్టం సాధించిందన్నారు. పని హక్కు, ఆహార భద్రత, మద్యం, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం తదితర అంశాలపై వేలాదిమంది మహిళలను కూడగట్టి హక్కులను సాధించుకుందన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అభద్రత, నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ, పురుష నిష్పత్తి, విద్య – వైద్యం ప్రజలందరికీ అందుబాటులో లేకపోవడం, పెరుగుతున్న నిత్యవసరాల ధరలు, వారిని సమస్యల సుడిగుండంలోకి నెట్టివేస్తున్నాయి అన్నారు. మహిళలను మళ్లీ నాలుగు గోడలకు పరిమితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తిరోగమన విధానాలు ముందుకు చేస్తున్నాయి. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పదేళ్ల కాలంలో మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందన్నారు. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు, హింస సమాజాన్ని సవాల్ చేస్తున్నాయన్నారు. మేజర్ లైన యువతి యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును కాలుస్తూ , కుల దురహంకర హత్యలు పెరుగుతున్నాయి అన్నారు. పేదల నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్నాయన్నారు. లక్షల సంఖ్యలో ఉన్న డ్వాక్రా మహిళల సమస్యలు నిత్య నూతనంగా ఉన్నాయన్నారు. సమాజంలో స్త్రీలు, బాలికల పైన హింస, అత్యాచారాలు ఆగాలంటే, కఠినమైన చట్టాలతో పాటు, సామాజిక వ్యవస్థలు మార్పు రావాలన్నారు. నయా ఉదారవాదం పెంచి పోషిస్తున్న వినిమయ సంస్కృతిపై యుద్ధం చేయాలన్నారు. శీలం కరుణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సత్తుపల్లి, పెనుబల్లి, సత్తుపల్లి టౌన్, తల్లాడ మండల అధ్యక్ష కార్యదర్శులు జాజిరి జ్యోతి, మిట్టపల్లి నాగమణి, చెరుకు కుమారి, లలిత, లక్ష్మి కుమారి, పాకలపాటి ఝాన్సీ, బండి సత్యవతి, రజిని, పుష్పవల్లి, ప్రభావతి, రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నం రైల్వే గేట్ తో ప్రయాణికుల ఇక్కట్లు.





జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజక వర్గం. ఇబ్రహింపట్నం మండలం అమ్మక్కపేట్ నుండి మెట్ పల్లి వెళ్ళే ప్రధాన రహదారి లో రైల్వే గేట్ తో ఇబ్రహింపట్నం మండల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గూడ్స్ రైలు రాకపోకలు పెరిగిపోవటం తో గేట్లు మూసివేయడం వల్ల ప్రయాణికులు త్రీవ్ర ఆసౌకర్యం నికి గురై తున్నారు. అరగంట పైనే వేచి ఉండాల్సి వస్తుంది. ఎవరికైనా ఎమర్జెన్సీ ఉంటే అంతే సంగతి అని ప్రయాణికులు వాపోయారు రైల్వే వంతన నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## దీపావళి వెలుగులు నింపాలి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ!



:అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా హరితదీపావళి జరుపుకోవాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు.

## గుండె పోటుతో మృతి చెందిన మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

రాష్ట్ర అధ్యక్షుడు తొడెటి బాబు



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం. )కోరుట్ల టౌన్ఈమధ్యనే గుండె పోటుతో మృతి చెందిన మెకానిక్ సిరికొండ బాలరాజు కుటుంబానికి కోరుట్ల మెకానిక్ సంఘం, తెలంగాణ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ పక్షాన డెభై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఆల్ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తొడేటి బాబు మాట్లాడుతూ మెకానిక్ ల కష్టాలు నిరంతరం ఆయిల్ గ్రీస్ పెట్రోల్ పొగ వలన అనారోగ్యం పాలై అనేక మంది మెకానిక్ లు అర్థాంతరంగా చనిపోతున్నారని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.తమ వెల్ఫేర్ సొసైటీ నుండి ఎంత చేసిన తక్కువే అని అందరం కలిసి డెభై వేల రూపాయలు బాలరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మెకానిక్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని, చనిపోయిన మెకానిక్ కుటుంబానికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, పిల్లల చదువులు లకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని బాబు కోరారు.ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాసం రాంప్రసాద్, కోరుట్ల గౌరవ అధ్యక్షుడు అడేపు శంకర్,పొలాస నరేష్, రాష్ట్ర కార్యదర్శి ఎం డి ముజమ్మిల్, సాబిర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కటుకం గోవర్ధన్, అల్లే రమేష్,వడ్లకొండ రమేష్,మండలోజి అంజయ్య, ఆర్మూర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి వెలుగులు నింపాలి ఎమ్మెల్యే మట్ట రాగమయి!



సత్తుపల్లి ఆర్సి / సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే రాగమయి ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆమె సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా హరితదీపావళి జరుపుకోవాలని ఎమ్మెల్యే రాగమయి పిలుపునిచ్చారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఐదు కింటాల పత్తి దగ్నం

నర్వ మండల్// నర్వ మండలంలోని లక్కీర్ దొడ్డి నరసింహ వరండాలో నిలువ ఉంచిన పత్తి షార్ట్





సర్క్యూట్ తో దాదాపు ఐదు కింటలపత్తి దగ్నమైందని లక్కీ దొడ్డి నరసింహ తెలియజేశారు ఐదు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పండించగా వెరీ పత్తిని తెచ్చి తన ఇంటి వరండాలో వేయగా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఎవరు లేని సమయాన పత్తి దగ్నమైనట్టు లక్కీ దొడ్డి నరసింహులు తెలియజేశారు. కష్టపడి పండించిన పంట దగ్నం కావడంతో కన్నీరు మున్నీరుతా వేలబో తున్నాడు వడ్డీ రైతులతో అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి లాస్ట్ కు నోటికాడి బుక్క చేతి కందకుండా పోవడంతో నరసింహులు మనో ఆవేదనకు గురయ్యారు అప్పులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నాను ప్రభుత్వంఆదుకోవాలని ఆవేదన వ్యక్తపరుస్తున్నాడు

## శ్రీశైలం నిర్వాసితుల అత్యవసర సమావేశం పెబ్బేరు కేంద్రంగా చర్చలు

మంత్రుల దృష్టికి సమస్యలు

తీసుకెళ్లాలని మండల లీడర్లకు నిర్వాసితుల విజ్ఞప్తి



చిన్నంబావి, ఉమ్మడి జిల్లాల శ్రీశైలం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి పెబ్బేరు వద్ద ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ కార్యాలయంలో నందు అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మూడు జిల్లాల నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీశైలం నిర్వాసితులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డి గత మూడు నెలల క్రిందట జటప్రోల్ బహిరంగ సభలో ఇచ్చిన హామీపై ప్రభుత్వం వెంటనే అములు చేపట్టాలని కోరారు. “గత మూడున్నర దశాబ్దాలుగా అమలు కాని జీఓ.98 ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలి. అర్హత మేరకు ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలి. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి” నిర్వాసితులు వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిర్వాసితులు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కలిసి, మూడు జిల్లాల కలెక్టర్లతో నిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపీ మల్లు రవిలను నిర్వాసితులను ముఖ్యమంత్రిని కల్పించేలా ప్రయత్నాలు చేయాలని కోరారు. చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్పందిస్తూ, “నిర్వాసితుల సమస్యలు చాలా కాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని .మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ అంశంపై సానుకూలంగా ఉన్నారు. త్వరలోనే ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాం” అని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో డాగో జీరావు, ఎస్. శ్రీనివాసులు, గోవిందు, వెంకటంపల్లి నరసింహ, చెల్లెపాడు శ్రీనివాసులు తదితర నిర్వాసితులు, స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు. నిర్వాసితుల దీర్ఘకాలిక సమస్యలకు త్వరిత పరిష్కారం లభించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.సమావేశంలో నిర్వాసితుల భవిష్యత్ కార్యచరణపై చర్చించి, మంత్రులను ఎలా కలవాలన్న దానిపై నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మూడు తాలూకాల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.కొల్లాపూర్ తాలూకా నుండి: మంచాలకట్ట. బాలయ్య, బెక్కెం కాంతయ్య, పెద్ద మారూర్ యస్. శ్రీనివాసులు, కొప్పునూర్ కాశన్న, జటప్రోల్ షబ్బీర్, చెల్లెపాడు చిన్న నరసింహ.వనపర్తి తాలూకా నుండి: గుమ్మడం పురుషోత్తం, గుమ్మడం మహేష్, యాపర్ల దామోదర్,అల్లంపూర్ తాలూకా నుండి కూడవెల్లి ఎం కృష్ణ బైరంపల్లి శ్రీనివాసులు గుందిమల్ల నుండి ఆనంద్ క్యాతూర్ నుండి రామకృష్ణ మారు మునగాల డాక్టర్ రఫిక్ అనిల్ కుమార్ పల్లెపాడు ఈ సమావేశానికి నిర్వాసితులు మూడు జిల్లాల నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వ్యతిరేక దిశలో వాహనాలు నడపరాదు.

- పట్టణ ఎస్ఐ రాజశేఖర్.
- ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను సీజ్.
- లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారికి జరిమానాలు.



మంచిర్యాల జిల్లా మందమరి మండలం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనిజాతీయ రహదారి మీద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టెందుకు రామకృష్ణాపూర్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టినారు, జాతీయరహదారి వాహనాలను రాంగ్ రూట్ (వ్యతిరేక దిశలో) నడుపుతూ, సవ్యమైన దిశలో వెళ్తున్నటువంటి ఇతర వాహనదారులను ప్రమాదాల బారినపడేలా వాహనాలు నడుపుతున్న కొంతమంది ద్విచక్ర వాహనదారులను, వాహనాలను, ఆటోను పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకోని వచ్చి జరిమానాలతో పాటుగా ధ్రువీకరణ పత్రాలు లేనివాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్టుగా ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.రోడ్డు ప్రమాదాల వలన చాలా మంది వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు , రోడ్డు నియమాలు పాటించకుండా రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే అలాంటి వారందరికీ మీద కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరించారు.

## బోనకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా నాగటి బాబు ఎన్నిక....



బోనకల్,ధి):బోనకల్ మండలంలో నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. బోనకల్, మధిర, వైరా ఆటో యూనియన్ సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడిగా పెద్ద బీరెల్లి గ్రామానికి చెందిన నాగటి బాబు, ఉపాధ్యక్షులుగా ఎస్కే సైదా, కార్యదర్శిగా పి. గౌస్ లను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాగటి బాబు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం



జగిత్యాల జిల్లా ప్రతినిధి: ధర్మపురి పట్టణంలోని 1998-99 ఎస్ఎస్సి మిత్ర బృందం సభ్యులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన 98-99 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులందరూ పాల్గొని తమ బాల్యపు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలాగే ఇప్పటికే పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన మిత్రబృందం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా మిత్రబృందం అధ్యక్షుడిగా తాళ్లపల్లి సురేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు బుక శ్రీనివాస్, షబ్బీర్,ప్రధాన కార్యదర్శి సంగెం సురేష్,కోశాధికారి సాధు సంతోష్,సలహాదారులు గంగాధరి మహేష్,చల్ల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమం లో వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరి కిరణ్ కుమార్, గౌరవాధ్యక్షులు మ్యాన పవన్ కుమార్, మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు

## సుమన్ టీవీ బిల్డర్స్ అవార్డ్స్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




యాదాద్రి భువనగిరి సుమన్ టీవీ బిల్డర్స్ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హైదరాబాద్ హైటెక్ సిటీ నోవేటెల్ లో సుమన్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన బిల్డర్స్ అవార్డ్స్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు బిల్డర్స్ కంపెనీలకు బీర్ల అయిలయ్య అవార్డ్స్ అందజేశారు.

## రాజపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సురేష్ కుమారుడికి ఆర్థిక సహాయం చేసిన కేతపాగ విజయ్ కుమార్



వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం, పెద్దమారూర్ గ్రామానికి చెందిన కేతపాగ సురేష్ కుమారుడు ప్రస్తుతం హైదరాబాద్ నీలోఫర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కె వి కె మేనేజింగ్ డైరెక్టర్ కేతపాగ విజయ్ కుమార్ ,మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, వైద్య చికిత్స కోసం రూ. 5000/- ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, బంధుమిత్రులు విజయ్ కుమార్ సానుభూతి భావాన్ని అభినందిస్తూ “అవసర సమయంలో చేసిన ఈ సహాయం నిజంగా ఎంతో మానవీయంగా ఉంది” అని ప్రశంసించారు.వైద్య సహాయం అందించినందుకు సురేష్ కుటుంబం విజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యపై రాజీ లేదు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం....

బోనకల్ లో యంగ్ ఇండియా

స్కూల్ నిర్మాణ పనులు పరిశీలన...ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క...



బోనకల్,:మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించిన ఉపముఖ్యమంత్రి. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్



కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలన చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు

# బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెట్టిన అక్రమ బాణసంచా షాపు...

బాణసంచా షాపు పర్మిషన్ ఒకచోట -పెట్టింది ప్రభుత్వ కాలేజీ స్థలంలో...

ఫోటోలు తీసిన జర్నలిస్టులపై షాపు యజమాని మోర్ల వంశీకృష్ణ వీరంగం..

నా ఇష్టం నేను ఎక్కడైనా పెడతా ఏం చేసుకుంటారో చేసుకోండి..

నడిరోడ్డుపై వంశీకృష్ణ జర్నలిస్టులపై వీరంగం..

నేను చదివా, నాకు అన్నీ తెలుసు అంటూ...

సైకో లాగా వీరంగం వేసిన వంశీకృష్ణ..



బోనకల్ బాణసంచా షాపు కోసం పర్మిషన్ ఒకచోట తీసుకొని అందుకు విరుద్ధంగా బోనకల్ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో బాణసంచా షాపు ఆదివారం ఉదయం వెలిసింది. దీంతో జర్నలిస్టులు బాణసంచా షాపు ఫోటోలు తీసుకొని వెళ్లారు. సుమారు పావుగంట తర్వాత ఆ షాపు నాది అంటూ బోనకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, నేను లా చదివా అంటూ జర్నలిస్టుల వద్దకు వెళ్లి నడిరోడ్డుపై మోర్ల వంశీకృష్ణ వీరంగం సృష్టించిన సంఘటన మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయము వద్ద ఆదివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి..బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఓ బాణసంచా షాపు ఆదివారం వెలిసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ కార్యాలయం అధికారులు అనుమతి ఇచ్చిన చోటే బాణసంచా షాపు నిబంధనల ప్రకారం పెట్టుకోవాలి. కానీ బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఓ బానిసంచాయ షాపు ఆదివారం ఉదయం వెలిసింది. దీంతో జర్నలిస్టులు ఫోటోలు తీసుకొని వెళ్లారు. పావుగంట తర్వాత ఆ షాపు నాదేనని ఫోటోలు ఎందుకు తీసావ్ అంటూ ఫోటోలు వెంటనే డిలీట్ చేయాలంటూ లేకపోతే నీ అంతు చూస్తానంటూ జర్నలిస్టులపై మోర్ల వశీకృష్ణ వీరంగం వేశాడు. బాణసంచా షాపు నిబంధన ప్రకారం ప్రభుత్వ స్థలంలో ఉండకూడదని అందువలనే తాము ఫోటోలు తీశామని జర్నలిస్టులు చెబుతున్న వినిపించుకోకుండా నా ఇష్టం వచ్చిన చోట పెట్టుకుంటా మీరు ఎవరూ ఫోటోలు తీయటానికి అంటూ దౌర్జన్యానికి దిగాడు. నేనెవరో తెలుసా అంటూ జర్నలిస్టులపై వంశీకృష్ణ వీరంగం వేయటంతో అక్కడే ఉన్న కొంతమంది ఆశ్చర్యానికి గురయ్యారు. అది ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలం కాదు, అది కాలేజీ స్థలం అని చూపించు అంటూ వీరంగం వేశాడు. నేను లా చదివా, నేను కోర్టులోనే తేల్చుకుంటా అంటూ వంశీకృష్ణ సైకో లా ప్రవర్తించాడు. అక్కడే ఉన్న కొంతమంది ఏమి జరుగుతుందోనని ఆందోళనకు గురయ్యారు. నేను అందరికీ డబ్బులు ఇచ్చానని,ఇక్కడే షాపు ఉంచుతానని నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అటూ అసభ్య పదజాలంతో దూషణలకు దిగాడు. అధికార పార్టీ చెందిన వ్యక్తి అని అహంకారంతోనే వృత్తి నిర్వహణలో భాగంగా ఫోటోలు తీసుకొని వెళ్ళిపోయినా జర్నలిస్టులపై ఆ తర్వాత జర్నలిస్టుల వద్దకు వెళ్లి వంశీకృష్ణ వీరంగం సృష్టించడం మండల కేంద్రంలో చర్చనీయాంసముగా మారింది. బోనకల్ - ఖమ్మం ప్రధాన రహదారిని ఆనుకొని నిత్యం వేలాదిమంది ప్రయాణికులు వెళ్లే మార్గంలో అత్యంత ప్రమాదకరంగా బాణసంచా షాపు పెట్టి వంశీకృష్ణ వీరంగం సృష్టించడం పట్ల ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండిస్తున్నారు. నిత్యం ప్రయాణికులు, ప్రజలతో రద్దీగా ఉండే నడిరోడ్డు పక్కన అక్రమంగా అనుమతులు లేకుండా బాణసంచా షాపు పెట్టడమే కాక ఫోటోలు తీసిన జర్నలిస్టులను బెదిరిస్తూ దౌర్జన్యానికి పాల్పడటం ఆందోళనకారంగా మారింది. కేవలం అధికార పార్టీ అని అహంకారంతోనే వంశీకృష్ణ నడిరోడ్డుపై జర్నలిస్టులపై వీరంగం సృష్టించాడని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు మార్గంలో ప్రమాదకరమైన బాణాసంచా షాపు పెట్టి విలేకరులపై వీరంగానికి పాల్పడిన వంశీకృష్ణ తీరుపై మండల జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తున్నారు.కాలేజీ స్థలంలో బాణసంచా షాప్ కి అనుమతి ఇవ్వలేదు: పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి:మోర్ల వంశీకృష్ణకు స్థానిక సాయిబాబా గుడి ఎదురుగా గల వెంచర్ల లో అనుమతి ఇచ్చామని, బోనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో అనుమతి ఇవ్వలేదని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి తెలిపారు.

అనుమతి లేకుండా ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలంలో పెట్టిన షాపుని అక్కడ నుంచి తొలగిస్తామని తెలిపారు. అదేవిధంగా అనుమతి తీసుకొన్న స్థలంలోనే బాణసంచా షాపు పెట్టుకోవాలని షాప్ యజమానులకు ఆమె సూచించారు. అనుమతులు లేని చోట నుంచి షాపులను తరలిస్తామని తెలిపారు.

## వర్షాలతో పత్తి పంటకు తీరని నష్టం ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మాదినేని....

బోనకల్ లో పత్తి చేను పరిశీలిస్తున్న మాదినేని....



బోనకల్,)ఈ సంవత్సరం అధిక వర్షాల వలన పత్తి సాగుచేసిన రైతులకు దిగుబడి సరిగా రాకపోవడం వలన, పండిన కొద్ది పంటకు ప్రభుత్వం సరైన ధర ప్రకటించకపోవడం వలన ఈ సంవత్సరం పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మాదినేని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.బోనకల్ లో రావినూతల గ్రామానికి చెందిన దుద్దుకూరి మోహన్ రావు పత్తి చేనును ఆయన ఆదివారం సిపిఎం బృందంతో కలసి పరిశీలించారు. మోహన్ రావు అనే రైతు నాలుగు ఎకరాల భూమిని ఎకరానికి 20000 కౌలు చెల్లించి, ఎకరానికి 50వేల రూపాయలు ఖర్చు చేసి పత్తి సాగు చేశాడని తీవ్ర వర్షాభావాల వలన ఎకరానికి నాలుగు క్వింటాలు మాత్రమే దిగుబడి రావటం వలన రైతు తీవ్రంగా నష్టపోయాడని ఇది ఒక్క మోహన్ రావు అనే రైతుకి జరిగిన నష్టం కాదని ఖమ్మం జిల్లా పత్తి రైతులందరి పరిస్థితి ఇలాగే ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ రైతు సంఘం కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, తెల్లాకుల శ్రీనివాసరావు, దొండపాటి సత్యనారాయణ, కూచిపూడి మురళి, గుగులోతు పంతు నాయక్, గుగులోతు నరేష్, కుక్కల కోటేశ్వరరావు, ఉప్పర శ్రీను, బత్తినేని రాంబాబు, కొమ్మినేని పురుషోత్తం, చేపూరి వెంకటేశ్వర్లు, బూర్గుల అప్పాచారి, వై కృష్ణ, రైతు దుద్దుకూరి మోహన్ రావు పాల్గొన్నారు.

# హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

“క్యాబినెట్‌లో జరిగిన ప్రతి అంశాన్ని సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతా”

వచ్చే శనివారం నేను గుడికి వస్తా? లేదా మీరే డేట్ టైమ్ చెప్పండి

మాజీ మంత్రి హరీష్ రావుకు సవాలు/ ఛాలెంజ్ విసిరిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి



కరీంనగర్ జిల్లా ,:రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు.“సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి ఆలయానికి రానున్న శనివారం వస్తా. నా తల్లిదండ్రులపై ప్రమాణం చేసి, క్యాబినెట్‌లో జరిగిన ప్రతి అంశాన్ని స్వామి సాక్షిగా చెబుతా,” అని మంత్రి అడ్లూరి మాజీ మంత్రి హరీష్ రావ్ కు సవాలు విసిరారు.“డేట్, టైమ్ నేనే చెబుతున్నా ం సిద్ధమా హరీష్ రావు? లేక నువ్వే చెబితే నేనే వస్తా,” అంటూ సూటిగా ప్రశ్నించారు.“క్యాబినెట్‌పై అవహేళన చేయడం తగదు”రాష్ట్ర క్యాబినెట్‌లో ప్రజా సంక్షేమం, విద్య, బీసీ రిజర్వేషన్లు, దళిత సంక్షేమం వంటి అంశాలపై లోతుగా చర్చ జరిగిందని మంత్రి తెలిపారు.“దళిత, బీసీ, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చే క్యాబినెట్ ఇది. అలాంటి క్యాబినెట్‌పై ‘దండుపాళ్యం’ అని అవహేళన చేయడం అన్యాయం,” అన్నారు.“నీతి, ధర్మం, న్యాయం ఉంటే నా సవాల్ స్వీకరించు. తెలంగాణ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి తప్పుదారి పట్టించడం ఎక్కడివి?” అని అడ్లూరి ప్రశ్నించారు.“ముందు కవిత వ్యాఖ్యలపై సమాధానం చెప్పు”“నీ కుటుంబ సభ్యురాలు కవిత అక్క చేసిన వ్యాఖ్యలపై ముందు సమాధానం చెప్పు. గత 10 ఏళ్ల పాలనలో జరిగిన పాపాలు, మోసాల గురించి చెప్పింది.నేరెళ్ల ఘటనపై కవిత చేసిన ఆరోపణలకు కూడా జవాబు చెప్పు,” అని అడ్లూరి నిలదీశారు.“కాళేశ్వరం అవినీతి లెక్క తేల్చండి”“కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎలా కూలింది? కోట్ల రూపాయల అవినీతికి బాధ్యులు ఎవరు? ముందు దానికి సమాధానం చెప్పండి.మీ హయాంలో రాష్ట్ర ఖజానా దోచుకోవడం, దాచుకోవడమే జరిగింది,” అని మంత్రి మండిపడ్డారు.“2004 ముందు నీ ఆస్తులు ఎంత ఉండేవి? 2023 నాటికి ఎలాగో తెలియని రీతిలో ఆస్తులు కోట్లకు మించి అమాంతంగా పెరిగాయి. రబ్బరు చెప్పులు వేసుకున్న హరీష్ రావు కోట్ల ఆస్తులు సంపాదించారని పత్రికలే రాశాయి,” అని వ్యాఖ్యానించారు.“దళిత–బీసీ వర్గాల ఎదుగుదల మీకు ఇష్టం లేదు”దళితులు, బీసీలు క్యాబినెట్‌లో ఉండటం హరీష్ రావుకు తట్టుకోవడం లేదు.గతంలో ఉప ముఖ్యమంత్రి రాజయ్య, మంత్రి కొప్పుల ఈశ్వర్‌లను కూడా మీరు అవమానించారు,” అని అడ్లూరి వ్యాఖ్యానించారు.“కానీ ఈరోజు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం దళితులకు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యమంత్రి స్వయంగా నన్ను పక్కన కూర్చోబెట్టుకుని నా శాఖ సమస్యలను పరిష్కరిస్తున్నారు. అని మంత్రి వివరించారు.“ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్లపై మా చిత్తశుద్ధి”“ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం పై మా చిత్తశుద్ధిని ప్రశ్నించడం తగదు.ఆ తీర్మానాల సమయంలో కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదు?” అని అడ్లూరి ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో డప్పు కొట్టింది, గజ్జె కట్టింది మేమే. దళిత, బీసీ వర్గాలు అంటే కేసీఆర్‌కు గిట్టవు.గత పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ కార్యకర్తలే బీజేపీకి ఓటు వేయమన్నారు ం ఇది నిజం కాదా?” అని హరీష్ రావు ను ప్రశ్నించారుబీజేపీతో కుమ్మక్కాయింది మీరు ం మేము కాదు,మేము కాంగ్రెస్ పార్టీ సభ్యులం ం ఇది సెక్యులర్ పార్టీ. మత రాజకీయాలతో మాకు సంబంధం లేదు.కానీ బీజేపీతో కుమ్మక్కైనవారు మీరే,” అని మంత్రి స్పష్టం చేశారు.కరీంనగర్ నీళ్లను సిద్ధిపేటకు మళ్లించడం తగదు.మా కరీంనగర్ జిల్లాకు చెందిన నీటిని సిద్ధిపేటకు మళ్లించడం ఏ న్యాయం? ఇది సరికాదు.హరీష్ రావు, మీ నోరు అదుపులో పెట్టుకోండి. ప్రజా ప్రతినిధిగా మాట్లాడే బాధ్యత గుర్తుంచుకోండి,” అని అడ్లూరి హెచ్చరించారు.ప్రజా హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం.ప్రభుత్వానికి ఇంకా మూడేళ్లు సమయం ఉంది. ఆ సమయానికల్లా ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతాం.ఇప్పటికే నిరుద్యోగులకు గ్రూప్–1, గ్రూప్–2 నియామకాలు పూర్తి చేసి నియామక పత్రాలు ఇచ్చాం.పేద ప్రజల ఇల్లు సహకారం చేసే దిశగా ఇందిరామ్మ ఇళ్ళను కట్టిస్తున్నాం. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును, అలాగే మహాలక్ష్మి లో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను నెరవేరుస్తున్నాం.మీ హయంలో పది ఏళ్ల పాటు ఈ పరీక్షలు ఎందుకు జరగలేదు?” అని అడ్లూరి ప్రశ్నించారు.“రైతుల ధాన్యాన్ని కూడా కొనలేని పాలన”“మీ హయంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయించలేకపోయారు. కనీస మద్దతు ధర ఇవ్వలేదు.మేము మాత్రం

ఆర్థిక ఇబ్బందులు మధ్యా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నాం,” అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

## విలేకరులకు దీపావళి శుభాకాంక్షలతో చిరుకానుక పంపిన కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు



చిన్నంబావి)చిన్నంబావి మండలంలోని తెలంగాణ బెల్లం చాయ్ వద్ద ఆదివారం సమావేశమైన విలేకరులకు, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు,దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా చిరుకానుక స్వీట్ బాక్స్‌లు పంపించారు.ఈ స్వీట్ బాక్స్‌లను నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి , ఎస్‌సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ విలేకరులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “విలేకరులు ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారు. అలాంటి విలేకరులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, చిన్న కానుక రూపంలో మా నాయకుడు ఎల్లేని సుధాకర్ రావు గారు ప్రేమగా ఈ స్వీట్స్ పంపారు” అని తెలిపారు.విలేకరులు ఈ సందర్భంలో మాట్లాడుతూ “మాకు గుర్తింపు ఇచ్చి, పండుగ ఆనందంలో భాగస్వామ్యం చేసిన ఎల్లేని సుధాకర్ రావు కి, ఆయన బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు. మీ నాయకునికి, బీజేపీ కార్యకర్తలకు మా తరపున కూడా దీపావళి శుభాకాంక్షలు” అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు విలేకరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్, జర్నలిస్టులపై కేసులు తక్షణమే ఎత్తివేయాలి



భువనగిరి )టీజేయు జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ డిమాండ్‘సాక్షి’ దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి, ఇతర జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ టీజేయు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, జనతా టీవీ స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ షానూర్ డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, “వార్త రాయడం జర్నలిస్టు ప్రాథమిక బాధ్యత. వార్తలో పేర్కొన్న అంశాలపై దర్యాప్తు చేసి నిజానిజాలు తెలుసుకోవాలి కానీ, జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం” అని పేర్కొన్నారు.జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోవాలని, మీడియాకు రక్షణ కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా పసియుద్దిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఖదీర్, కార్యవర్గ సభ్యుడు మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## అశ్విని చంద్రశేఖర్ కు పి ఆర్ టి యు ఎస్ అధినేతల ఘన సత్కారం..



:ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి, విద్యార్థుల ఉన్నతికి, సమాజ శ్రేయస్సుకు విశేష కృషి చేస్తూ ఇటీవల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం అందుకున్న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ ను పి ఆర్ టి యు టి ఎస్ అధినేతలు ఘనంగా సత్కరించారు. మహబూబ్ నగర్ లోని ఓం కన్వెన్షన్ హాల్ లో ఆదివారం జరిగిన పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్ రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి లు శాలువ , గజమాలతో సత్కరించి అభిందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి చంద్రశేఖర్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం దక్కడం అభినందనీయం అన్నారు.అను నిత్యం పాఠశాల ప్రగతి , విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి యే ఆశయంగా అశ్విని చంద్రశేఖర్ చేస్తున్న కృషి సమాజానికి స్ఫూర్తి దాయకం అన్నారు. ఉపాధ్యాయులుగా తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూనే పిఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తూ యూనియన్ పటిష్టతకు తనదైన శైలిలో సేవలు అందించడం ప్రశంసనీయం అన్నారు. కాగా తన సేవలను గుర్తించి సత్కరించిన పి ఆర్ టి యు అధినేతలకు ఈ సందర్భంగా అశ్విని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, నాయకులు రాజశేఖర్ గౌడ్, రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, అంజయ్య, సురేష్ రెడ్డి, పూరేందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.local-guidenews.com,contact:8977761499